PRAJASAKTI Regd.No. 15795/68

సిటీ◆

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 43 సంచిక : 60 | విజయవాడ, శనివారం 30 సెప్టెంబర్ 2023 | 8 + 8 పేజీలు వెల : 5.50

Vol No | Vijayawada, Saturday 30 September 2023 | Rs

ఒపిఎస్ సాధించే వరకు పోరాటం

- ఉద్యోగ, ఉపాధ్యాయుల నిరసనలు
- పలు చోట్ల జిపిఎస్ ప్రతులు దగ్ధం

3

నాల్గోస్థానానికి భారత్

- 10మీ ఎయిర్ పిస్టల్, 50మీ. ఎయిర్ రైఫిల్‌లో స్వర్ణాలు

8

విశాఖ ఉక్కు
భూముల అమ్మకం

ముక్కలు చేసి ముంచేసే కేంద్రం కుట్రలు

సిఎంతో అదాని భేటీ అందుకేనా?

ఆటలు సాగనివ్వం: ఉక్కుపరిరక్షణ పోరాట కమిటీ

ప్రజాశక్తి- గ్రేటర్ విశాఖ బ్యూరో

వైజాగ్ స్టీల్‌ప్లాంట్ పీక నులిమే కుట్రలను కేంద్ర ప్రభుత్వం మానుకోవడం లేదు. ఏదో ఒక మూల నుంచి 'ఉక్కు' ఊపిరిని లాగేసే ఎత్తుగడలను కొనసాగిస్తూనే ఉంది. తాజాగా విశాఖ స్టీల్ ప్లాంటుకు చెందిన భూములను తెగనమ్మే ప్రక్రియను కేంద్ర ప్రభుత్వం ప్రారంభించింది. ఇప్పటివరకు ఈ దిశలో కసరత్తు చేస్తున్న కేంద్ర ఉక్కు మంత్రిత్వశాఖ కన్నుసన్నల్లోనే ఈ వ్యవహారం సాగుతున్నట్లు తెలిసింది. అదానీ గ్రూప్ సంస్థల అధినేత గౌతమ్ అదానీ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డితో గుట్టుచప్పుడు కాకుండా భేటీ కావడానికి కూడా విశాఖ భూముల అంశమే కారణమని భావిస్తున్నారు. వాస్తవానికి విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని సొంతం చేసుకోవడానికి అదాని ప్రయత్నిస్తున్న సంగతి తెలిసిందే. కార్మికలోకం ప్రతిఘటనతో ఆ ప్రయత్నం ముందుకు సాగడం లేదు. దీంతో గంగవరం పోర్టును చేజిక్కించుకుని ప్లాంటుకు అవసరమైన ముడిసరుకును సరఫరా కానీయకుండా అడ్డుకున్న విషయమూ తెలిసిందే. ఈ కక్ష సాధింపు చర్యను కూడా కార్మిక వర్గం ఐక్యంగా తిప్పికొట్టింది. దీంతో భూములను స్వాధీనం చేసుకోవడం ద్వారా ఉక్కు ఫ్యాక్టరీ ఆర్థిక మూలాలను దెబ్బకొట్టే వ్యూహానికి తెరతీసినట్లు సమాచారం. ఈ కారణంగానే అదానీ భేటీ విషయాన్ని సిఎం కార్యాలయం రహస్యంగా ఉంచిందని భావిస్తున్నారు. వాస్తవానికి విశాఖ ఉక్కు



భూముల విక్రయానికి సంబంధించి కొంత కాలంగా ఊహాగానాలు వినిపిస్తున్నాయి. తాజాగా అదానీ విజయవాడ నుండి వెళ్లిన కొన్ని గంటల్లోనే ఉక్కు ఫ్యాక్టరీ భూముల అమ్మకానికి సంబంధించి త్రైపాక్షిక ఒప్పందం కుదిరినట్లు ప్రచారం జోరందుకుంది. కేంద్ర ప్రభుత్వ ఏర్పాటు చేసిన ల్యాండ్ మానిటైజేషన్ కార్పొరేషన్ తొలి దశలో వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌కు చెందిన 1,400 ఎకరాల భూములను విక్రయించాలని గతంలోనే ప్రతిపాదించింది. దీనిలో భాగంగానే నేషనల్ ల్యాండ్ మానిటైజేషన్ కార్పొరేషన్, నేషనల్ బిల్డింగ్స్ కన్‌స్ట్రక్షన్ కార్పొరేషన్‌తో రాష్ట్రీయ ఇస్పాత్ నిగమ్ లిమిటెడ్ (ఆర్ఐఎన్ఎల్-స్టీల్‌ప్లాంట్)లు ఒప్పందం చేసుకున్నట్లు సమాచారం. మొత్తంగా వైజాగ్ స్టీల్‌ప్లాంట్ నియంత్రణలో సుమారు 20 వేల ఎకరాల భూమి ఉందని, వీటికి స్టీల్ మంత్రిత్వ శాఖ పవర్ ఆఫ్ అటార్నీగా ఉందని కేంద్ర ప్రభుత్వం చెబుతోంది.

రెండు వారాల క్రితమే...

వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌కు చెందిన భూములపై రెండు వారాల క్రితం ఒక ఎంఒయు జరిగింది. విశాఖ నగరంలోని హెచ్‌బి కాలనీలోగల 22.9 ఎకరాల ప్లాంట్ క్వార్టర్స్ భూమి ఖాళీగా ఉంది. రెండు ఎకరాలు గాజువాక, పెదగంట్యాడలోగల 500 గజాలు ఈ మూడు ప్రదేశాల్లోని భూములూ స్టీల్‌ప్లాంట్ పేరునే ఉన్నాయి. వీటిని విక్రయించేందుకు తొలి నుంచీ

మిగతా 2లో

మహిళా రిజర్వేషన్ బిల్లుకు రాష్ట్రపతి ఆమోదముద్ర

న్యూఢిల్లీ : చట్టసభల్లో మహిళలకు మూడింట ఒక వంతు సీట్లు కేటాయించేందుకు ఉద్దేశించిన రాజ్యాంగ 106వ సవరణ బిల్లుపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదముద్ర వేశారు. ఈ నెల 28న బిల్లుపై సంతకం చేసినట్లు కేంద్ర న్యాయమంత్రిత్వ శాఖ శుక్రవారం ఒక నోటిఫికేషన్ విడుదల చేసింది. దీంతో మహిళా రిజర్వేషన్ బిల్లు రాజ్యాంగ (106 సవరణ) చట్టంగా రూపం దాల్చింది. లోక్‌సభ, రాష్ట్ర శాసనసభల్లో మహిళలకు మూడింట ఒక వంతు (33 శాతం) సీట్లు రిజర్వుకానున్నాయి. కేంద్ర ప్రభుత్వం అధికారిక గెజిట్ నోటిఫికేషన్‌లో పేర్కొనబోయే లేదా ఆ తర్వాత నిర్ణయించే తేదీ నుంచి ఈ చట్టం అమల్లోకి రానుంది. నియోజకవర్గాల పునర్విభజన పూర్తయిన తర్వాతే మహిళా రిజర్వేషన్ అమల్లోకి వస్తుందని కేంద్రప్రభుత్వం ఈ బిల్లులో పొందుపరిచింది. జనాభా లెక్కల ఆధారంగా నియోజకవర్గాల పునర్విభజన జరగాల్సివుంది. కోవిడ్ కారణంగా 2021 జనాభా లెక్కలు వాయిదా వేయడంతో ఈ విషయంలో ఇప్పటికీ గందరగోళం నెలకొన్న సంగతి విదితమే. 2024లో కొత్త ప్రభుత్వం వచ్చిన తర్వాత జనాభా గణన ప్రక్రియ మళ్లీ ప్రారంభమైనా, అది పూర్తి కావడానికి కనీసం రెండు మూడేళ్ల సమయం పడుతుంది. నియోజకవర్గాల పునర్విభజన కూడా ఏళ్ల తరబడి జరిగే ప్రక్రియ. అందువల్ల మహిళా రిజర్వేషన్ చట్టం రూపం దాల్చినా అమలు కోసం 2029 ఎన్నికల వరకూ వేచిచూడాలి. 'నారీశక్తి వందన్ ఆదినియమ్' పేరిట రూపొందించిన ఈ బిల్లును ఇటీవల నిర్వహించిన ప్రత్యేక పార్లమెంటు సమావేశాల్లో ఉభయ సభలూ ఆమోదించిన సంగతి తెలిసిందే. మహిళా రిజర్వేషన్ పట్ల బిజెపికి చిత్తశుద్ధి లేదని, అందుకే బిల్లులో అనేక ఆంక్షలు పెట్టారంటూ బిల్లుపై చర్చ సందర్భంగా ప్రతిపక్షాల సభ్యులు ప్రభుత్వ తీరును ఎండగట్టారు. మహిళా బిల్లును తక్షణమే అమల్లోకి తీసుకురావాలని, ఇతర వెనుకబడిన తరగతులకు (ఒబిసి) రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు.

వాహనమిత్ర నిధుల చెక్కును ఆటో, ట్రక్కు డ్రైవర్లకు అందజేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహానరెడ్డి

అవినీతి లేకుండా సంక్షేమం

'వాహన మిత్ర' ఐదో విడత నిధుల విడుదలలో సిఎం జగన్

ప్రజాశక్తి- భవానీపురం (విజయవాడ)

అవినీతికి తావులేకుండా రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అందిస్తున్నట్లు ముఖ్యమంత్రి వైఎస్.జగన్ మోహనరెడ్డి చెప్పారు. విజయవాడ విద్యాధరపురం లోని లేబర్ కాలనీలో శుక్రవారం ఏర్పాటు చేసిన వాహనమిత్ర బహిరంగ సభలో ఆయన రాష్ట్ర వ్యాప్తంగా 2,75,931 మంది ఆటో, ట్యాక్సీ, మ్యాక్సీ కాబ్ డ్రైవర్లకు ఒక్కొక్కరికీ రూ.10 వేల చొప్పున రూ.275.93 కోట్ల నిధులను వారి ఖాతాల్లో జమచేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ డ్రైవర్లకు అండగా ఉంటూ వారిలో భరోసా నింపేందుకు వాహనమిత్ర పథకాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. తొలుత సభా వేదికపై ఉన్న వైఎస్.రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి సిఎం జగన్ పూలమాలవేసి నివాళులర్పించి జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ ఒక్క పథకం ద్వారా ఇప్పటివరకు సుమారు రూ.1300 కోట్లు ఆటో, ట్యాక్సీ డ్రైవర్లకు అందించినట్లు తెలిపారు. రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను, వాటి ద్వారా లబ్ధి పొందుతున్న వారి గణాంకాలను ఈ సందర్భంగా సిఎం వివరించారు. పేదల కోసం పనిచేస్తున్న తమ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు.

ఇక కురుక్షేత్రమే...

నిరుపేదల కోసం నిలబడిన తమకు, నిరుపేదలను వంచించిన వారితో వచ్చే ఎన్నికల్లో కురుక్షేత్ర యుద్ధం జరగబోతుందని సిఎం అన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలోని 99 శాతం హామీలు అమలు చేశామని వివరించారు. ఎన్నికల తర్వాత మేనిఫెస్టోను చెత్తబుట్టలో వేసిన ప్రత్యర్థి పార్టీలకూ, తమకూ మధ్య ఎన్నికల యుద్ధం జరగబోతుందని అన్నారు. ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీలకు తమ ప్రభుత్వం ఉద్యోగాలు ఇచ్చిందని, వారి అభివృద్ధికి కృషి చేస్తోందని తెలిపారు. పేదల సంక్షేమానికి కృషి చేస్తోన్న తమ ప్రభుత్వం ఒకవైపు, ఫైబర్ గ్రిడ్, స్కిల్ స్కాంల వంటి అనేక స్కాముల్లో మునిగిన వారు మరోవైపు ఉన్నారని చెప్పారు.

ముఖ్యమంత్రికి ఘనస్వాగతం

సభా ప్రాంగణం వద్ద సిఎం జగన్‌కు మంత్రులు తానేటి వనిత, జోగి రమేష్, పలువురు మంత్రులు, ఎంఎల్‌ఎలు, ఎంఎల్‌సిలు ఘనస్వాగతం పలికారు. మచిలీపట్నం ఎంపి వి.బాలసౌరి, విజయవాడ పశ్చిమ,సెంట్రల్,తిరువూరు, మైలవరం, జగ్గయ్యపేట, నందిగామ ఎంఎల్‌ఎలు వెలంపల్లి శ్రీనివాసరావు, మల్లాది విష్ణు, రక్షణనిధి, వసంత కృష్ణ ప్రసాద్, సామినేని ఉదయభాను, ఎం.జగన్మోహనరావు, ఎంఎల్‌సి రుహూల్లా, ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు, విజయవాడ మేయర్ భాగ్యలక్ష్మి, కమిషనర్ స్వప్నిల్ దినకర్, ఎమ్మెల్సీ రూహుల్లా తదితరులు స్వాగతం పలికిన వారిలో ఉన్నారు.

4 వరకు లోకేష్‌ను అరెస్టు చేయొద్దు : హైకోర్టు

ప్రజాశక్తి-అమరావతి, అమరావతి బ్యూరో

స్కిల్ డెవలప్‌మెంట్ స్కామ్‌లో టిడిపి ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌ను అక్టోబరు 4 వరకు అరెస్టు చేయొద్దని సిఐడికి హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కె సురేష్‌రెడ్డి మధ్యంతర ఉత్తర్వులు జారీ చేశారు. తదుపరి విచారణను అదే తేదీకి వాయిదా వేశారు. స్కిల్ కేసులో లోకేష్‌ను ఏదో ఒక రోజున సిఐడి అరెస్టు చేసే అవకాశం ఉందని, ముందస్తు బెయిల్ ఇవ్వాలని ఆయన తరపున సీనియర్ న్యాయవాదులు సిద్ధార్థ లూథ్రా, దమ్మాలపాటి శ్రీనివాస్ కోరారు. చంద్రబాబు రిమాండ్ రిపోర్టులో లోకేష్‌పై వ్యవహరించబోయే తీరు తెలుస్తోందన్నారు. చంద్రబాబు రిమాండ్ రిపోర్టులో సిఐడి పలు అంశాలను లేవనెత్తిందన్నారు. ఆ స్కాంలో అంతిమంగా చంద్రబాబు, ఆయన కుటుంబ సభ్యులే లబ్ధిదారులని చెబుతున్నందున ముందస్తు బెయిల్ కోరుతున్నట్లు చెప్పారు. స్కిల్ కేసులో లోకేష్ నిందితుడిగా లేరని, కేవలం భయంతోనే రిట్ దాఖలు చేశారని సిఐడి తరపున ఎజి ఎస్ శ్రీరామ్ వాదించారు. నిందితుడు కానప్పుడు అరెస్టు ప్రస్తావనే ఉండదన్నారు. ఒకవేళ అరెస్టు చేయాలనుకుంటే ఎప్పుడో చేసుండే వాళ్లమని, ఏం చేసినా చట్ట ప్రకారమే చేస్తామని చెప్పారు. చంద్రబాబు రిమాండ్ రిపోర్టులోని అంశాలతో భయపడుతున్నట్లు ఉన్నారని అన్నారు.

ఇన్నర్ రింగ్ రోడ్డు కేసులో 41ఎ నోటీసు

ఇన్నర్ రింగ్ రోడ్డు ఎలైన్‌మెంట్ కేసులో టిడిపి ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌కు సిఆర్‌పిసిలోని 41ఎ నోటీసు జారీ చేసిన తర్వాతే విచారణ చేయాలని సిఐడిని హైకోర్టు ఆదేశించింది. తగిన గడువు ఇచ్చి విచారణ చేయాలంది. సిఆర్‌పిసి 41ఎ ప్రకారం నోటీసు ఇచ్చి, వివరణ తీసుకుంటామని సిఐడి తరపున ఎజి ఎస్ శ్రీరామ్ హైకోర్టుకు ఇచ్చిన హామీకి అనుగుణంగా న్యాయమూర్తి జస్టిస్ కె సురేష్‌రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. ఒకవేళ అరెస్టు చేయాలన్నా 41(ఏ) (4) నిబంధనను అనుసరించి కోర్టు నుంచి ముందస్తు అనుమతి తీసుకోవాలని చెప్పారు. ఇన్నర్ రింగ్ రోడ్డు కేసులో తనకు ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ లోకేష్ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణను ముగిస్తున్నట్లు ప్రకటించింది.

నేడు ఢిల్లీకి సిఐడి

అమరావతి ఇన్నర్ రింగ్ రోడ్డు కేసులో నారా లోకేష్‌కు నోటీసులు ఇచ్చేందుకు ఎపిసిఐడి బృందం శనివారం ఢిల్లీకి వెళ్లనుంది. ముందస్తు బెయిల్ ఇవ్వాలని లోకేష్ పిటిషన్‌పై విచారణను హైకోర్టు అక్టోబరు 4కు వాయిదా వేసింది.లోకేష్ విచారణకు సహకరించాలని హైకోర్టు మధ్యంతర తీర్పు నేపథ్యంలో ఆయనకు నోటీసులు ఇచ్చేందుకు సిఐడి బృందం శనివారం ఢిల్లీ వెళ్లనున్నట్లు తెలిసింది.

సముద్రంపై పరుగులు తీసిన తొలి బుల్లెట్ రైలు

- చైనాలో మరో అద్భుత ఆవిష్కరణ

పరిశీలన అవసరమే

- గోప్యత కంటే పారదర్శకతే ముఖ్యం
- ఈవీఎంల పనితీరుపై నిపుణుల మనోగతం

ఎస్‌ఎఫ్‌ఐ నాయకుల ముందస్తు అరెస్టు

లోపలి పేజీలో..

దళితుల సమస్యల పరిష్కారం కోసం
డిసెంబర్ 4న చలో పార్లమెంట్

కెవిపిఎస్, వ్యవసాయ కార్మిక సంఘం మహాధర్నాలో వక్తలు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

దళితుల సమస్యల పరిష్కారం కోసం డిసెంబర్ 4వ తేది చలో పార్లమెంటు నిర్వహించనున్నట్లు వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ ప్రధానకార్యదర్శి బి వెంకట్ తెలిపారు. కెవిపిఎస్, వ్యవసాయ కార్మికసంఘాల ఆద్వర్యంలో దళితులకు సామాజిక న్యాయం డిమాండ్ చేస్తూ శుక్రవారం విజయవాడలో మహాధర్నా జరిగింది. ఈ ధర్నాకు కెవిపిఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఓ నల్లప్ప, ఎపి వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు దడాల సుబ్బారావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా బి.వెంకట్ మాట్లాడుతూ చలో పార్లమెంటుకు ముందు దేశ వ్యాప్తంగా లక్షలాది సంతకాలు సేకరించనున్నట్లు చెప్పారు. తెలుగు రాష్ట్రాలతో పాటు అనేక రాష్ట్రాల్లో దళితులపై దాడులు జరుగుతున్నాయని చెప్పారు. అదే సమయంలో కేరళ ప్రభుత్వం దళితులను దేవాలయాల్లో పూజారులుగా నియమిస్తోందని, దళితవ్యక్తిని దేవాదాయశాఖ మంత్రిగా నియమించారని చెప్పారు. దళితుల సమస్యల పరిష్కారం పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం చూపుతున్నాయన్నారు. ఇదే తీరు కొనసాగితే

కెవిపిఎస్, వ్యవసాయ కార్మిక సంఘం మహాధర్నాలో అభివాదం చేస్తున్న బి వెంకట్, వి శ్రీనివాసరావు తదితరులు

కేంద్రంలో నరేంద్రమోడీతో పాటు, రాష్ట్రంలో జగన్‌మోహన్‌రెడ్డిని దళితులు గద్దెదింపడం ఖాయమన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం వచ్చినప్పటి నుండి దళితులపై దాడులు మరింత పెరిగిపోయాయని ఆందోళన వ్యక్తం చేశారు. జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం సబ్ ప్లాన్ చట్ట నిధులు నవరత్నాలకు బదలాయించడం రాజ్యాంగ విరుద్ధమన్నారు..

పున్నయ్య కమిషన్, కోనేరు రంగారావు కమిటి సిఫార్సుల అమలు : శ్రీనివాసరావు డిమాండ్

రాష్ట్రంలో దళితుల సమస్యల పరిష్కారానికి జస్టిస్ పున్నయ్య కమీషన్, కోనేరు రంగారావు కమిటి చేసిన సిఫార్సులను ప్రభుత్వం అమలు చేయాలని ఈ సందర్భంగా దళిత శోషణ్ ముక్తి మంచ్ జాతీయ నాయకులు వి శ్రీనివాసరావు అన్నారు. ఎస్‌సి ఎస్‌టి సబ్ ప్లాన్ చట్టాన్ని దేశవ్యాప్తంగా

మిగతా 2లో

విశాఖలో భారీ క్రికెట్ బెట్టింగ్

- సుమారు రూ.368 కోట్లు నష్టపోయిన బాధితులు
- 36 అకౌంట్లు ఫ్రీజ్, 11 మంది అరెస్ట్

ప్రజాశక్తి- ఎంవిపి.కాలనీ (విశాఖపట్నం)

విశాఖలో భారీ క్రికెట్ బెట్టింగ్ ముఠా వ్యవహారం బట్టబయలైంది. బాధితులు రూ.368 కోట్ల మేర నష్టపోయినట్టు తెలుస్తోంది. ఈ క్రమంలో పోలీసులు 11 మందిని అరెస్టు చేసి, 36 అకౌంట్లను ఫ్రీజ్ చేశారు. విశాఖ నగరానికి చెందిన ఎర్ర సత్తిబాబు తన మిత్రుడు సూరిబాబు మాటలు నమ్మి ఆన్‌లైన్ బెట్టింగ్‌లో రూ.8 లక్షలు నష్టపోయానని ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేయగా పలు కీలక విషయాలు వెలుగుచూశాయి. విశాఖపట్నం లా అండ్ ఆర్డర్ డిసిపి శ్రీనివాసరావు శుక్రవారం నగర పోలీస్ కమిషనర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆ కేసు వివరాలను వెల్లడించారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం... నగరానికి చెందిన ఎర్ర సత్తిబాబు నుంచి అందిన ఫిర్యాదు మేరకు సైబర్ క్రైమ్ పోలీసులు రంగంలోకి దిగారు. 63 బ్యాంక్ అకౌంట్ల ద్వారా రూ.367,62,97,000 లావాదేవీలు ఈ బెట్టింగ్‌ల నేపథ్యంలో జరిగినట్టు గుర్తించారు. ఈ క్రమంలో కీలక నిందితుడైన అనకాపల్లి జిల్లా రాంబిల్లి మండలానికి చెందిన రెడ్డి సూరిబాబుతోపాటు మరో పది మందిని అరెస్టు చేసి విచారణ చేపట్టారు. 14 ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌ల ద్వారా ఐపిఎల్ మ్యాచ్‌ల సమయంలో సూరిబాబు 20 నుంచి 30 మంది వ్యక్తుల నుంచి అమౌంట్ కలెక్ట్ చేసేవాడు. సంవత్సరానికి రూ.5 కోట్లు నుంచి రూ.6 కోట్లు బిజినెస్ టర్నోవర్ జరిగేలా చూసేవాడు. సేకరించిన మొత్తాన్ని సూర్యాబాగ్‌కు చెందిన టూర్స్ అండ్ ట్రావెల్స్ నిర్వాహకుడు దినేష్ కుమార్‌కు పంపేవాడు. అందుకుగాను సూరిబాబుకు రెండు శాతం కమీషన్ దక్కేది. ఈ విధంగా తనకు తెలిసిన వ్యక్తులను బుకీలుగా మార్చి కమీషన్ కోసం బెట్టింగ్ నిర్వహించేలా ఆయన ప్రేరేపించేవాడు. సర్వర్‌లోని లోపాలను గుర్తించి డబ్బులు పెట్టిన వారికి నష్టం వచ్చేలా, ఓడిపోయే జట్లపై ఎక్కువ మొత్తంలో బెట్టింగ్ వేసేలా బుకీలు పథకాలు రచించేవారు. ఈ విషయం తెలియక ప్రజలు ఎక్కువ మొత్తంలో పెట్టుబడి పెట్టి నష్టపోయేవారు. ఒకవేళ ఎవరైనా డబ్బులు గెలుచుకున్నా, యాప్‌లలోని వారి ఖాతాను బ్లాక్ చేసి నకిలీ పత్రాలతో ఓపెన్ చేసి సేవింగ్స్ అకౌంట్‌కు ఆ నగదును జమ చేసి అక్కడి నుంచి కొన్ని కార్పొరేట్ అకౌంట్లకు బదిలీ చేసేవారు. ఈ బెట్టింగ్ రాకెట్ వ్యవహారం బట్టబయలైన తరువాత ప్రధాన నిందితుల కోసం పోలీసులు విస్తృతంగా గాలిస్తున్నారు. ఇప్పటివరకూ అరెస్టయిన వారిలో రెడ్డి సూరిబాబు, బర్రి శీను, గుర్రం శివ, కిలాడి శ్రీనివాసరావు, అల్లు నూకరాజు, వురిటి కొండబాబు, పురిటి వెంకటేశ్వర్లు, సుందరపు గణేష్, ధూళి నూకరాజు, హండ దినేష్ కుమార్, వుప్పు వాసుదేవరావు ఉన్నారు. వీరంతా ఉమ్మడి విశాఖ జిల్లాకు చెందినవారు.



వివరాలు వెల్లడిస్తున్న విశాఖపట్నం లా అండ్ ఆర్డర్ డిసిపి శ్రీనివాసరావు

కరిగిపోతున్న విదేశీ మారక నిల్వలు

- నాలుగు నెలల కనిష్టానికి పతనం

ముంబయి : భారత విదేశీ మారక నిల్వలు వరుసగా మూడో వారంలోనూ పడిపోయాయి. శుక్రవారం ఆర్‌బిఐ విడుదల చేసిన నివేదిక ప్రకారం.. ఈ నెల 22తో ముగిసిన వారంలో 590.70 బిలియన్ డాలర్లకు పరిమితమయ్యాయి. ఇంతక్రితం రెండు వారాల్లో 5.9 బిలియన్ డాలర్ల నిల్వలు క్షీణించాయి. అంతర్జాతీయ ద్రవ్య మార్కెట్‌లో రూపాయి క్షీణతను అడ్డుకునేందుకు డాలర్లను ఆర్‌బిఐ విక్రయించడంతో నిల్వలు తగ్గుతున్నాయని ఫారెక్స్ నిపుణులు అంచనా వేస్తున్నారు. 2021 అక్టోబర్‌లో భారత విదేశీ మారక నిల్వలు 645 బిలియన్ డాలర్లకు చేరి ఆల్‌టైం గరిష్ట స్థాయిని నమోదయ్యాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో చమురు ధరల పెరుగుదల, భారత స్టాక్ మార్కెట్ల పట్ల విదేశీ ఇన్వెస్టర్ల ఆసక్తి తగ్గడం, ఎఫ్ఐఐలు తరలిపోవడం, ఎగుమతులు క్షీణించడం, దిగుమతులు పెరగడం తదితర అంశాలు మారకం నిల్వలపై ఒత్తిడి పెంచుతున్నాయని నిపుణులు చెబుతున్నారు.

సమ్మతి వయసు తగ్గించొద్దు

పోక్సో చట్టంలో సవరణలు చేయాలి : లా కమిషన్

న్యూఢిల్లీ : లైంగిక నేరాల నుంచి పిల్లల రక్షణ (పోక్సో) చట్టం కింద సమ్మతి వయసును 18 ఏళ్ల నుంచి 16 ఏళ్లకు తగ్గించొద్దని కేంద్ర ప్రభుత్వానికి లా కమిషన్ సూచించింది. ఈ మేరకు పోక్సో చట్టం, ఆన్‌లైన్ ఎఫ్ఐఆర్‌లపై కేంద్ర న్యాయ మంత్రిత్వ శాఖకు 22వ లా కమిషన్ నివేదికలను అందజేసింది. లైంగిక కార్యకలాపాల్లో పాల్గొనడానికి అంగీకారం తెలిపే కనీస వయసును 18 ఏళ్ల నుంచి 16 ఏళ్లకు తగ్గించాలనే వాదనలను వ్యతిరేకించింది. పోక్సో చట్టం ప్రకారం ప్రస్తుతమున్న సమ్మతి వయసును మార్చడం అంత మంచిది కాదని అభిప్రాయపడింది. "పోక్సో చట్టం ప్రకారం ప్రస్తుతమున్న సమ్మతి వయస్సు 18 ఏళ్లను మార్చడం సరి కాదు. ఒకవేళ, సమ్మతి వయసును తగ్గిస్తే.. అది బాల్య వివాహాలు, పిల్లల అక్రమ రవాణాకు వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటాలపై ప్రతికూల ప్రభావం చూపిస్తుంది" అని లా కమిషన్ తమ నివేదికలో పేర్కొంది. 16-18 ఏళ్ల పిల్లలకు సంబంధించిన ఇలాంటి కేసుల్లో.. వారు ఇష్ట పూర్వకంగానే లైంగిక కార్యకలాపాలో పాల్గొంటే.. అలాంటి కేసుల పరిష్కారానికి చట్టంలో కొన్ని సవరణలు అవసరమని న్యాయ కమిషన్ అభిప్రాయపడింది."16-18ఏళ్ల పిల్లలకు సంబంధించిన కేసుల్లో వారు తమ సమ్మతిని తెలియజేస్తే..అది కౌమారదశలోని అనియంత్రిత ప్రేమనా? లేదా క్రిమినల్ ఉద్దేశాలు ఉన్నాయా అని గుర్తించడంలో న్యాయస్థానాలు అత్యంత అప్రమత్తంగా వ్యవహరించాలి" అని లా కమిషన్ నివేదికలో వెల్లడించింది. పోక్సో కేసుల్లో ఎక్కువ మంది నేరస్థులు పిల్లలకు తెలిసినవారు, సన్నిహితులు, కొన్నిసార్లు ఆ కుటుంబానికి చెందిన వ్యక్తులేనని ప్యానెల్ స్పష్టం చేసింది. సమ్మతి ఉందో లేదో నిర్ధారించేది దర్యాప్తు ఏజెన్సీలైతే, పోక్సో చట్టం కింద ప్రాసిక్యూట్ చేయాల్సి న చాలా నిజమైన కేసులు విచారణకు నోచుకోకపో వచ్చు. దర్యాప్తు సంస్థలే వాటిని ఏకాభిప్రాయంతో కూడిన లైంగిక సంబంధ కేసులుగా ప్రకటించడం వల్ల విచారణకు నోచుకోవని కమిషన్ పేర్కొంది. దీనివల్ల పోక్సో చట్టం కాగితపు చట్టంగానే మిగిలిపోతుందని తెలిపింది.

దశల వారీగా ఇ-ఎఫ్ఎస్ఐఆర్

దేశవ్యాప్తంగా ఇ-ఎఫ్ఎస్ఐఆర్ నమోదును దశల వారీగా అమల్లోకి తీసుకురావాలని కేంద్రానికి లా కమిషన్ సిఫారసు చేసింది. తొలి దశలో మూడేళ్ల వరకు శిక్షపడే నేరాలకు సంబంధించి కేసుల్లో ఈ విధానాన్ని అమల్లో తేవాలని సూచించింది. కేంద్రీకృత జాతీయ పోర్టల్‌ను ఏర్పాటు చేయాలని ప్రతిపాదించింది. దీనివల్ల కేసుల నమోదులో ఆలస్యం ఉండదని, నేరం జరిగిన వెంటనే ఫిర్యాదులు చేసేందుకు వీలుంటుందని లా కమిషన్ తెలిపింది.

పలు జిల్లాల్లో మోస్తరు వర్షం

ప్రజాశక్తి- యంత్రాంగం

రాష్ట్రంలోని పలు జిల్లాల్లో శుక్రవారం మోస్తారు వర్షాలు కురిశాయి. అల్లూరి సీతారామరాజు జిల్లా జి.మాడుగుల మండలంలో ఉరుములు, మెరుపులతో భారీ వర్షం పడింది. సులభం పంచాయతీ బెల్లంగరువు గ్రామంలో పిడుగుపాటుకు గిరిజన రైతుకు చెందిన మూడు ఆవులు అక్కడికక్కడే మృతిచెందాయి. పాడేరు, అరకులోయ, అనంతగిరిల్లోనూ వర్షం కురిసింది. విశాఖపట్నం, అనకాపల్లి జిల్లాల్లో చిరుజల్లులు పడ్డాయి. విజయనగరం జిల్లా బొబ్బిలిలో ఉరుములు, మెరుపులతో భారీ వర్షం కురిసింది. భారీ వర్షంతో పట్టణ రహదారులపై వరదనీరు ప్రవహించడంతో వాహనదారులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలోని భీమవరం, పెనుమంట్ర మండలల్లో, ఏలూరు జిల్లాలోని ముదినేపల్లి, ఏలూరు, పెదపాడు, దెందులూరు, పెదవేగి తదితర మండలాల్లో వర్షం కురిసింది. తిరుపతిలో ఆకాశం మేఘావృతమై చిరు జల్లులు కురిశాయి.

కార్పొరేషన్ నిర్లక్ష్యం వల్లే... సుమతి ఆత్మహత్యాయత్నం

- చిన్నారి మృతదేహంతో బంధువుల నిరసన

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్

కార్పొరేషన్ నిర్లక్ష్యం వల్ల చనిపోయిన తన భర్త ఉద్యోగం తనకు రాలేదని కన్న బిడ్డతో సహా కొంగారెడ్డిపల్లికి చెందిన సుమతి గురువారం మిద్దెపై నుండి దూకి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. చిత్తూరు జిల్లాలో చోటు చేసుకున్న ఈ ఘటనలో చిన్నారి మృతి చెందాడు. తీవ్రగాయాలతో తల్లి చికిత్స పొందుతున్నారు. దీంతో సుమతి సమీప బంధువులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ శుక్రవారం ఆరేళ్ల చిన్నారి మృతదేహంతో గాంధీ విగ్రహం ఎదుట ఆందోళనకు దిగారు. సుమతి భర్త హరి నగర పాలక సంస్థలో మేస్త్రీగా పని చేస్తూ పది నెలల క్రితం మృతి చెందారని, ఇప్పటి వరకూ ఆమెకు కారుణ్య నియామకం కింద ఉద్యోగం ఇవ్వకపోవడంతో ఆమె మనస్తాపానికి గురయ్యారని తెలిపారు. నగర పాలక సంస్థ అధికారుల నిర్లక్ష్యం కారణంగానే సుమతి ఆత్మహత్యాత్నానికి పాల్పడాల్సి వచ్చిందని, నగర కమిషనర్ వచ్చి సమాధానం చెప్పాలని నినాదాలు చేశారు. హరికి రెండో భార్య ఉందని, హరి తరపు బంధువులు నగర పాలక సంస్థ కార్యాలయంలో ఫిర్యాదు చేయడంవల్లే కారుణ్య నియామకం కింద ఉద్యోగం రాలేదని సుమతి బంధువులు ఆగ్రహం వ్యక్తం చేశారు. హరికి రెండో పెళ్లే కాలేదని తెలిపారు. ఆందోళనకారులను పోలీసులు అడ్డుకొనే ప్రయత్నం చేశారు. వర్షం జోరుగా పడడంతో ఆందోళన విరమించారు.

నాటు తుపాకులు స్వాధీనం

- ఇద్దరు నిందితుల అరెస్టు : డిఎస్‌పి

ప్రజాశక్తి-పీలేరు (అన్నమయ్య జిల్లా), జమ్మలమడుగు

ఎలాంటి అనుమతులు లేని రెండు నాటు తుపాకులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఇద్దరు నిందితులను అరెస్టు చేశారు. కేసుకు సంబంధించిన వివరాలను రాయచోటి డిఎస్‌పి శుక్రవారం విలేకరుల సమావేశంలో వెల్లడించారు. ఆయన వివరాల మేరకు.. అన్నమయ్య జిల్లా పీలేరు మండలంలోని బోయపల్లికి చెందిన ఇద్దరు యువకులు లింగం బాలకృష్ణ, దాసరి గంగాధర్ నాటు తుపాకులతో వేటకు వెళ్లారు. ఈ విషయం పోలీసులకు తెలియడంతో వారిని వెంబడించి అదుపులోకి తీసుకున్నారు. తుపాకులకు లైసెన్సులు లేకపోవడంతో ఇద్దరి యువకులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

జమ్మలమడుగులో నాటు బాంబు కలకలం

కడప జిల్లా జమ్మలమడుగులో నాటు బాంబు కలకలం రేగింది. పట్టణంలోని ముద్దనూరు రోడ్డు పెన్నానది సమీపాన ఉన్న రియల్ ఎస్టేట్ స్థలంలో శుక్రవారం ఉదయం స్థానికులు బాంబును గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. ప్రత్యేక పోలీస్ బృందంతో సంఘటనా స్థలాన్ని డిఎస్‌పి నాగరాజు, అర్బన్ సిఐ సదాశివయ్య సందర్శించారు. బాంబును స్వాధీనం చేసుకుని విచారణ చేపట్టారు. 2019 జులై 23న అదే స్థలంలో 54 నాటు బాంబులు లభ్యమయ్యాయి.

విశాఖ ఉక్కుభూముల అమ్మకం

(మొదటి పేజీ తరువాయి)

ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఆర్ఐఎన్ఎల్ యాజమాన్యం, నేషనల్ ల్యాండ్ మానిటైజేషన్ కార్పొరేషన్, నేషనల్ బిల్డింగ్స్ కన్‌స్ట్రక్షన్ కార్పొరేషన్‌తో ఒప్పందం చేసుకుని భూ అమ్మకాల అనంతరం నిధుల బదలాయింపు అకౌంట్లపై రెండు సంస్థలతో ఆర్ఐఎన్ఎల్ (ఒప్పందం) కుదర్చుకుంది. ఆ ప్రక్రియ సజావుగా ముగియడంతో తాజాగా పెద్ద మొత్తంలో భూములను తెగనమ్మడానికి కసరత్తు ప్రారంభించారని భావిస్తున్నారు.

ఎంఒయు దేనిపై జరిగింది?

భూముల వివరాలు, పత్రాలను ఎలా పరిశీలించాలి? ఈ భూములు ఎవరు అమ్మాలి? కొనుగోలు చేసినప్పుడు ఏ అకౌంట్లో డబ్బులు వేయాలి? అనే చర్చ ఎంఒయు సందర్భంగా చోటుచేసుకున్నట్లు సమాచారం. దీనికి సంబంధించి ఎస్క్రో ఖాతాను కూడా ప్రారంభించినట్లు సమాచారం.

నష్టపరిచే బిజెపి విధానం .. ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ కో-కన్వీనర్ జె.అయోధ్యరామ్

కేంద్రంలోని బిజెపి సర్కారు స్టీల్‌ప్లాంట్‌ను అస్థిరం పాల్జేసి, నష్టపరచాలని కుట్రలు చేస్తోందని ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ కో-కన్వీనర్ జె.అయోధ్యారామ్ విమర్శించారు. భూములు అమ్ముకుంటే ప్లాంట్ సమస్య పరిష్కారం అవుతుందా? అని ప్రశ్నించారు. జిఎస్‌టిలో కేంద్రం రాయితీ ఇవ్వొచ్చన్నారు. బిజెపి ప్రభుత్వ హయాంలో రూ.10 లక్షల కోట్లు కొద్దిమంది కార్పొరేట్లకు బ్యాంకు రుణాలు మాఫీ చేసిన మోడీ సర్కారు... విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు రూ.3 లక్షల కోట్ల మార్కెట్ విలువ ఉన్న ఆస్తులు ఉన్నా, కేవలం రూ.10 వేల కోట్లు అప్పు పుట్టకుండా బ్యాంకులకు మోకాలడ్డుతోందని విమర్శించారు.

మీ సిద్ధాంతాలేమైనాయి?

- కమ్యూనిస్టులపై నోరుపారేసుకున్న సజ్జల

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

కమ్యూనిస్టులపై వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి తీవ్ర స్థాయిలో ఆరోపణలు చేశారు. స్కిల్ స్కామ్ కేసుకు సంబంధించి రోజువారీ తరహాలోనే శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబునాయుడుని వైసిపి కక్షపూరితంగా అరెస్ట్ చేయించిందని కమ్యూనిస్టులు కూడా అంటున్నారని ఆయన చెప్పారు,. 'వాళ్ల సిద్ధాంతాలేమైనాయో అర్థం కావడంలేదు.' అని అన్నారు. కక్ష పూరితంగానో, ఇంకో రకంగానో జరిగిందేమిటో కూడా చూడటం లేదు' అని చెప్పారు. 'వాళ్లెంతకు అమ్ముడుపోయారో.. ఏం చేస్తున్నారో... ఎందుకు తాబేదార్ల మాదిరి చంద్రబాబునాయుడి అడుగులకు ఎందుకు మడుగులొత్తుతున్నారో, ఆయన ఆలోచనలన్నింటిని వీరి నోళ్ల ద్వారా ఎందుకు చిలకపలుకులు పలుకుతున్నారో.. వారే ఆలోచించుకోవాలి' అని సజ్జల నోరుపారేసుకున్నారు.

వైసిపి ఎంతకు అమ్ముడుపోయింది?

- సజ్జలకు వి.శ్రీనివాసరావు ప్రశ్న

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్రానికి, రాష్ట్ర ప్రజలకు నష్టం చేస్తున్న బిజెపికి వైసిపి రిటైల్‌గా అమ్ముడుపోయిందా? లేక టోకుగా అమ్ముడుపోయిందా? అని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు ప్రశ్నించారు. తనను కలిసిన విలేకరులతో ఆయన మాట్లాడుతూ సజ్జల వ్యాఖ్యలపై తీవ్రంగా స్పందించారు. కమ్యూనిస్టులను కొనడం ఎవరి తరం కాదన్న ఆయన, బిజెపికి ఎందుకు మద్దతిస్తున్నారంటూ సిపిఎం లేవనెత్తిన ప్రశ్నకు సమాధానం చెప్పడం చేతకాకే కమ్యూనిస్టులపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని చెప్పారు. 'కేంద్రంలో ఉన్నట్టువంటి బిజెపికి లొంగిపోయి.. వాళ్ల ఆడమన్నట్టల్లా తైతక్కలాడుతూ.ఎక్కడ చేతులెత్తమంటే అక్కడ చేతులెత్తుతూ... ఏ చట్టం తెమ్మంటే ఆ చట్టం తెస్తున్నారు' అని విమర్శించారు. పార్లమెంటులో అడ్డగోలు ప్రజావ్యతిరేకమైన చర్యలకు కూడా మద్దతిస్తున్నారని అన్నారు. 'మిమ్మల్ని నమ్ముకున్న మైనార్టీలు, దళితులను కూడా మోసం చేసి. బిజెపి తెచ్చిన చట్టాలన్నింటికీ అనుకూలంగా మీరు ఓటు వేశారు. ప్రతిపక్షాలు పెట్టిన అవిశ్వాసతీర్మానానికి వ్యతిరేకంగా ఓటువేశారు. వీటన్నింటికి కూడా మీరు ఎంతకు అమ్ముడుపోయారని మేం అడుగుతున్నాం.' అని ఆయన అన్నారు. 'రీటైల్‌గా అమ్ముడుపోయారో. ఒకేసారి టోకుగా అమ్ముడుపోయారా...బిల్లుబిల్లుకు ఇంతని తీసుకుంటున్నారా? బిజెపికి ఎందుకు మద్దతిస్తున్నారు?' అని ప్రశ్నించారు. దీనికి సమాధానం చెప్పడం చేతకాక, సిపిఎం తీసుకున్న రాజకీయ వైఖరికి సమాధానం చెప్పలేక తెలుగుదేశానికి అమ్ముడుపోయారని మాట్లాడుతున్నారని చెప్పారు. 'కమ్యూనిస్టులను కొనడం ఎవడి తరం కాదు.' అని ఘాటుగా స్పందించారు.

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న సిహెచ్.నర్సింగరావు తదితరులు

5న 'ఉక్కు' రక్షణ బహిరంగ సభ

- సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి రాక
- పోస్టర్‌ను ఆవిష్కరించిన నాయకులు

ప్రజాశక్తి- కలెక్టరేట్ (విశాఖపట్నం)

'చలో స్టీల్‌ప్లాంట్' పేరిట అక్టోబర్ 5న విశాఖ కూర్మన్నపాలెం జంక్షన్ సమీపంలోని స్టీల్‌ప్లాంట్ ఆర్చి వద్ద తలపెట్టిన ఉక్కు రక్షణ బహిరంగ సభను జయప్రదం చేయాలని సిపిఎం సీనియర్ నాయకులు సిహెచ్.నర్సింగరావు పిలుపునిచ్చారు. ఈ నెల 20 నుంచి ఉత్తరాంధ్ర వ్యాప్తంగా జరుగుతున్న ఉక్కు రక్షణ బైకు యాత్ర ముగింపు సందర్భంగా ఆ రోజు ఈ బహిరంగ సభ జరగనుందని చెప్పారు. ముఖ్యవక్తగా సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి హాజరు కానున్నట్టు తెలిపారు. శుక్రవారం విశాఖలోని నండూరి ప్రసాదరావు భవనంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బహిరంగ సభ పోస్టర్‌ను నర్సింగరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి ఎంపి జివిఎల్ నరసింహారావు విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు పూర్వవైభవం తెస్తామని ఇటీవల ప్రకటించారని, అందులో వాస్తవమెంతని ప్రశ్నించారు. విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను ముంచుతున్నది కేంద్రంలోని బిజెపి ప్రభుత్వమేనన్నారు. విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను కాపాడతామని ఉక్కు శాఖ మంత్రితో పార్లమెంట్‌లో ప్రకటింపజేసే ధైర్యం జివిఎల్‌కు ఉందా? అని ప్రశ్నించారు. విశాఖ ఉక్కు కర్మాగారాన్ని బలహీన పరిచేందుకు మోడీ సర్కారు చేస్తోన్న ప్రయత్నాలను వివరించారు. కార్యక్రమంలో పార్టీ విశాఖ జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆర్‌కెఎస్‌వి.కుమార్, జిల్లా కమిటీ సభ్యులు వి.కృష్ణారావు, పబ్లిక్ సెక్టార్ కో-ఆర్డినేషన్ కమిటీ కన్వీనర్ ఎస్.జ్యోతీశ్వరరావు పాల్గొన్నారు.

ఉత్సాహంగా ఉక్కు రక్షణ బైకు యాత్ర

ములగాడ, మాధవధార (విశాఖ) : ఈ నెల 20 నుంచి సిపిఎం ఆధ్వర్యాన ఉత్తరాంధ్రలో సాగుతున్న ఉక్కు రక్షణ బైకు యాత్ర శుక్రవారానికి పదో రోజుకు చేరుకుంది. ఈ యాత్ర మల్కాపురం, కంచరపాలెం జోన్లలోని పలు వార్డుల్లో పర్యటించింది. విశాఖ ఉక్కు కర్మాగార ప్రాధాన్యతను వివరిస్తూ ప్రజల్లో చైతన్యం రేకెత్తించింది. ఆయా చోట్ల నిర్వహించిన బహిరంగ సభల్లో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె.లోకనాథం మాట్లాడుతూ స్టీల్‌ప్లాంట్‌తోనే పారిశ్రామిక ప్రాంత ప్రజల మనుగడ సాధ్యమన్నారు. ప్రభుత్వ రంగ సంస్థల వల్లే విశాఖ నేడు ఇంతలా అభివృద్ధి చెందిందని వివరించారు. విశాఖ ఉక్కు కర్మాగారాన్ని మోడీ సర్కారు అమ్మకానికి పెడితే... వైసిపి, టిడిపి, జనసేన పార్టీలు చిత్తశుద్ధితో వ్యతిరేకించడం లేదన్నారు. రాష్ట్రానికి తీవ్రమైన అన్యాయం జరుగుతున్నా ప్రశ్నించడం లేదని దుయ్యబట్టారు. పార్టీ విశాఖ జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడు మాట్లాడుతూ ప్రజల సంపదైన ప్రభుత్వరంగ సంస్థలను కారుచౌకగా కార్పొరేట్లకు అప్పగించడం దారుణమన్నారు. ఆయా చోట్ల జరిగిన సభల్లో నాయకులు బి.జగన్, పైడిరాజు, ఆర్.లక్ష్మణమూర్తి, బి.పద్మ, బి.ఈశ్వరమ్మ, అప్పారావు, కూన వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

ఐదు దశల్లో 'జగనన్న ఆరోగ్య సురక్ష'

- తోడు ఉన్నామన్న భరోసా పేదలకు ఇవ్వాలి
- ప్రారంభోత్సవంలో సిఎం వైఎస్ జగన్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం మొత్తం ఐదు దశల్లో జరుగుతుందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. మొదటి దశ సెప్టెంబరు 15 నుంచి జరుగుతోందని, శనివారం తొలి క్యాంపు నిర్వహిస్తామని వెల్లడించారు. జగనన్న ఆరోగ్య సురక్ష పథకాన్ని తన క్యాంపు కార్యాలయం నుంచి వర్చువల్‌గా జగన్ శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రతి పేదవాడికీ తోడుగా ఉన్నామన్న భరోసా ఇవ్వగలిగితే వారికి మంచి జరుగుతుందని సిఎం అన్నారు. తొలిదశలో ప్రతి ఇంటికీ గ్రామంలో ఉన్న వలంటీరు, ప్రజాప్రతినిధులు, గృహ సారథులు వెళ్లి అవగాహన కలిగించవచ్చని తెలిపారు. ఇంటికి వచ్చి ఏడు రకాల పరీక్షలు అందుబాటులో ఉంచి మ్యాపింగ్ చేస్తారని చెప్పారు. రెండో దశలో గ్రామంలో విలేజ్ క్లినిక్ రెండు భాగాలుగా విడిపోతుందన్నారు. ఒక భాగానికి సిహెచ్ఒ, మరో భాగానికి ఎఎన్ఎం బాధ్యత తీసుకుంటారని తెలిపారు. ఆశావర్కర్లు, వలంటీర్లతో మమేకమై ప్రతి ఇంటికీ వెళ్లి జల్లెడ పడతారన్నారు. ప్రతి ఇంట్లోనూ ఏడు రకాల పరీక్షలు చేసే ఎక్విప్‌మెంట్‌ను కూడా తీసుకెళ్తారని వివరించారు. బిపి, షుగర్, హిమోగ్లోబిన్ తప్పనిసరిగా పరీక్షలు చేస్తారని పేర్కొన్నారు. అవసరాన్ని బట్టి యూరిన్, మలేరియా, డెంగీ, కఫం పరీక్షలు చేస్తారని తెలిపారు. తర్వాత ఆరోగ్య శ్రీ యాప్ ద్వారా మ్యాపింగ్ చేసి, పరీక్షల ఫలితాలు ఆధారంగా ఆరోగ్య శిబిరాల్లో చికిత్సలు అందిస్తారని పేర్కొన్నారు. ఆరోగ్య శ్రీని ఎలా ఉపయోగించుకోవాలో కూడా పూర్తిగా అవగాహన కల్పిస్తారని అన్నారు. ఫోన్లలో ఆరోగ్య శ్రీ యాప్‌ను డౌన్‌లోడ్ చేయిస్తారని, వీటన్నిటిపై రెండో దశలో అవగాహన కల్పిస్తారని చెప్పారు. గ్రామాల్లోని గర్భిణులు, బాలింతలు, చిన్నారుల రక్తహీనతపై ప్రత్యేక ధ్యాస పెట్టాలని, మ్యాపింగ్ చేసి మందులతోపాటు ఫుడ్ సప్లిమెంటేషన్ కూడా జరుగుతుందన్నారు. మూడో దశలో హెల్త్ క్యాంపునకు మూడు రోజుల ముందు వలంటీర్లు, గృహ సారథులు, ప్రభుత్వంపై మమకారం ఉన్నవాళ్లంతా ఏకమై ప్రతి ఇంటికీ వెళ్లి అవగాహన కలిగిస్తారని తెలిపారు. గ్రామంలో హెల్త్ క్యాంపు ఎప్పుడు నిర్వహిస్తారో వివరాలు చెప్పి, అందరూ పాల్గొనేలా చెప్పాలన్నారు. నాలుగో దశలో హెల్త్ క్యాంపులో అవసరమైన పరీక్షలు చేయించడం, డాక్టర్లతో వారికి చికిత్స మందులు ఇప్పించాలని చెప్పారు. వృద్ధులకు కంటి పరీక్షలు చేసి కళ్లజోళ్లు ఇప్పించాలన్నారు. ఇదంతా పూర్తయిన తర్వాత ఆరోగ్య శ్రీ కింద గతంలో సేవలు పొందిన వారిని మ్యాపింగ్ చేస్తారని వివరించారు. ఆరోగ్య శ్రీ సేవలు పొందాల్సిన వారిని కూడా మ్యాపింగ్ చేస్తారని పేర్కొన్నారు. ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్‌లో ఉన్న డాక్టర్, విలేజ్ క్లినిక్ వీరిని మ్యాపింగ్ చేసి వలంటీర్ల సహాయంతో తగిన వైద్యం అందించే చర్యలు తీసుకుంటారని చెప్పారు. చికిత్స అనంతరం సేవలు సరిగ్గా అందుతున్నాయా? లేవా? ఆరోగ్య శ్రీ సేవలు అందాల్సిన వారికి ఎలా అందించాలి? వంటి అంశాలపై సురక్షలో ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఒక్క రూపాయి కూడా ఖర్చు కాకుండా హెల్త్ క్యాంపులోనే ఈ సేవలన్నీ అందుతాయని వెల్లడించారు. ఐదో దశలో సురక్ష క్యాంపుల్లో గుర్తించిన వారికి నయం అయ్యేంత వరకూ చేయూత ఇస్తారని చెప్పారు. సిబ్బంది ఓనర్‌షిప్ తీసుకుని బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు. చికిత్సలు అందడమే కాకుండా తర్వాత వారికి సేవలు అందేలా చూడాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. ఆరోగ్య శ్రీ, వైఎస్ఆర్ ఆరోగ్య ఆసరా కార్యక్రమాలపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యారోగ్యశాఖ మంత్రి విడదల రజిని, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కెఎస్ జవహర్ రెడ్డి, వైద్యారోగ్యశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎమ్‌టి కృష్ణబాబు, మహిళా శిశు సంక్షేమశాఖ ముఖ్యకార్యదర్శి జయలక్ష్మి, ఆర్థికశాఖ కార్యదర్శి వివి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఎఫ్ఆర్ఎస్ యాప్ రద్దు చేయాలి

- అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

గర్భిణి, బాలింతలకు అమలు చేస్తున్న ముఖ ఆధారిత యాప్ (ఎఫ్ఆర్ఎస్)ను రద్దు చేయాలని ఆంధ్రప్రదేశ్ అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) డిమాండ్ చేసింది. కనీస వేతనాలు, గ్రాట్యూటీ అమలు చేయాలని, ఇతర సమస్యలు పరిష్కరించాలని కోరుతూ స్త్రీ, శిశుసంక్షేమశాఖ ముఖ్యకార్యదర్శి జయలక్ష్మిని కలిసి శుక్రవారం యూనియన్ నాయకులు వినతిపత్రం అందజేశారు. ఫోన్ పనిచేయకపోవడం వల్ల అంగన్‌వాడీలు అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కావున అక్టోబరు ఒకటి నుంచి ఎఫ్ఆర్ఎస్ యాప్‌ను అమలు చేయలేమని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం తెలంగాణ కంటే అదనంగా వేతనాలు పెంచాలని కోరారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యూటీ ఇవ్వాలని, రిటైర్మెంట్ బెనిఫిట్ రూ.5 లక్షలు, వేతనంలో సగం పెన్షన్ ఇవ్వాలని కోరారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలని, వేతనంతో కూడిన మెడికల్ లీవ్ సౌకర్యం కల్పించాలన్నారు. హెల్పర్ల ప్రమోషన్‌లకు వయోపరిమితి 50 ఏళ్లకు పెంచాలని, ప్రమోషన్లలో రాజకీయ జోక్యం అరికట్టాలని, ఉద్యోగ విరమణ వయసు 62 ఏళ్లకు పెంచాలని కోరారు. ముఖ్యకార్యదర్శిని కలిసిన వారిలో యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె సుబ్బరావమ్మ, ఉపాధ్యక్షులు లలితమ్మ, నాయకులు జె భారతి తదితరులు ఉన్నారు.

పోలీస్ నిర్బంధ విధానాలు విడనాడాలి

పోలీసులు నిర్బంధ విధానాలు విడనాడాలని, అక్రమ కేసులను ఎత్తివేయాలని మరో ప్రకటనలో అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జి బేబిరాణి, కె సుబ్బరావమ్మ డిమాండ్ చేశారు. మధ్యాహ్న భోజన కార్యకర్తలు సమస్యల పరిష్కారం కోసం ఆందోళనకు పూనుకుంటున్నారని తెలిపారు. ఈ ఆందోళనకు అనుమతి లేదని, ఈ కార్యక్రమంలో పాల్గొంటే తాము తీసుకునే చర్యలకు బాధ్యులవుతారని ఎన్‌టిఆర్ జిల్లా పెనుగంచిప్రోలు ఎస్ఐ శుక్రవారం నుంచి కార్యకర్తలకు నోటీసులు ఇస్తున్నారని పేర్కొన్నారు. ఆందోళన కార్యక్రమాలకు పిలుపు ఇవ్వకుండానే పోలీసులు నోటీసులు ఇవ్వడం వారి అత్యుత్సాహం తేటతెల్లమవుతుందని విమర్శించారు.

సంస్కరణల పేరుతో పాఠశాలల విలీనం తగదు

- యుటిఎఫ్ ప్రచార జాతాలో నాయకులు
- విజయవాడ చేరుకున్న జాతాలు

గుంటూరులో మాట్లాడుతున్న జోజయ్య

ప్రజాశక్తి-గుంటూరు, కృష్ణా ప్రతినిధి

విద్యారంగ సంస్కరణల పేరుతో ప్రాథమిక పాఠశాలలను రాష్ట్ర ప్రభుత్వం విలీనం చేస్తోందని, దీని ప్రభావంతో 14 వేల పాఠశాలలు ఏకోపాధ్యాయ పాఠశాలలుగా మారిపోయాయని యుటిఎఫ్ నాయకులు తెలిపారు. యుటిఎఫ్ స్వర్ణోత్సవాల్లో భాగంగా అనంతపురంలో ప్రారంభమైన బైక్ జాతా గుంటూరు మీదుగా ఎన్‌టిఆర్ జిల్లాకు, ఇచ్చాపురంలో ప్రారంభమైన జాతా కృష్ణా జిల్లా మీదుగా ఎన్‌టిఆర్ జిల్లాకు చేరుకున్నాయి. రెండు జాతాలు ఎన్‌టిఆర్ జిల్లాల్లో కొనసాగాయి. ఆదివారం విజయవాడలో జరిగే సభను జయప్రదం చేయాలని నాయకులు కోరారు.

గుంటూరు బ్రాడీపేటలో సంఘం జిల్లా కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాష్ట్ర పూర్వ అధ్యక్షులు జోజయ్య మాట్లాడుతూ.. 50 ఏళ్లలో సాధించిన హక్కులన్నింటినీ రాష్ట్ర ప్రభుత్వం నేడు హరించేస్తోందని, దాన్ని ఎదుర్కోవడానికి మరొక ఉద్యమాన్ని నిర్మించాల్సిన అవసరం ఉందని అన్నారు. ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ.. అధ్యయనం, అధ్యాపనం, సామాజిక స్పృహ యుటిఎఫ్ లక్ష్యాలని, ఉపాధ్యాయులు వాటిని తూచా తప్పక పాటించాలని కోరారు. యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల విలీనం ప్రక్రియను వెంటనే నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రచురణల విభాగం చైర్మన్ ఎం.హనుమంతరావు, నాయకులు పాల్గొన్నారు. గుంటూరు జిల్లా నుండి వచ్చిన జాతాకు విజయవాడలో మాజీ శాసన మండలి సభ్యులు బొడ్డు నాగేశ్వరరావు ఘన స్వాగతం పలికారు. నందిగామలో యుటిఎఫ్ జెండాను సంఘం రాష్ట్ర మాజీ కోశాధికారి సంజీవరెడ్డి ఆవిష్కరించారు. 50 సంవత్సరాల్లో యుటిఎఫ్ ప్రస్థానాన్ని, సాధించిన విజయాలను రాష్ట్ర కార్యదర్శి మనోహర్ కుమార్ వివరించారు.

మచిలీపట్నంలో ప్రారంభమైన యాత్ర చల్లపల్లి, ఉయ్యూరు, కంకిపాడు మీదుగా ఎన్‌టిఆర్ జిల్లాకు చేరుకుంది. సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెఎస్ఎస్ ప్రసాద్, రాష్ట్ర కోశాధికారి బి.గోపిమూర్తి, రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మీరాజా పాల్గొన్నారు. మచిలీపట్నంలో యుటిఎఫ్ జిల్లా మాజీ అధ్యక్షులు పి.రామ్‌దేవ్, మాజీ అధ్యక్షులు పార్వతీశం మాట్లాడారు. యుటిఎఫ్ ఆవిర్భావానికి దారితీసిన పరిస్థితులు సంఘ నిర్మాణం, ఉపాధ్యాయ ఉద్యమ స్థాపనకు మొదటి తరం నాయకులు చేసిన కృషి, త్యాగాలను వివరించారు. సంఘ రాష్ట్ర కార్యదర్శి కె.ఎ ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ... సంఘం పోరాటాల ఫలితంగా గ్రూపింగ్ స్కేల్స్, ఆటోమేటిక్ అడ్వాన్స్‌మెంట్ స్కీం, ట్రిబుల్ బెనిఫిట్ స్కీం వంటివి సాధించుకోగలిగామన్నారు. సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి జె.లెనిన్‌బాబు మాట్లాడారు.

సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి బొత్స సత్యనారాయణ

టిడిపి నాయకులకు ఆ దమ్ముందా?

- మంత్రి బొత్స సత్యనారాయణ

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

స్కిల్ డెవలప్‌మెంట్ స్కామ్‌లో అవినీతి జరగలేదని చెప్పే దమ్ము ప్రతిపక్ష నేత చంద్రబాబుకు, టిడిపి నేతలకు ఉందా? అని విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ ప్రశ్నించారు. విజయనగరంలోని ప్రయివేటు ఫంక్షన్ హాల్లో శుక్రవారం ఏర్పాటు చేసిన వైసిపి జిల్లా విస్తృత స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. అనేక కేసుల్లో స్టేలు తెచ్చుకుని చంద్రబాబు బతికారని, ఇప్పుడు అడ్డంగా దొరికిపోయారని చెప్పారు. ధర్నాలు చేస్తున్నారని వదిలేస్తే.. అందరూ అదే తోవలో వెళ్తారని వ్యాఖ్యానించారు. ప్రజల నుంచి సానుభూతి పొందాలని చంద్రబాబు చూస్తున్నారని, ఆయనేమైనా స్వాతంత్ర్య సమరయోధుడా? అని ప్రశ్నించారు. తప్పు చేయలేదనే ధైర్యం ఉన్నప్పుడు న్యాయస్థానాల ద్వారా నిరూపించుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రజలకు వారి బాగోతం తెలిసిపోతుందని అసెంబ్లీ సమావేశాలకు టిడిపి ఎమ్మెల్యేలు హాజరు కాలేదని ఆక్షేపించారు. ఒపిఎస్ అమలు చేస్తామని చెప్పినా, అన్నీ ఆలోచించాక చేయలేమని చెప్పామని, అందుకే జిపిఎస్ అమలు చేశామని తెలిపారు. అనంతరం వైసిపి ఉత్తరాంధ్ర కో-ఆర్డినేటర్ వైవి సుబ్బారెడ్డి, డిప్యూటీ సిఎం రాజన్నదొర మాట్లాడారు. వైసిపి జిల్లా అధ్యక్షులు మజ్జి శ్రీనివాసరావు అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు.

ఇన్నర్ రింగ్‌రోడ్డు కేసులో బెయిల్ ఇవ్వండి

- అరెస్టు అయినట్లుగా పరిగణించాలి
- హైకోర్టులో చంద్రబాబు తరఫున వాదనలు

ప్రజాశక్తి-అమరావతి

కృష్ణా నది కరకట్ట వద్ద వ్యాపారవేత్త లింగమనేని రమేష్‌కు చెందిన ఇంటికి చంద్రబాబు నాయుడు అద్దె చెల్లించడాన్ని సిఐడి బూతద్దంలో చూస్తోందని ఆయన తరఫున సీనియర్ న్యాయవాదులు సిద్ధార్థ లూథ్రా, దమ్మాలపాటి శ్రీనివాస్ హైకోర్టులో వాదించారు. ఏమైనా అనుమానాలుంటే నోటీసు ఇచ్చి వివరణ పొందాలని, ఈ విషయంపై చంద్రబాబును అదుపులోకి తీసుకుని విచారిస్తామని సిఐడి చెప్పడాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. చంద్రబాబు చెల్లించిన అద్దెను లింగమనేని ఐటి పత్రాల్లో చూపించకపోతే అది చంద్రబాబుకు ఏం సంబంధమని ప్రశ్నించారు.

ఇన్నర్ రింగ్ రోడ్డు అలైన్‌మెంట్ మార్పు చేశారంటూ మంగళగిరి వైసిపి ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి గతేడాది ఏప్రిల్ 27న ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా సిఐడి కేసు నమోదు చేసింది. ఈ కేసులో చంద్రబాబుకు బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌ను శుక్రవారం జస్టిస్ కె సురేష్‌రెడ్డి విచారణ జరిపారు. ఇప్పటికే స్కిల్ స్కాంలో అరెస్టయిన చంద్రబాబును ఈ వ్యవహారంలో కూడా అరెస్టు అయినట్లుగా పరిగణించేలా సిఐడికి ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు. ఒక కేసులో వ్యక్తి అరెస్టు అయితే మిగతా కేసుల్లోనూ అరెస్టు అయినట్లు భావించాల్సి (డీమ్డ్) ఉంటుందని ఇదే హైకోర్టు సింగిల్ జడ్జి తీర్పు చెప్పారన్నారు. దీనిపై న్యాయమూర్తి విభేదిస్తే ఈ రిట్‌ను డివిజన్ బెంచ్‌కు నివేదించాలని కోరారు. 2017 జులై నుంచి చంద్రబాబు ఆ ఇంట్లో నివాసం ఉంటున్నారని, అద్దె నిమిత్తం 2019 జూన్‌లో రూ.27 లక్షలు పిటిషనరు భార్య లింగమనేనికి చెల్లించారని అన్నారు. వాదనలు అక్టోబరు మూడుకు వాయిదా పడ్డాయి.

1 నుంచి వారాహి యాత్ర

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

జనసేన అధ్యక్షులు పవన్‌కల్యాణ్ చేపట్టిన వారాహి విజయ యాత్ర నాలుగో దశ కృష్ణా జిల్లాలో ఐదు రోజులపాటు జరగనుంది. అక్టోబర్ ఒకటిన మధ్యాహ్నం మూడు గంటలకు అవనిగడ్డలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల క్రీడా ప్రాంగణంలో బహిరంగ సభతో యాత్ర ప్రారంభం కానుందని పవన్‌కల్యాణ్ రాజకీయ కార్యదర్శి పి హరిప్రసాద్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. వారాహి వాహనంపై నుంచి పవన్‌కల్యాణ్ ప్రసంగిస్తారని పేర్కొన్నారు. సభ అనంతరం మచిలీపట్నం చేరుకుని 2వ తేదీన కృష్ణా జిల్లా పార్టీ నాయకులతో సమావేశమవుతారని తెలిపారు. 3న జనవాణి కార్యక్రమంలో పాల్గొని ప్రజా సమస్యలపై అర్జీలను స్వీకరిస్తారని వివరించారు. 4న పెడన, 5న కైకలూరు నియోజకవర్గాల్లో పవన్‌కల్యాణ్ పర్యటిస్తారని వెల్లడించారు.

నవరత్నాలు కాదు.. నవమోసాలు

- టిడిపి రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో/ కడప ప్రతినిధి

వైసిపి ప్రభుత్వం నవరత్నాలు పేరుతో నవమోసాలు చేస్తోందని టిడిపి రాష్ట్ర అధ్యక్షులు కె అచ్చెన్నాయుడు విమర్శించారు. నాలుగేళ్లలో రూ.9,39,799 కోట్ల బడ్జెట్ ఖర్చు చేశారని, అందులో సంక్షేమానికి రూ.1,52,290 కోట్లు మాత్రమే ఖర్చు చేశారని వివరించారు. ఇది బడ్జెట్‌లో కేవలం 16.20 శాతం మాత్రమే అని శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. చంద్రబాబు ప్రభుత్వం ఐదేళ్ల బడ్జెట్ రూ.7,08,623 కోట్లు అని పేర్కొన్నారు. ఇందులో సంక్షేమానికి 18.21 శాతం ఖర్చు చేసినట్లు తెలిపారు. రాష్ట్రంలో ఆటోలు, క్యాబ్‌లు 12.5 లక్షలు ఉన్నాయని, వాహనమిత్ర కింద జగన్ 2,75,000 మందికి మాత్రమే ఇస్తున్నారని పేర్కొన్నారు. ధరలు, పన్నులు పెంచకుండా సంపద సృష్టించి జగన్ కంటే అదనంగా సంక్షేమానికి ఖర్చు చేశామని తెలిపారు. జగన్ ప్రభుత్వం ఉద్యోగులకు రూ.16 వేల కోట్ల బకాయిలు పెట్టిందని, రైతులకు ధాన్యం బిల్లులు ఇవ్వలేదని, ఆరోగ్యశ్రీ ఆస్పత్రులకు రూ.750 కోట్ల బకాయిలు ఉన్నాయని వివరించారు. కృష్ణా, గోదావరి జలాలపై హక్కుల్ని కేంద్రానికి, తుంగభద్రపై హక్కుల్ని కర్ణాటకకు తాకట్టు పెట్టారని, రివర్స్ టెండరింగ్ పేరుతో పోలవరాన్ని దెబ్బతీసి నదుల అనుసంధానానికి గండికొట్టారని పేర్కొన్నారు.

అడ్డుచెప్పకపోవడం ప్రజాస్వామ్యానికి ప్రమాదకరం : నారా బ్రాహ్మణి

పాలకుల అక్రమాలకు అడ్డుచెప్పకపోవడం ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమని టిడిపి ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ భార్య నారా బ్రాహ్మణి పేర్కొన్నారు. ముఖ్యంగా ప్రజలు మౌనంగా ఉంటే అన్యాయం చెలరేగిపోతుందని శుక్రవారం ఎక్స్(ట్విట్టర్)లో తెలిపారు. చంద్రబాబు గురించి రాష్ట్ర ప్రజలకు బాగా తెలుసునని, ఆయనను అక్రమంగా నిర్బంధించడం తప్పు అని చెప్పాలని కోరారు.

నేడు రాత్రి 7గంటలకు టిడిపి నిరసన

చంద్రబాబుకు మద్దతుగా శనివారం రాత్రి 7 నుంచి 7.05 గంటల వరకు ఐదు నిమిషాలపాటు వీధుల్లోకి వచ్చి గంటలు మోగించాలని పిలుపునిచ్చారు. చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా 'మోత మోగిద్దాం' పేరుతో ప్రజలంతా శబ్దం చేసి చంద్రబాబుకు మద్దతు పలకాలని కోరారు. గంట కొట్టడం, విజిల్ వేయడం, హారన్ కొట్టడం, ప్లేట్లను కొడుతూ చప్పుడు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రభుత్వం చేస్తోంది కక్షపూరిత రాజకీయాలు అని చాటి చెప్పాలన్నారు.

అనంతబాబును వైసిపిలో ఎందుకు కొనసాగిస్తున్నారు? : నక్కా ఆనంద్‌బాబు

దళితుడిని చంపిన అనంతబాబును ఎందుకు వైసిపిలో కొనసాగిస్తున్నారని మాజీ మంత్రి, టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు నక్కా ఆనంద్‌బాబు ఒక ప్రకటనలో ప్రశ్నించారు. వైసిపి నేతలే హత్యలు, అత్యాచారాలు, దూషణలు, దాడులకు తెగబడుతున్నా ఏనాడూ జగన్ స్పందించలేదని విమర్శించారు. వైసిపి నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు మొక్కుబడిగా చేతులు దులుపుకుందన్నారు. మరలా వైసిపి సమావేశంలో అతనికి జగన్ ఎనలేని ప్రాధాన్యత ఇచ్చి పక్కనే కూర్చొబెట్టి రాచమర్యాదలు చేయడమేంటని ప్రశ్నించారు.

'ఔటర్' ఆరోపణలు అర్థరహితం

ఔటర్, ఇన్నర్ రింగు రోడ్డు నిర్మాణ పనుల్లో అవినీతి జరిగిందని ఆరోపణలు చేయడం అర్థరహితమని, విజయవాడలో ఔటర్ రింగు రోడ్డే లేకుంటే అవినీతి ఎక్కడ చోటుచేసుకుందో చెప్పాలని అచ్చెన్నాయుడు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఆ పార్టీ సీనియర్ నాయకులు యనమల రామకృష్ణుడుతో కలిసి నంద్యాలకు వెళ్తున్న సందర్భంగా కడప ఎయిర్‌పోర్టులో ఆయన విలేకరులతో మాట్లాడారు. చంద్రబాబును ఎక్కడ అరెస్టు చేశారో అక్కడ నుంచే కీలక కార్యక్రమాలకు శ్రీకారం చుడతామన్నారు. నంద్యాల కేంద్రంగా నిర్వహించనున్న పొలిటికల్ జాయింట్ యాక్షన్ కమిటీలో కీలక నిర్ణయాలు తీసుకుంటున్నామని తెలిపారు. జనసేనతో కలిసి జాయింట్ యాక్షన్ కమిటీ ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు.

దళితుల సమస్యల పరిష్కారం కోసం డిసెంబర్ 4న చలో పార్లమెంట్

(మొదటి పేజీ తరువాయి)

తీసుకువస్తామని హామీ ఇచ్చిన నరేంద్ర మోడీ మాట తప్పారన్నారు. అలాగే దళితులకు, గిరిజనులకు రిజర్వేషన్‌లో ఉద్యోగాలు లేకుండా ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరిస్తున్నారని విమర్శించారు. రాష్ట్రంలో కులాంతర వివాహం చేసుకున్న వారికి రక్షణ లేకుండా పోతోందన్నారు. ఈ సందర్భంగా ఎపి వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి వి వెంకటేశ్వర్లు, కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆండ్ర మాల్యాద్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం దళితుల వద్ద వున్న కొద్దిపాటి భూములు కూడా లేకుండా చేసే కుట్రలో భాగంగానే అసైన్డ్ చట్ట సవరణకు పూనుకుందన్నారు. రాష్ట్రంలో భూస్వాముల వద్ద లక్షల ఎకరాల భూములున్నాయని వాటిని పేదలకు పంచకపోతే వ్యవసాయకార్మిక సంఘం, కెవిపిఎస్‌లు జెండాలను పాతి భూములను పేదలకు పంచుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో డిబియఫ్ విసికె నాయకులు బాగ్యారావు, విద్యాసాగర్, సుమమాల రాష్ట్ర అధ్యక్షులు కన్నెగంటి బాస్కరరావు, ఆవాజ్ రాష్ట్ర కార్యదర్శి చిట్టి, ఐలు రాష్ట్ర నాయకులు ఆవుల వెంకట్రావు, వ్యవసాయ కార్మిక మహిళా కన్వీనర్ నాగ శివరాణి, నాయకులు కల్యాణ్, డప్పు కళాకారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి క్రాంతి కుమార్, కాటికాపరులు సంఘం రాష్ట్ర నాయకులు ఎండి ఆనంద్ బాబు, జి నటరాజ్ తదితరులు మాట్లాడారు. కార్యక్రమంలో ఉభయ సంఘాల రాష్ట్ర నాయకులు కెవి నారాయణ, అన్వేష్, పెద్దన్న, ఓ రంగమ్మ, రామదాసు, రమణ, తిరుపాలు, అరుణాచలం, బి రఘురాం, కంకణాల ఆంజనేయులు, అప్పారావు, రవిబాబు, క్రాంతిబాబు తదితరులు పాల్గొన్నారు.

ఒపిఎస్ సాధించే వరకు పోరాటం

- ఉద్యోగ, ఉపాధ్యాయుల నిరసనలు
- పలు చోట్ల జిపిఎస్ ప్రతులు దగ్ధం

ప్రజాశక్తి-యంత్రాంగం

సిపిఎస్, జిపిఎస్‌లు వద్దని, పాత పెన్షన్ మాత్రమే కావాలని డిమాండ్ చేస్తూ ఫ్యాప్టో ఆధ్వర్యాన ఉపాధ్యాయులు శుక్రవారం పలు జిల్లాల్లో ఆందోళనలు చేశారు. అసెంబ్లీలో ఆమోదించిన జిపిఎస్ ప్రతులను దగ్ధం చేసి నిరసనలు తెలిపారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు చేసే విషయంలో రాష్ట్ర ప్రభుత్వం నయవంచనకు పాల్పడుతోందన్నారు. అధికారంలోకి వస్తే వారం రోజుల్లోనే కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరిస్తామన్న ముఖ్యమంత్రి హామీ ఏమైందని ప్రశ్నించారు. తమకు పాత పెన్షన్ విధానమే అమలు చేయాలని ఉద్యోగ, ఉపాధ్యాయులు డిమాండ్ చేశారు. ఒపిఎస్ సాధించేవరకు తమ పోరాటం సాగుతుందని తెలిపారు.

కడప జిల్లా చాపాడులోని తహశీల్దార్ కార్యాలయం వద్ద జిపిఎస్ ప్రతులను దగ్ధం చేశారు. అన్నమయ్య జిల్లా బి.కొత్తకోట పట్టణంలోని ఎంఆర్‌సి కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. పశ్చిమగోదావరి జిల్లా తణుకులోని బాలుర ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ కరపత్రాలను విడుదల చేశారు. విజయనగరం జిల్లా ఎస్.కోటలోని తహశీల్దార్ కార్యాలయం వద్ద, పార్వతీపురం మన్యం జిల్లా పాలకొండలో ఎంఇఒ కార్యాలయం వద్ద జిపిఎస్ ప్రతులను దగ్ధం చేసి నిరసన తెలిపారు.

కడప జిల్లా చాపాడులోని తహశీల్దార్ కార్యాలయం వద్ద జిపిఎస్ ప్రతులను దగ్ధం చేస్తున్న ఉపాధ్యాయులు

ఎఒబిలో బ్యాంకులకు ఇంటర్నెట్ కష్టాలు

- కొనసాగించడం కష్టమంటున్న వైనం

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

ఆంధ్రా-ఒడిశా సరిహద్దు (ఎఒబి) ప్రాంతంలో బ్యాంకుల నిర్వహణకు సాంకేతికత, ఇంటర్నెట్ సౌకర్యాలు అడ్డంకిగా మారుతున్నాయి. ప్రభుత్వం నుంచి బ్యాంకు శాఖలు తెరవాల్సిందిగా ఒత్తిళ్లు వస్తున్నప్పటికీ నక్సలైట్ల భయం కారణంగా బ్యాంకు యాజమాన్యాలు ఆసక్తి చూపడం లేదు. మౌలిక సౌకర్యాల లేమి ఒక కారణమైతే, నెట్‌వర్క్ సక్రమంగా లేకపోవడం మరో ప్రధాన కారణంగా బ్యాంకులు చెబుతున్నాయి. అల్లూరి సీతారామరాజు, పార్వతీపురం మన్యం జిల్లాల్లోని కీలక ప్రాంతాల్లో బ్యాంకుల ఏర్పాటు పరిస్థితి ఇబ్బందికరంగా ఉన్నట్లు బ్యాంకు యాజమాన్యాలు చెబుతున్నాయి. ఈ ప్రాంతాల్లోని ప్రజలకు ఆర్థిక సేవలు అందుబాటులోకి తీసుకొచ్చేందుకు గానూ బ్యాంకర్లపై రాష్ట్ర ప్రభుత్వం చాలాకాలంగా ఒత్తిడి చేస్తోంది. అయినప్పటికీ బ్యాంకుల నుంచి స్పందన లేకపోవడంతో రాష్ట్ర ప్రభుత్వం తాజాగా ఆ బాధ్యతలను నక్సల్స్ ప్రభావిత ప్రాంతాల్లోని జిల్లా కలెక్టర్లకు అప్పగించింది. ఆ ప్రాంతాల్లో బ్యాంకులకు కావాల్సిన మౌలిక సౌకర్యాలు కల్పించేందుకు, ఇంటర్నెట్ సౌకర్యాలు అందించేందుకు చర్యలు తీసుకోవాలని ఆయా జిల్లాల కలెక్టర్లకు ఆర్థికశాఖ లేఖలు రాసింది. గతంలో కూడా ఇవే అంశాలపై రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల సమితి సమావేశాల్లో విస్తృతంగా ప్రభుత్వం చర్చించింది. ఇదే సమయంలో బ్యాంకుల్లో ఉన్న అభద్రతా భావాన్ని కూడా బ్యాంకర్లు ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చారు. ఏస్పిరేషనల్ డిస్ట్రిక్ట్స్ జాబితాలో ఉన్న కడప వంటి జిల్లాల కలెక్టర్లకు కూడా ఇదే తరహా సూచనలు చేసినట్లు సమాచారం.

సహకరించండి

బ్యాంకుల ఏర్పాటు, ప్రజలకు ఆర్థిక సేవల అందుబాటు కోసం సహకరించాలని బిఎస్‌ఎన్‌ఎల్ అధికారులకు రాష్ట్ర ప్రభుత్వం విజ్ఞప్తి చేసింది. బ్యాంకులు ఇంటర్నెట్ లేమితో ఇబ్బందులు పడుతున్నాయని గుర్తుచేశారు. గత మే నెలలో కేంద్ర మంత్రి ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఇదే అంశాన్ని చర్చించారని లేఖలో పేర్కొన్నారు.

బాబు ధైర్యంగా ఉన్నారు : మాజీ మంత్రి నారాయణ

- చంద్రబాబుతో భువనేశ్వరి, బ్రాహ్మణి ములాఖత్

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

'స్కిల్' స్కామ్‌కు సంబంధించిన కేసులో తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం సెంట్రల్ జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్న టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబుతో మాజీ మంత్రి నారాయణ, నారా భువనేశ్వరి, బ్రాహ్మణి శుక్రవారం ములాఖత్ అయ్యారు. ఉదయం 11 గంటల నుంచి 40 నిమిషాల పాటు వారు చంద్రబాబును కలిశారు. అనంతరం జైలు వెలుపల ఏర్పాటు చేసిన మీడియా పాయింట్ వద్ద నారాయణ మాట్లాడారు. చంద్రబాబు మనోధైర్యాన్ని కోల్పోలేదన్నారు. వ్యవసాయ శాస్త్రవేత్త ఎంఎస్.స్వామినాథన్ మృతికి ఆయన సంతాపం తెలియజేయాలని తనతో చెప్పారన్నారు. మద్దతు తెలుపుతున్న ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలిపారని చెప్పారు. వైసిపి ప్రభుత్వం అనుసరిస్తోన్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడాలని పార్టీ శ్రేణులను కోరారు. ఇన్నర్ రింగ్‌రోడ్డు అలైన్‌మెంట్‌కు సంబంధించి లోకేష్‌పై కేసు పెట్టారన్నారు. తాను 2001లో ఈడుపుగల్లులో 40 సెంట్ల భూమిని కొనుగోలు చేశానని, దీని విలువ రూ.7 కోట్లు ఉంటుందని, ఇన్నర్ రింగ్ రోడ్డులో ఈ భూమిని కోల్పోయానని తెలిపారు. సొంత భూమినే పోగొట్టుకున్న వాడిని అవినీతికి పాల్పడతానా? అని ప్రశ్నించారు. జనసేన పొత్తుపై ఉమ్మడి కమిటీ వేస్తామని తెలిపారు.

మీడియా పాయింట్ వద్ద మాట్లాడుతున్న నారాయణ

ఆ కమిటీ ఇచ్చిన రిపోర్టు మేరకు కార్యాచరణ ప్రకటిస్తామని చెప్పారు. టిడిపికి వస్తోన్న ప్రజాదరణ చూసి ఓర్వలేకనే తమ నాయకులపై అధికార పార్టీ అక్రమ కేసులు పెడుతోందని విమర్శించారు. ప్రజలు ఇదంతా గమనిస్తున్నారని, వైసిపి సర్కారు కుట్రల వల్ల తమ పార్టీకి మరింత ప్రజాదరణ పెరుగుతుంది తప్ప, తగ్గట్లేదన్నారు.

విధుల్లో చేరిన జైలు సూపరింటెండెంట్

కొన్ని రోజులుగా సెలవులో ఉన్న రాజమహేంద్రవరం సెంట్రల్ జైలు సూపరింటెండెంట్ రాహుల్ శుక్రవారం విధుల్లో చేరారు. ఆయన భార్య కిరణ్మయి కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందిన విషయం విదితమే. ఈ సమయంలో ఆయన సెలవు తీసుకున్నారు. అధికారుల ఒత్తిళ్ల వల్లే సెలవు తీసుకున్నారనే అసత్య ప్రచారం ఆ సమయంలో జరిగింది.

మంగోలియాలో 'మెఘా'కు మరో ప్రాజెక్ట్

- ముడిచమురు రిఫైనరీని నిర్మాణం
- రూ.5,400 కోట్లు విలువ

హైదరాబాద్ : మెఘా ఇంజనీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్ (ఎంఇఐఎల్) మంగోలియాలో మరో ప్రాజెక్టును దక్కించుకుంది. తాజాగా అత్యాధునిక ముడి చమురు రిఫైనరీ నిర్మాణ కాంట్రాక్టును పొందడంతో.. ఆ దేశంలో మూడో భారీ ప్రాజెక్టును సంపాదించుకున్నట్లయ్యింది. దీని విలువ 648 మిలియన్ అమెరికన్ డాలర్లు. భారత కరెన్సీలో దాదాపు రూ 5400 కోట్లు విలువ చేస్తుందని ఆ కంపెనీ ఓ ప్రకటనలో వెల్లడించింది. ఇందుకు సంబంధించి మంగోల్ రిఫైనరీ, మేఘా ఇంజనీరింగ్ సంస్థల మధ్య మంగోలియా రాజధాని ఉలాన్బాతర్‌లో ఒప్పందం జరిగింది. ఒప్పందంపై ఎంఇఐఎల్ మేనేజింగ్ డైరెక్టర్ పివి కృష్ణారెడ్డి సమక్షంలో మంగోల్ రిఫైనరీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అల్టాన్షెట్సెగ్ దశ్ధవా, ఎంఇఐఎల్ హైడ్రోకార్బన్స్ విభాగం ప్రెసిడెంట్ పి రాజేష్ రెడ్డి సంతకాలు చేశారు. ఇప్పటికే మంగోలియాలో తొలి గ్రీన్ ఫీల్డ్ ఆయిల్ రిఫైనరీని 598 మిలియన్ అమెరికన్ డాలర్లతో మేఘా ఇంజనీరింగ్ సంస్థ నిర్మిస్తోంది.

ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి 189 మిలియన్ల అమెరికన్ డాలర్లతో క్యాప్టివ్ పవర్ ప్లాంట్‌ను అభివృద్ధి చేస్తోంది. ఈ మూడు ప్రాజెక్టుల విలువ 1. 436 బిలియన్ అమెరికన్ డాలర్లు (దాదాపు రూ.11,900 కోట్లు)గా ఉంది. భారత్, మంగోలియా దేశాల మధ్య ఉన్న ద్వైపాక్షిక సంబంధాలకు మంగోలియా రిఫైనరీ ప్రాజెక్ట్ ఒక ఉదాహరణ అని అల్టాన్షెట్సెగ్ దశ్ధవా పేర్కొన్నారు. మంగోలియాలో తొలి గ్రీన్ ఫీల్డ్ రిఫైనరీ నిర్మాణంలో భాగస్వామ్యం అయినందుకు తమకు గర్వంగా ఉందని పివి కృష్ణారెడ్డి అన్నారు. ఈ రిఫైనరీ వల్ల మంగోలియా ఆర్థికంగా అభివృద్ధి చెందటంతో పాటు, దేశంలోని యువతకు ఉపాధి అవకాశాలు మెరుగు పడతాయని పేర్కొన్నారు. ఈ ఒప్పంద కార్యక్రమంలో ఇంజనీర్స్ ఇండియా లిమిటెడ్ జనరల్ మేనేజర్ వికల్ప్ పలివాల్, మంగోలియా ఎంపిటి ఇంక్ టు షాన్, మంగోలియాలో భారత రాయబార కార్యాలయ ప్రతినిధి సంజీవకుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యశ్రీలో పేరుకుపోతున్న బకాయిలు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్రవ్యాప్తంగా డాక్టర్ వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ పథకం కింద వైద్య సేవలందించే ఆసుపత్రులకు ప్రభుత్వం సకాలంలో బిల్లులు చెల్లించడం లేదు. ఫలితంగా పేదలకు ఉచితంగా అందాల్సిన వైద్య సేవలు ఆశించిన స్థాయిలో అందడం లేదు. ప్రభుత్వం శాసనసభ సాక్షిగా చెప్పిన లెక్కల ప్రకారం చూస్తే 2023-24 ఆర్థిక సంవత్సరంలో ఆసుపత్రులకు రూ.1944.13 కోట్లు ఖర్చు చేసినట్లు ఒక వైపు చెబుతూనే ఆసుపత్రులకు నేటికీ రూ.536.07కోట్లు బకాయిలు ఉన్నట్లు పేర్కొంది. అదే విధంగా ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్ (ఇహెచ్ఎస్) కింద ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.269.34 కోట్లు ఖర్చు చేసినట్లు పేర్కొంటున్నప్పటికీ మరొక వైపు ఆసుపత్రులకు రూ.30.07 కోట్లు బకాయిలు ఉన్నట్లు లెక్కలు చెబుతున్నాయి. బిల్లుల పెండింగ్ ఉన్న ఆసుపత్రుల యాజమాన్యాలకు బిల్లులు ఈ నెలలో కొంత జమ అవుతాయని, వైద్య సేవలు నిలిపివేయవద్దని వైద్య ఆరోగ్యశాఖ కో ఆర్డినేటర్లు సంప్రదింపులు జరుపుతున్నట్లు సమాచారం. రూ.50 లక్షలు చెల్లించాల్సిన ఆసుపత్రులకు రూ.5, రూ.6 లక్షలు చెల్లింపులు చేయించి వైద్య సేవలు నిలిపివేయకుండా చర్యలు చేపడుతున్నట్లు తెలిసింది. ఫలితంగా కొంత మేర చిన్న చితకా వ్యాధులకు వైద్య సేవలందిస్తున్నట్లు తెలిసింది.

ఎస్ఎఫ్ఐ నాయకుల ముందస్తు అరెస్టు

ప్రజాశక్తి - రాయదుర్గం (అనంతపురం)

విద్యారంగ సమస్యలు పరిష్కారం కోసం ఈనెల 30న ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో తలపెట్టిన చలో విజయవాడ కార్యక్రమానికి వెళ్లకుండా అనంతపురం ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు శివ, గుంతకల్లులో రాష్ట్ర కమిటీ సభ్యులు రమేష్, జిల్లా ఉపాధ్యక్షులు వెంకటేశ్‌ను పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా శివ మాట్లాడుతూ.. రాయదుర్గంలోని బళ్లారి బస్టాండ్ వద్ద తనకు నోటీసు ఇవ్వడం సరైన పద్ధతి కాదన్నారు. విద్యార్థుల సమస్యల పరిష్కారంపై రాష్ట్ర ప్రభుత్వం మొద్దు నిద్రపోతోందన్నారు. నాలుగున్నరేళ్ల కాలంలో ఇచ్చిన హామీలు మాటలకే తప్ప అమలుకు నోచుకోలేదని విమర్శించారు. పథకాల అమలు చేస్తున్నామని ఆర్భాటంగా ప్రచారం చేసుకుంటున్న ముఖ్యమంత్రి... విద్యాదీవెన, వసతిదీవెన, అమ్మఒడి పథకాల్లో ఎందుకు కోతలు విధించారో సమాధానం చెప్పాలని నిలదీశారు. ఇంటర్ విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు కూడా అందించలేని దుస్థితిలో ప్రభుత్వం ఉందన్నారు. మధ్యాహ్న భోజన పథకాన్ని నిలిపివేయడం సిగ్గు చేటన్నారు. డిగ్రీ విద్యలో 2018 నాటికి మూడు లక్షలు ఉండాల్సిన అడ్మిషన్లు 2023 విద్యాసంవత్సరానికి 1.20 లక్షలకు తగ్గడానికి ప్రభుత్వం విధానాలే కారణమని తెలిపారు.

ఎస్ఎఫ్ఐ నాయకుడికి నోటీసు అందజేస్తున్న పోలీసులు

అప్పుల బాధతో రైతు ఆత్మహత్య

ప్రజాశక్తి - తుగ్గలి

అప్పుల బాధ తాళలేక రైతు ఆత్మహత్య చేసుకున్న ఘటన కర్నూలు జిల్లా తుగ్గలి మండలంలో శుక్రవారం చోటు చేసుకుంది. స్థానికులు, కుటుంబ సభ్యుల వివరాల మేరకు.. మారెళ్ళ గ్రామానికి చెందిన రైతు యాపదిన్నె హనుమంతు (60) తన సొంత పొలం నాలుగు ఎకరాలతో పాటు మరో పది ఎకరాలను కౌలుకు తీసుకుని సాగు చేస్తున్నారు. గత మూడు సంవత్సరాల నుంచి పంటలు చేతికందక పోవడంతో సాగు నిమిత్తం చేసిన అప్పులకు వడ్డీల భారం అధికమైంది. సుమారు రూ.ఐదు లక్షలకు పైగా అప్పులయ్యాయి. అప్పులకు తోడు కుటుంబపోషణ భారం అధికమవ్వడంతో తీవ్ర మనస్తాపానికి గురయ్యారు. ఇంట్లోనే ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నారు. ఆయనకు భార్య లక్ష్మి దేవి, ఇద్దరు కుమారులు ఉన్నారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.



హనుమంతు (ఫైల్)

భూమి సబ్‌డివిజన్ చేసేందుకు లంచం

ప్రజాశక్తి - కనిగిరి

భూమిని సబ్‌డివిజన్ చేసేందుకు రైతు నుంచి లంచం తీసుకుంటూ ప్రకాశం జిల్లా కనిగిరి మండలం సర్వేయర్ ఎసిబి అధికారులకు పట్టుబడ్డాడు. ఎసిబి డిఎస్‌పి వి.శ్రీనివాసరావు వివరాల మేరకు...కనిగిరి మండలం వంగపాడుకు చెందిన కాకర్ల శ్రీనివాసు, ఆయన ఇద్దరు సోదరులకు తమ తండ్రి నుంచి 2.42 ఎకరాల భూమి సంక్రమించింది. ఆ భూమిని సబ్ డివిజన్ చేసుకునేందుకు ఈనెల 11న మండల పరిధిలోని గురువాజిపేట సచివాలయంలో దరఖాస్తు చేశారు. అనంతరం సర్వేయర్ అల్లం రంగస్వామి కలిశారు. భూమిని సబ్‌డివిజన్ చేసేందుకు సర్వేయర్ రూ.60 వేలు లంచం డిమాండ్ చేశారు. ముందుగా రూ.30 వేలు, సర్టిఫికెట్ ఇచ్చేటప్పుడు మరో రూ.20 వేలు తర్వాత ఇచ్చేలా వారి మధ్య ఒప్పందం కుదిరింది. ఈ క్రమంలో సర్వేయర్‌కు లంచం ఇవ్వడం ఇష్టం లేని శ్రీనివాసులు.. ఎసిబి అధికారులను సంప్రదించాడు.

[redacted]

IN THE COURT OF THE HON'BLE ADDITONAL SENIOR CIVIL JUDGE, NARASARAOPET, PALNADU DISTRICT.
I.A. NO. 553/2023 IN I.A. NO. 148/2022 IN I.P. NO. 22/2021

Between :
Balanagu Veera Seshagiri Rao ...Petitioner
And
Divvela Venkata Ratnam & Others .... Respondents

Respondents Address :
R-2 : Nunna Veera Venkata Sudhakar, S/o RamaRao, A/51 y, D.N. 6-121-11, Padmasalipeta, Chilakaluripet (T) & (M), Palnadu Dist.
R-7 : Atmakuri RamaRao, S/o Subba Rao, A/55 Y, D.No.12-12-1, Prakash Nagar, Narasaraopet (T) & (M), Palnadu District.
R-9 : Gorantla Siva S/o Satyanarayana A/55 y. D.No. 3-1, Timmaraju Palem (V), Prchuru (M), Bapatla District.
R-14 : Pilli Siva Kumari, W/o Shankara Srinivasa Rao, A/55Y. Vamsi Ladies Tailor, Maddi Mallaiah Bazar, Chilakaluripet, (T) & (M), Palnadu District.
R-26 : Munaga Srinivasa Rao, S/o Rama Rao, A/50 Y D.No. 6-6-1, Chithralaya Centre, NarasaRaopet (T)&(M), Palnadu District.
R-30 : Avula Srinivasa Rao, S/o Narasimha Rao, A/45 Y, Yedukondalu Tailor Shop, Polireddy Palem, Chilakaluripet (T)&(M), Palnadu District.

పై నెంబరు I.P. No. 22/2021 నందు బాలనాగు వీరశేషగిరిరావు అను నేను ఐ.పి. దాఖలు చేసుకొని యున్నాను. సదరు I.P. No. 22/2021 శ్రీయుత కోర్టువారు R-36, R-37 అను రెస్పాండెంట్స్‌ను I.A. No. 148/2022 లో add చేసినారు. కనుక ఐ.ఎ. నెంబర్‌లో రెస్పాండెంట్స్ అయిన R-2, R-7, R-14, R-9, R-26, R-30 అను వారికి శ్రీయుత కోర్టువారి ద్వారా I.A. No. 148/2022 లో పలుమార్లు కోర్టువారు సమన్లు జారీ చేసినచో వారు తీసుకోని యెడల శ్రీయుత కోర్టువారు పేపరు పబ్లికేషన్ ద్వారా / సబ్‌స్టిట్యూట్ సర్వీస్ ద్వారా మీకు తెలియ పరచటమైనది. తెలియపరచటం ఏమనగా పై నెంబరు దావా నందు 20-10-2023 తేదీన పై కోర్టువారి యెదుట హాజరై మీరుగాని, మీ తరపు న్యాయవాది గాని మీకు గల ఆక్షేపణలను పై కోర్టువారి యెదుట ఉదయం 10-30 గం.లకు హాజరై మీకు గల ఆక్షేపణలను తెలుపుకొన గలరు. లేనియెడల మీకు పరోక్షంగా తీర్మానించబడునని శ్రీయుత కోర్టువారి ద్వారా ఈ పేపరు పబ్లికేషను వేయడమైనది.

(శ్రీయుత కోర్టువారి ఉత్తర్వులతో)
నరసరావుపేట.
ది.20-10-2023

పి.చక్రపాణి, బి.కాం.,ఎల్ఎల్‌బి.,
అడ్వకేట్, నరసరావుపేట.
సెల్ : 9885644203

IN THE COURT OF THE HON'BLE ADDITONAL SENIOR CIVIL JUDGE, NARASARAOPET, PALNADU DISTRICT.
I.A. NO. 552/2023 IN I.A. NO. 147/2022 IN I.P. NO. 22/2021

Between :
Balanagu Veera Seshagiri Rao ...Petitioner
And
Divvela Venkata Ratnam & Others .... Respondents

Respondents Address :
R-2 : Nunna Veera Venkata Sudhakar, S/o RamaRao, A/51 y, D.N. 6-121-11, Padmasalipeta, Chilakaluripet (T) & (M), Palnadu Dist.
R-7 : Atmakuri RamaRao, S/o Subba Rao, A/55 Y, D.No.12-12-1, Prakash Nagar, Narasaraopet (T) & (M), Palnadu District.
R-9 : Gorantla Siva S/o Satyanarayana A/55 y. D.No. 3-1, Timmaraju Palem (V), Prchuru (M), Bapatla District.
R-14 : Pilli Siva Kumari, W/o Shankara Srinivasa Rao, A/55Y. Vamsi Ladies Tailor, Maddi Mallaiah Bazar, Chilakaluripet, (T) & (M), Palnadu District.
R-26 : Munaga Srinivasa Rao, S/o Rama Rao, A/50 Y D.No. 6-6-1, Chithralaya Centre, NarasaRaopet (T)&(M), Palnadu District.
R-30 : Avula Srinivasa Rao, S/o Narasimha Rao, A/45 Y, Yedukondalu Tailor Shop, Polireddy Palem, Chilakaluripet (T)&(M), Palnadu District.

పై నెంబరు I.P. No. 22/2021 నందు బాలనాగు వీరశేషగిరిరావు అను నేను ఐ.పి. దాఖలు చేసుకొని యున్నాను. సదరు I.P. No. 22/2021 శ్రీయుత కోర్టువారు 22వ రెస్పాండెంట్ అయిన కపిలవాయి రమేష్‌బాబు తండ్రి : కృష్ణమూర్తి అను అతను చనిపోయిన కారణంగా I.A. No. 147/2022 గా ఎల్.ఆర్. పిటీషన్‌ను శ్రీయుత కోర్టువారి యెదుట ఫైల్ చేసియున్నారు. సదరు I.A. No. 147/2022 లో రెస్పాండెంట్స్ అయిన R-2, R-7, R-14, R-9, R-26, R-30 అను వారికి శ్రీయుత కోర్టువారి ద్వారా I.A. No. 147/2022 లో పలుమార్లు కోర్టువారు సమన్లు జారీ చేసినచో వారు తీసుకోని యెడల శ్రీయుత కోర్టువారు పేపరు పబ్లికేషన్ ద్వారా / సబ్‌స్టిట్యూట్ సర్వీస్ ద్వారా మీకు తెలియ పరచటమైనది. తెలియపరచటం ఏమనగా పై నెంబరు దావా నందు 20-10-2023 తేదీన పై కోర్టువారి యెదుట హాజరై మీరుగాని, మీ తరపు న్యాయవాది గాని మీకు గల ఆక్షేపణలను పై కోర్టువారి యెదుట ఉదయం 10-30 గం.లకు హాజరై మీకు గల ఆక్షేపణలను తెలుపుకొన గలరు. లేనియెడల మీకు పరోక్షంగా తీర్మానించ బడునని శ్రీయుత కోర్టువారి ద్వారా ఈ పేపరు పబ్లికేషను వేయడమైనది.

(శ్రీయుత కోర్టువారి ఉత్తర్వులతో)
నరసరావుపేట.
ది.20-10-2023

పి.చక్రపాణి, బి.కాం.,ఎల్ఎల్‌బి.,
అడ్వకేట్, నరసరావుపేట.
సెల్ : 9885644203

శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయము
అనంతపురం (గ్రా), బద్వేల్ (మం), కడప జిల్లా.

e-Procurement Tender
NIT NO.COE/23/40/2023-3 Dt: 11-08-2023
3 అంతస్తుల రాజగోపురం నిర్మాణము కొరకు e-Procurement ద్వారా టెండర్లు కోరడమైనది. వివరములకు www.apeprocurement. gov.in వెబ్‌సైట్‌ను చూడగలరు.
ఇట్లు : ధర్మకర్త

IBC-2016 క్రింద అమ్మకం ప్రకటన
కనకధార వెంచర్స్ ప్రైవేట్ లిమిటెడ్ (లిక్విడేషన్‌లో ఉన్నది)
లిక్విడేటర్ వారి ఆఫీస్ : బి-713, వెస్టన్ ప్లాజా, OU కాలనీ, H S దర్గా, హైదరాబాద్-500008.

ఇ-వేలం

మెసర్స్ కనకధార వెంచర్స్ ప్రైవేట్ లిమిటెడ్ (లిక్విడేషన్‌లో ఉన్నది) CIN No.U70102TG2005PTC047611 రిజిష్టర్డు ఆఫీస్ : హౌస్ నెం. 8-3-1114/1, కేశవ్‌నగర్, శ్రీనగర్ కాలనీ, హైదరాబాద్-500073 వారి ఆస్తులు గౌరవనీయ నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్, హైదరాబాద్ బెంచ్ వారి ఉత్వర్వు **తేది. 13-08-2021** ననుసరించి నియమితులైన లిక్విడేటర్ వారిచే అమ్మకమునకు సంబంధించి బిడ్స్ కోరుతున్నట్లు యావన్మంది ప్రజానీకమునకు తెలియజేయడమైనది.

వ. సంఖ్య	స్థిరాస్థి వివరములు	రిజర్వుధర	ధరావత్తు	బిడ్ పెంపుదల
1	కార్పొరేట్ ఋణగ్రహీత ఒకే మొత్తంగా (సంబంధిత ప్రాతిపదికన కొనసాగుతుంది) (కార్పొరేట్ ఋణగ్రహీత యొక్క ఆస్థులు చేర్చబడిన మరియు మినహాయించిన వాటి గురించి పూర్తి వివరములకు దయచేసి ఇ-వేలం ప్రక్రియ డాక్యుమెంట్‌ను చూడగలరు.	రూ॥ 6.00 కోట్లు	రూ॥ 60.00 లక్షలు	రూ॥ 6.00 లక్షలు

1) అమ్మకం "ఎక్కడ ఎలా ఉన్నది", "అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అది" "నో రీకోర్స్" అనే ప్రాతిపదికన నిర్వహించబడుతుంది.
2) ఇ-వేలం వేదిక ద్వారా క్రింది సంతకందారునిచే అమ్మకం నిర్వహించబడుతుంది (ప్రతి 5 నిమిషాల అపరిమిత పొడిగింపుతో)
3) ఇ-వేలం అమ్మకం నియమ నిబంధనల వివరముల కొరకు ఆసక్తిగల ధరఖాస్తుదారులు https://www.bankeauctions.com నందు లభించు పూర్తి ఇ-వేలం ప్రక్రియ డాక్యుమెంట్‌ను చూడవచ్చును లేదా లిక్విడేటర్ :kanakadhara.liq@gmail.com నకు ఇ మెయిల్ పంపడం ద్వారా పొందవచ్చును.
4) ఇ-వేలం వివరములకు సంప్రదించండి : శ్రీ ధరణీకృష్ణ, ఫోన్ నెం. 9948182222, ఇ-మెయిల్ : dharani.p@c1india.com లేదా telangana@c1india.com.
5) స్థలం తనిఖీ మరియు ఆస్థి సంబంధిత విచారణలు కొరకు దయచేసి ఇ-మెయిల్ kanakadhara.liq@gmail.com నకు పంపండి
6) బిడ్స్ దాఖలు చేయుటకు ఆసక్తిగల అర్హులైన బిడ్డర్స్ బ్యాంక్ ఇ-వేలముల వెబ్‌సైట్ https://www.bankeauctions.com చూడవలసిందిగా కోరుచున్నాము
7) ఇ-వేలం అంగీకరించుటకు లేదా రద్దుచేయుటకు లేదా పొడిగించుటకు లేదా ఏదైనా నియమ నిబంధన సవరించుటకు లిక్విడేటర్ హక్కు కలిగియున్నారు.
8) ఆసక్తిగల బిడ్డర్స్ తమ ఆసక్తి వ్యక్తీకరణ (EOI) దాఖలు చేయుటకు ఆఖరు తేది మరియు సమయం 21-10-2023న సా॥ 5.00 గం॥ల వరకు
9) అర్హులైన బిడ్డర్స్ ధరావత్తు చెల్లింపు మరియు ఇతర ఫారములు దాఖలు చేయుటకు ఆఖరు తేది మరియు సమయం 26-10-2023న సా॥ 5.00 గం॥ల వరకు
10) ఇ-వేలం తేది మరియు సమయం : 30-10-2023 ఉ॥ 11.00గం॥ల నుండి మ॥ 1.00 గం॥ మధ్యన

తేది. : 30-09-2023
ప్రదేశం : హైదరాబాద్

రాజేష్ చిల్లలే
IBBI/IPA-001/IP-P00699/2017-2018/11226
లిక్విడేటర్ కనకధార వెంచర్స్ ప్రైవేట్ లిమిటెడ్
ఇ-మెయిల్ : kanakadhara.liq@gmail.com

OFFICE OF THE RECOVERY OFFICER - II
DEBTS RECOVERY TRIBUNAL
(Department of Financial Services, Ministry of Finance, Government of India)
31-31-21, Sai Baba Street, Narayan Bhawan, Dabagardens, Visakhapatnam -530020

DEMAND NOTICE
(NOTICE UNDER SECTIONS 25 TO 28 OF THE RECOVERY OF DEBTS & BANKRUPTCY ACT, 1993 AND RULE 2 OF SECOND SCHEDULE TO THE INCOME-TAX ACT, 1961)
R.P.No. 370 of 2023 in OA No. 881 of 2020
Union Bank of India (e-Andhra bank), Main Branch, Eluru Road, Gudiwada, Krishna Dist
Versus
Sri Kodali Arun Kumar & Others

To
(CD 1) Sri Kodali Arun Kumar, S/o. Sri Radha Krishna Murthy, D.No. 10/130, Bypass Road, Gudiwada, krishna District -521301
(CD 2) Smt. T. Ratna Kumari, W/o. Sri T Krishna Rao, D.No. 10/140, Patimedha, Gudiwada, Krishna District - 521301
(CD 3) Sri P M S V R S Kumar, S/o. Sri Khadgaraj Kumar, D.No. 11/110, Eluru Road, Nagavarapadu, Gudiwada, Krishna District - 521301

This is to notify that as per the Recovery Certificate issued in pursuance of orders passed by the Hon'ble Presiding Officer, **DEBTS RECOVERY TRIBUNAL VISAKHAPATNAM in OA/881/2020** an amount of **Rs. 62,03,973.80P/- (Rupees Sixty Two Lakhs Three Thousand Nine Hundred Seventy Three and Eighty paise only)** along with pendentellite and future **interest @ 10.20% p.a. with compounded Quarterly rests w.e.f 04/12/2020** till realization and costs has become due against you (Jointly and severally/ Fully/ Limited).
2. You are hereby directed to pay the above sum within 15 days of the receipts of the notice, failing which the recovery shall be made in accordance with the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 and Rules there under.
3. You are hereby ordered to declare on an affidavit the particulars of yours assets on or before the next date of hearing.
4. You are hereby ordered to appear before the undersigned **on 31/10/2023 at 10.30 a.m.** for further proceedings.
5. In addition to the sum aforesaid you will be liable to pay :
a) Such interest as is payable for the period commencing immediately after this notice of the execution proceedings.
b) All costs, charges and expenses incurred in respect of the service of this notice and other process that may be taken place for recovering the certificate amount due.
Given under my hand and the seal of the Tribunal, on this date : 12-09-2023
(B.N.S.V.S.K. BANGARRAJU)
Recovery Officer

OFFICE OF THE RECOVERY OFFICER - II
DEBTS RECOVERY TRIBUNAL
(Department of Financial Services, Ministry of Finance, Government of India)
31-31-21, Sai Baba Street, Narayan Bhawan, Dabagardens, Visakhapatnam -530020

DEMAND NOTICE
(NOTICE UNDER SECTIONS 25 TO 28 OF THE RECOVERY OF DEBTS & BANKRUPTCY ACT, 1993 AND RULE 2 OF SECOND SCHEDULE TO THE INCOME-TAX ACT, 1961)
R.P.No. 820 of 2017 in OA No. 715 of 2016
Union Bank of India (e-Andhra bank), Gudiwada Branch, Krishna District
Versus
Sri Pothuraju Krishna Kumar & Another

To
(CD 1) Sri Pothuraju Krishna Kumar, S/o. Srinivasa Rao, D.No. 23-39-36B, Satyanarayanapuram, Vijayawada
(CD 2) Sri Nimmagadda Venugopal, S/o. Dakshina Murthy, 302, Sri Ramgopal Residency, Prakasam Road, Vijayawada

This is to notify that as per the Recovery Certificate issued in pursuance of orders passed by the Hon'ble Presiding Officer, **DEBTS RECOVERY TRIBUNAL VISAKHAPATNAM in OA/715/2016** an amount of **Rs. 78,87,245/- (Rupees Seventy Eight Lakhs Eighty Seven Thousand Two Hundred Forty Five only)** along with pendentellite and future **interest @ 11.50% p.a. with Quarterly rests w.e.f. 28/06/2016** till realization and costs has become due against you (Jointly and severally/ Fully/ Limited).
2. You are hereby directed to pay the above sum within 15 days of the receipts of the notice, failing which the recovery shall be made in accordance with the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 and Rules there under.
3. You are hereby ordered to declare on an affidavit the particulars of yours assets on or before the next date of hearing.
4. You are hereby ordered to appear before the undersigned **on 17/10/2023 at 10.30 a.m.** for further proceedings.
5. In addition to the sum aforesaid you will be liable to pay :
a) Such interest as is payable for the period commencing immediately after this notice of the execution proceedings.
b) All costs, charges and expenses incurred in respect of the service of this notice and other process that may be taken place for recovering the certificate amount due.
Given under my hand and the seal of the Tribunal, on this date : 29-08-2023
(B.N.S.V.S.K. BANGARRAJU)
Recovery Officer

OFFICE OF THE RECOVERY OFFICER - II
DEBTS RECOVERY TRIBUNAL
(Department of Financial Services, Ministry of Finance, Government of India)
31-31-21, Sai Baba Street, Narayan Bhawan, Dabagardens, Visakhapatnam -530020

DEMAND NOTICE
(NOTICE UNDER SECTIONS 25 TO 28 OF THE RECOVERY OF DEBTS & BANKRUPTCY ACT, 1993 AND RULE 2 OF SECOND SCHEDULE TO THE INCOME-TAX ACT, 1961)
R.P.No. 836 of 2017 in OA No. 721 of 2016
Union Bank of India (e-Andhra bank), Gudiwada Branch, Krishna District
Versus
Smt. Penumatsa Subbalakshmi & Others

To
(CD 1) Smt. Penumatsa Subbalakshmi, W/o. Srinivasa Raju, Flat No. A-14, Rammohana Apartments, Near RTC Work Shop, Bhavanipuram, Vijayawada
(CD 2) Sri Penumatsa Srinivasa Raju, Flat No. A-14, Rammohana Apartments, Near RTC Work Shop, Bhavanipuram, Vijayawada

This is to notify that as per the Recovery Certificate issued in pursuance of orders passed by the Hon'ble Presiding Officer, **DEBTS RECOVERY TRIBUNAL VISAKHAPATNAM in OA/721/2016** an amount of **Rs. 1,01,89,996.80/- (Rupees One Crore One Lakh Eighty Nine Thousand Nine Hundred Ninty Six and eighty Paise only)** along with pendentellite and future **interest @ 13.50% p.a. with compounded Quarterly rests w.e.f. 28/06/2016** till realization and costs has become due against you (Jointly and severally/ Fully/ Limited).
2. You are hereby directed to pay the above sum within 15 days of the receipts of the notice, failing which the recovery shall be made in accordance with the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 and Rules there under.
3. You are hereby ordered to declare on an affidavit the particulars of yours assets on or before the next date of hearing.
4. You are hereby ordered to appear before the undersigned **on 17/10/2023 at 10.30 a.m.** for further proceedings.
5. In addition to the sum aforesaid you will be liable to pay :
a) Such interest as is payable for the period commencing immediately after this notice of the execution proceedings.
b) All costs, charges and expenses incurred in respect of the service of this notice and other process that may be taken place for recovering the certificate amount due.
Given under my hand and the seal of the Tribunal, on this date : 29-08-2023
(B.N.S.V.S.K. BANGARRAJU)
Recovery Officer

OFFICE OF THE RECOVERY OFFICER - II
DEBTS RECOVERY TRIBUNAL
(Department of Financial Services, Ministry of Finance, Government of India)
31-31-21, Sai Baba Street, Narayan Bhawan, Dabagardens, Visakhapatnam -530020

DEMAND NOTICE
(NOTICE UNDER SECTIONS 25 TO 28 OF THE RECOVERY OF DEBTS & BANKRUPTCY ACT, 1993 AND RULE 2 OF SECOND SCHEDULE TO THE INCOME-TAX ACT, 1961)
R.P.No. 889 of 2017 in OA No. 746 of 2016
Union Bank of India (e-Andhra bank), Main Branch, Eluru Road, Gudiwada, Krishna District
Versus
Ms. Dutta Leela Rani & Another

To
(CD 1) Ms. Dutta Leela Rani, D/o. Sri Subbarao, D.No. 8, Sri Rama Krishna Towers, Balaji Nagar, Krishna Lanka, Vijayawada, Krishna District.
(CD 1) Sri Nimmagadda Venugopal, S/o. Sri N. Dakshina Murthy, D.No. 23-7-27A, Giri Street, Satyanarayanapuram, Vijayawada, Krishna District.

This is to notify that as per the Recovery Certificate issued in pursuance of orders passed by the Hon'le Presiding Officer, **DEBTS RECOVERY TRIBUNAL VISAKHAPATNAM in OA/746/2016** an amount of **Rs. 59,91,534.80/- (Rupees Fifty Nine Lakhs Ninty One thousand Five Hundred Thirty Four and Eighty Paise only)** along with pendentellite and future **interest @ 11.25% p.a. with Quarterly rests w.e.f. 04/07/2016** till realization and costs has become due against you (Jointly and severally/ Fully/ Limited).
2. You are hereby directed to pay the above sum within 15 days of the receipts of the notice, failing which the recovery shall be made in accordance with the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 and Rules there under.
3. You are hereby ordered to declare on an affidavit the particulars of yours assets on or before the next date of hearing.
4. You are hereby ordered to appear before the undersigned **on 17/10/2023 at 10.30 a.m.** for further proceedings.
5. In addition to the sum aforesaid you will be liable to pay :
a) Such interest as is payable for the period commencing immediately after this notice of the execution proceedings.
b) All costs, charges and expenses incurred in respect of the service of this notice and other process that may be taken place for recovering the certificate amount due.
Given under my hand and the seal of the Tribunal, on this date : 29-08-2023
(B.N.S.V.S.K. BANGARRAJU)
Recovery Officer

సంపాదకీయం

మానవతామూర్తికి నివాళి

భారత హరిత విప్లవ పితామహుడు ఎంఎస్ స్వామినాథన్ ఇకలేరన్న వార్త యావత్ ప్రపంచాన్ని దిగ్భ్రాంతికి గురి చేసింది. పేదల ఆకలిదప్పులు తెలిసిన మహనీయుడు, రైతుబాంధవుడు, మహిళా అభ్యున్నతికి పాటుపడిన కృషీవలుడు దూరమయ్యారని తెలిసి నేలతల్లి సైతం కంటతడి పెట్టిందన్న భావోద్వేగ వర్ణనలు అతిశయోక్తులు కావు. దేశాన్ని 'ప్రపంచ బెగ్గింగ్ బౌల్' వంటి అవమానకర పరిస్థితుల నుంచి 'ప్రపంచ బ్రెడ్‌బాస్కెట్'గా తీర్చిదిద్దడంలో స్వామినాథన్ కృషి ఎంతో శ్లాఘనీయం. 1943 నాటి బెంగాల్ డొక్కల కరువు పరిస్థితులకు స్వామినాథన్ చలించిపోయారు. ఆయన కుటుంబమంతా వైద్య వృత్తిలో స్థిరపడినా..వ్యవసాయ పరిశోధనలపై దృష్టి సారించి ప్రపంచ ప్రఖ్యాత అమెరికా వ్యవసాయ శాస్త్రవేత్త నార్మన్ బోర్లాంగ్‌తో కలిసి భారత్ పరిస్థితులకు, వాతావరణానికి అనుగుణంగా అధిక దిగుబడినిచ్చే గోధుమ, వరి వంగడాల సృష్టిలో అమోఘమైన పాత్ర పోషించారు. ఆహార కొరతతో తల్లడిల్లిన పరిస్థితుల నుంచి దేశాన్ని గట్టెక్కించి ఆహార స్వయం సమృద్ధి, నిల్వ, ధాన్యాల ఎగుమతి చేసే దిశగా పట్టాలెక్కించారు. ఇదే మన దేశంలో హరిత విప్లవానికి పునాది వేసింది.

పొలాల్లో అధిక దిగుబడులను సాధించడానికి మాత్రమే ఆయన కృషిని పరిమితం చేయలేదు.. ప్రపంచ పేదల ఆకలి గిన్నెల నిండా ఆహారం నింపాలని సంకల్పించిన మహనీయుడు స్వామినాథన్. ఆ తపనే ఆయనను గొప్ప శాస్త్రవేత్తగా, విద్యావేత్తగా, దౌత్యవేత్తగా, పర్యావరణవేత్తగా అన్నింటికి మించి గొప్ప మానవతావాదిగా తీర్చిదిద్దింది. భారత్‌లోనే కాకుండా ప్రపంచ జనుల ఆకలి తీర్చడంలోనూ శ్లాఘనీయమైన పాత్ర పోషించినందుకు 1987లో తొలి ప్రపంచ ఆహార పురస్కారం ఆయను వెత్తుకుంటూ వచ్చింది. ఈ బహుమతి కింద లభించిన దాదాపు రూ.1.67 కోట్ల (2 లక్షల డాలర్లు) మొత్తంతో భావి తరాలకు పరిశోధనల ఫలాలను అందించాలనే తలంపుతో ఎంఎస్ స్వామినాథన్ రీసెర్చ్ ఫౌండేషన్ (ఎంఎస్ఎస్ఆర్ఎఫ్) నెలకొల్పడం ఆయన నిస్వార్థతకు అద్దం పడుతుంది. 'పర్యావరణ హితం, పేదల అభ్యున్నతి, మహిళాభ్యున్నతి' లక్ష్యాలతో గ్రామీణాభివృద్ధి, సుస్థిరాభివృద్ధి విధానాలకు రూపకల్పన చేయడంలో ఎంఎస్ఎస్ఆర్ఎఫ్ ఎనలేని సేవలందిస్తూ దేశంలోనే అగ్రగామి పరిశోధన సంస్థగా నేడు పరిఢవిల్లుతోంది. ప్రఖ్యాత టైమ్స్ పత్రిక '20 శతాబ్దిలో ఆసియాలో అత్యంత ప్రభావశీలుర జాబితా'లో భారత్ నుంచి మహాత్మాగాంధీ, రవీంద్రనాథ్ టాగూర్‌తో పాటు స్వామినాథన్‌కు మాత్రమే చోటు దక్కింది. మరో రెండేళ్లలో నిండు నూరేళ్ల పూర్తి చేసుకోనున్న ఆయన జీవితాంతం వ్యవసాయ పరిశోధనలు, ఆహార భద్రత, పర్యావరణ పరిరక్షణ, రైతులు, పేదలు, మహిళల జీవితాలను మెరుగుపర్చేందుకే పరితపించారు.

శాస్త్రవేత్తలు, పాలకులు, రైతుల మధ్య సమర్థవంతమైన సమన్వయంతోనే వ్యవసాయాభివృద్ధి సాధ్యపడుతుందని స్వామినాథన్ నిర్దేశించారు. వ్యవసాయ రంగ సంక్షోభం, రైతు ఆత్మహత్యలపై అధ్యయనం కోసం 2004లో నియమించిన జాతీయ వ్యవసాయ కమిషన్‌కు నేతృత్వం వహించిన ఆయన రెండో హరిత విప్లవానికి అసరమైన ప్రతిపాదనలు సమర్పించారు. వ్యవసాయోత్పత్తుల నిల్వ, మార్కెట్‌కు సంబంధించిన మౌలిక సదుపాయాలు మెరుగుపర్చడంతో పాటు నీటి పారుదల, సాగు పెట్టుబడులు, పంటల బీమా, రుణ సహాయం వంటివి విస్తరింపజేయాలని సూచించారు. ప్రధానంగా రైతు కుటుంబ శ్రమ విలువను జత చేసి సమగ్ర సాగు ఖర్చుకు 50 శాతం అదనంగా కలిపి (సి2+50) కనీస మద్దతు ధర పంటలకు అందిస్తేనే రైతన్న మనుగడ సాధ్యమని ఘోషించారు. ప్రస్తుతం కేరళలో వామపక్ష ప్రజాతంత్ర కూటమి ప్రభుత్వం.. గతంలో త్రిపుర, పశ్చిమ బెంగాల్‌లోని వామపక్ష ప్రభుత్వాలు మాత్రమే వ్యవసాయాభివృద్ధికి స్వామినాథన్ మార్గంలో కృషి చేశాయి. కానీ స్వామినాథన్ సూచించిన ఫార్ములాతోనే కనీస మద్దతు ధర కల్పిస్తామని నమ్మబలికి అధికారంలోకి వచ్చిన బిజెపి అన్నదాతలను నిలువునా వంచించింది. చరిత్రాత్మక రైతు మహోద్యమంలోనూ చట్టబద్ధమైన ఎంఎస్‌పి కల్పనే ప్రధాన డిమాండ్‌గా ముందుకొచ్చింది. చట్టబద్ధమైన ఎంఎస్‌పి సాధించడంతో పాటు పర్యావరణహితమైన, ప్రజానుకూల విధానాలతో వ్యవసాయాభివృద్ధికి కృషి చేయడమే స్వామినాథన్‌కు ఘనమైన నివాళి. ప్రజాహితం కోసం జీవితాన్ని అంకితం చేసిన మానవతామూర్తికి అక్షరాంజలి.

మహనీయుల మాట

విప్లవానుభవాన్ని గురించి రాసినప్పటి కంటే కూడా దాన్ని అనుభవించినప్పుడే ఆహ్లాదకరంగానూ, ఉపయుక్తంగానూ ఉంటుంది.

- వి.ఐ. లెనిన్

దేశానికే అన్నదాత డా॥ ఎం.ఎస్. స్వామినాథన్

నివాళి

ప్రొ.ఎన్. వేణుగోపాలరావు

భారతదేశాన్ని "జీరో హంగర్" స్థాయికి చేర్చాలని జీవితాంతం కృషి చేసిన ప్రొ.ఎం.ఎస్.స్వామినాథన్ మొన్న (సెప్టెంబర్ 28) చెన్నైలో మరణించారు. పరిపూర్ణ ప్రయోజనకర జీవితాన్ని గడిపిన ఈ ప్రజా శాస్త్రవేత్తను ముందు తరాలు ఏమాత్రం విస్మరించజాలవు. ఆయన కృషి, శాస్త్రీయ అవగాహన ఎందరికో స్ఫూర్తిగా నిలుస్తుంది. ప్రొ.స్వామినాథన్ అనేక పురస్కారాలను, యూనివర్సిటీ డాక్టరేట్లను, అనేక దేశాల వ్యవసాయ అకాడమీల సలహాదారు హోదాను పొందటం ఒక ఎత్తైతే...జాతీయ రైతు కమిషన్ ఛైర్మన్‌గా రైతు వ్యవసాయ రక్షణ లక్ష్యంతో ప్రభుత్వం ముందు పెట్టిన ఐదు నివేదికలు మరో ఎత్తు. అలాగే రాజ్యసభ సభ్యుడిగా మహిళా రైతుల హక్కులపై చేసిన ప్రసంగం విలువైందిగా పరిగణించే స్థాయి మన ప్రభుత్వాలకు వుండాలి! అనేకమంది సామాజిక ఆర్థిక నిపుణుల సలహాల నేపథ్యంతో జాతీయ రైతు కమిషన్ ద్వారా తాను ప్రభుత్వం ముందుంచిన సంస్కరణలు ఆచరణ రూపుదాలుస్తాయని ఆశించారు. 2017లో ప్రొ.స్వామినాథన్ పరిశోధనా సంస్థ 'అఖిల భారత కిసాన్ సభ' ముఖ్య కార్యదర్శి హన్నన్ మొల్లా సమక్షంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆ అభిప్రాయాలను వెల్లడించారు. అనేక సందర్భాల్లో తాను ఆశించిన వ్యవసాయ రంగ మార్పుల్ని, ప్రభుత్వ పాత్రను, కుటుంబ (రైతు) వ్యవసాయ రక్షణ ఆవశ్యకతల్నీ మీడియా ముందు చర్చించారు. అనేక వ్యాసాలు రాశారు, పుస్తకాలు రచించారు. ప్రపంచ ఆహార వ్యవసాయ సంస్థ సహకారంతో అనేక అంతర్జాతీయ చర్చా వేదికలను నిర్వహించి, అభివృద్ధి చెందుతున్న దేశాలకు వ్యవసాయ ప్రణాళికల్ని సూచించారు. తన సంస్థ పరిశోధనా పరిధిని క్రమేణా విస్తరిస్తూ వచ్చారు. తమిళనాడుతో పాటు ఒడిషా, కేరళ, ఆంధ్రప్రదేశ్ వంటి రాష్ట్రాల్లోని స్థానిక వ్యవసాయ సమస్యలపై అధ్యయనాలు జరిపారు.

స్వయంపాలన మొదలైన రెండు దశాబ్దాల్లో ఆహార పరంగా స్వయం సమృద్ధి గాడిలో పడటం మొదలైంది. మరో దశాబ్ద ప్రణాళికల వల్ల తిండిగింజల ఉత్పత్తిలో దేశం నిలబడగలిగింది. అలీనోద్యమ వరవడికి చోదకశక్తిగా భారతదేశం రూపొందింది. దీని వెనుక ఆనాటి రాజకీయ నాయకత్వం-జవహర్‌లాల్ నెహ్రూ, లాల్ బహదూర్ శాస్త్రి, ఇందిరా గాంధీ, సుబ్రమణ్యం-రిచారియా, యం.వి.రావు, గంగాప్రసాదరావు, ప్రధాన్, స్వామినాథన్ వంటి శాస్త్రవేత్తల సహకారంతో రూపొందించిన సాంకేతిక పరిజ్ఞానం వ్యవసాయ రంగాన్ని మార్చగలిగింది. దాన్నే విలియం గాడ్, నార్మన్ బోర్లాగ్ వంటి వారు "హరిత విప్లవం" అన్నారు. గోధుమ, వరి, మొక్కజొన్న, జొన్న వంటి ముఖ్య ఆహార పంటల ఉత్పత్తి దేశాన్ని మలుపు తిప్పింది. స్వామినాథన్‌కు మొదటి "ప్రపంచ ఆహార పురస్కారం" (వరల్డ్ ఫుడ్ ప్రైజ్) వంటివి అందించింది. ఆహార రంగ వివిధ శాఖలు విస్తరించి, దేశ వ్యవసాయ పరిశోధనా రంగాల నిలయంగా మార్చబడింది. 21వ శతాబ్దం నాటికి 300 మిలియన్ టన్నుల తిండిగింజల్ని ఉత్పత్తి చేయించగలిగింది.

> అయితే పంటల ఉత్పత్తుల పంపకంలో ప్రభుత్వాలు తగిన ప్రణాళికను ఆచరించలేదు. ఫలితంగా పౌరులందరికీ "ఆహార భద్రత" విస్తరించలేదు. ఈ విషయాన్ని అంతర్జాతీయ సంస్థ (యు.ఎన్.ఒ) తన ఆహార వ్యవసాయ విభాగం (ఎఫ్.ఎ.ఒ) ద్వారా గుర్తు చేస్తూ వచ్చింది. స్వామినాథన్ వంటి వ్యవసాయ రంగ నిపుణులు కూడా పదే పదే ప్రభుత్వం దృష్టికి తెస్తూనే ఉన్నారు. "సహస్రాబ్ది (మిలీనియం) అభివృద్ధి లక్ష్యాల" ప్రకటన ద్వారా భారతదేశం వంటి అభివృద్ధి చెందుతున్న దేశాలకు "జీరో హంగర్" (ఆకలి లేని దశ) గమ్యాన్ని సూచించారు. పార్లమెంట్ నామినేటెడ్ సభ్యుడిగా కూడా స్వామినాథన్ ప్రభుత్వానికి ఆ విషయాన్ని నివేదించారు. దాని ఫలితంగానే 2013లో భారతదేశ "ఆహార భద్రతా చట్టం" ఆచరణలోకి వచ్చింది. అలాగే ఉపాధి హామీ చట్టం ద్వారా "ఆహారం" హక్కుగా పరిగణించబడింది.

అయితే పంటల ఉత్పత్తుల పంపకంలో ప్రభుత్వాలు తగిన ప్రణాళికను ఆచరించలేదు. ఫలితంగా పౌరులందరికీ "ఆహార భద్రత" విస్తరించలేదు. ఈ విషయాన్ని అంతర్జాతీయ సంస్థ (యు.ఎన్.ఒ) తన ఆహార వ్యవసాయ విభాగం (ఎఫ్.ఎ.ఒ) ద్వారా గుర్తు చేస్తూ వచ్చింది. స్వామినాథన్ వంటి వ్యవసాయ రంగ నిపుణులు కూడా పదే పదే ప్రభుత్వం దృష్టికి తెస్తూనే ఉన్నారు. "సహస్రాబ్ది (మిలీనియం) అభివృద్ధి లక్ష్యాల" ప్రకటన ద్వారా భారతదేశం వంటి అభివృద్ధి చెందుతున్న దేశాలకు "జీరో హంగర్" (ఆకలి లేని దశ) గమ్యాన్ని సూచించారు. పార్లమెంట్ నామినేటెడ్ సభ్యుడిగా కూడా స్వామినాథన్ ప్రభుత్వానికి ఆ విషయాన్ని నివేదించారు. దాని ఫలితంగానే 2013లో భారతదేశ "ఆహార భద్రతా చట్టం" ఆచరణలోకి వచ్చింది. అలాగే ఉపాధి హామీ చట్టం ద్వారా "ఆహారం" హక్కుగా పరిగణించబడింది.

ప్రజా పంపిణీ వ్యవస్థ కీలకమైన ప్రభుత్వ నిర్వహణ బాధ్యతగా మార్చబడింది. అయితే పౌష్టికాహార లభ్యత పరంగా భారతదేశం ఇంకా వెనకబడే ఉందని గణాంకాలు సూచిస్తూనే ఉన్నాయి. దేశంలో తగినంతమంది (18 శాతం) ఇంకా ఆహారం అందని స్థాయిలో ఉన్నట్లు తేలింది. కారణాలేమిటనేది చర్చించాల్సిన అంశం.

ఆహార సంక్షోభ పరంగా ప్రపంచ నివేదిక-2022 ప్రకారం, దాదాపు 80 కోట్ల మంది ప్రజలకు ఆహారం అందనంత దూరంగానే వుంది. ముఖ్యంగా ప్రపంచం ఎదుర్కొన్న "కరోనా" దాడి తరువాతి దశలో కూడా ఆకలికి గురౌతున్న వారి సంఖ్య పెరుగుతోందని గణాంకాలు సూచిస్తున్నాయి. దానికి కారణం ప్రపంచాన్ని ఆవహించిన ఆర్థిక సంక్షోభం. ఫలితంగా అందకుండాపోతున్న ఆహార ధరలు, ఉత్పత్తి ఖర్చులు పెరగడం, వాతావరణ సంక్షోభ వరవడి వంటివి ప్రభావితం చేస్తున్నాయి. వీటికి తోడు ఉక్రెయిన్ యుద్ధం, ఆకలి చావుల్ని పెంచింది. ఆహార కొరతను ఎదుర్కొంటున్న జనాభా గణాంకాల ప్రకారం ఆఫ్రికా, ఆసియా దేశాలు ప్రముఖంగా ఉన్నాయి. ఇందులో భారత్, బంగ్లాదేశ్, పాకిస్తాన్, ఆఫ్ఘనిస్తాన్ కూడా ఉండటం గమనంలో ఉంచుకోవాలి.

స్వామినాథన్ సూచించిన ముఖ్య పరిష్కారాలు

ఆహార భద్రత నిర్వచనం ప్రకారం, ప్రజలందరికీ భౌతికంగా, ఆర్థికంగా తగినంత ప్రమాణంలో పౌష్టికాహారం అందాలి. అంటే పౌరుడు ఆరోగ్యకరంగా, విధి నిర్వహణ పరంగా ప్రయోజనం పొందాలి. ఆహార భద్రత చట్టం చేసిన భారతదేశంలో కూడా ఇది సాధ్యపడలేదనే చెప్పుకోవాలి. సరైన ఆహార లభ్యత ఉన్న దేశంలో పిల్లల పెరుగుదల, స్త్రీల రక్త పుష్టి, పౌరులందరి మానసిక శారీరక దారుఢ్యం సరిగ్గా ఉంటుందని కొన్ని ఐరోపా దేశాల గణాంకాలు సూచిస్తున్నాయి. కాని, భారత్ వంటి దేశాల్లో ఇంకా పిల్లల ఎదుగుదల సరిగ్గా లేక, స్త్రీల రక్తహీనత బయటపడుతూనే ఉన్నదని తేలింది. అదేవిధంగా పౌష్టికాహార లోపాలు పెరిగి ఊబకాయుల సంఖ్య పెరుగుతూ వస్తున్నది.

ఈ వరవడి 2030 నాటికి మన దేశ జనాభాలో ఆరోగ్య సమస్యల వలయంలో చిక్కుకునే వారి సంఖ్య పెరుగుతుందని అర్థమౌతున్నది. దీని వెనుక, ఆర్థికపరమైన అంతరాలు, లింగపరమైన అసమానతలు, పట్టణ, పల్లె జీవన విధానాల్లో రూపొందిన తేడాలు, పాలనా రంగ వైఫల్యాలు ముఖ్యమైనవని తెలుస్తున్నది. అందుకే...

1. ఆహార అభద్రతా వలయంలో చిక్కుకొన్న వర్గాల్ని స్పష్టంగా గుర్తించాలి. 2. ఆ ప్రజల సాంప్రదాయ అలవాట్లకు తగిన పౌష్టికాహారాన్ని అందించగల పథకాల్ని ప్రభుత్వం అమలు పరచాలి. 3.పౌష్టికాహార మూల పదార్థాలైన మాంసకృతులు, కొవ్వు, ఖనిజ లవణాలున్న వాటిని తగిన స్థాయిలో అందించే ప్రణాళికలకు ప్రాముఖ్యతనివ్వాలి. 4. అధికార వికేంద్రీకరణ లక్ష్యంగా, స్థానిక సంస్థల పాత్రను పెంచాలి. ఆహార పంపిణీ వ్యవస్థ బలపడాలి. 5. ఆరగించిన ఆహారం శరీరానికి వంటబట్టే పరిసరాలను పౌరులకు కల్పించాలి. ముఖ్యంగా మలినాలు లేని నీళ్ల అందుబాటులోకి తేవాలి. విష వాయువులు విస్తరించని పరిసరాలు కల్పించబడాలి. 6. వీధి బండ్లలో విక్రయించే ఆహార పదార్థాల ప్రమాణాలపై నిరంతర నియంత్రణా వ్యవస్థల ద్వారా నిఘా ఉంచాలి. 7. పౌష్టికాహార లభ్యత లక్ష్యాన్ని అందుకొన్న ప్రభుత్వాలకే ప్రపంచ ద్రవ్య సహకార సంస్థలు ఆర్థిక సహాయం అందించాలి. 8.ఆహార ధరల హెచ్చుతగ్గులకు కీలకమైన "మార్కెట్ వ్యవస్థను" అదుపులో ఉంచాలి. 9. ఆహార ఉత్పాదనకు (ఉదాహరణకు వ్యవసాయం ద్వారా వచ్చే ఉత్పత్తులు) కావాల్సిన ఉపకరణాల్ని అందుబాటు ధరల్లో లభింపజేయడం ముఖ్య బాధ్యతగా భావించాలి. 10. పౌర సమాజాన్ని ఆహార భద్రతలో ఉంచగల విద్య, విస్తరణ సంస్థల్ని పున:నిర్మించటం తక్షణ కర్తవ్యంగా గుర్తించాలి.

"జీరో హంగర్" నినాదంతోనూ, "ఆహార భద్రత చట్టం"తోనూ పౌరుల్ని మభ్యపెట్టే ధోరణి విడనాడి ప్రభుత్వాలు చిత్తశుద్ధితో ప్రజా పంపిణీ వ్యవస్థను విస్తరింపచేయాలి. ఆధునిక సాంకేతికాల సహకారంతో "ఫుడ్ ఫోర్టిఫికేషన్" (పౌష్టికాహార రూపకల్పన) చేసి అందరికీ అందుబాటులోకి తేవాలి. కేవలం ప్రకృతి వ్యవసాయం, పర్యావరణ పరిరక్షణ అనే నినాదాలతో సమస్య పరిష్కారం కాదు. ఆవు ద్వారా లభించే ప్రయోజనాన్ని అతిగా పరిగణించి మిగిలిన పాడి, మాంస జంతువులను అలక్ష్యం చేసే పరిస్థితి ఉండకూడదు.

స్వామినాథన్‌ను హరిత విప్లవ పితామహుడని ఎవరైనా సంబోధిస్తే... తాను కేవలం ముగ్గురు ప్రయోజకులైన అమ్మాయిలకు తండ్రిని మాత్రమేనని నవ్వేవారు. పరిశోధనా సంస్థలోని యువ శాస్త్రవేత్తల స్ఫూర్తిని, శాస్త్రీయ అవగాహనను పెంచే నిమిత్తం తరుచుగా సెమినార్లను నిర్వహించేవారు. హరిత విప్లవం పేరుతో జరుగుతున్న వనరుల పతనాన్ని పదే పదే గుర్తుచేసేవారు. తాను 1968 సైన్స్ కాంగ్రెస్ నుండి ఈ అంశాన్ని ప్రభుత్వ దృష్టికి, పౌరుల దృష్టికి తెస్తున్నట్లు వివరించేవారు. అయినా ప్రకృతి వ్యవసాయం, శూన్య పెట్టుబడి పంటల సాగు ప్రచారకులు కొందరు స్వామినాథన్ సాంకేతికాల వరవడి నష్టం చేసిందన్నారు. అలానే కృత్రిమ జన్యుమార్పిడి విత్తనాల విషయంలో స్వామినాథన్ మాన్సెంటో వంటి కంపెనీల పాత్రను ఎత్తిచూపలేదన్నారు. కాని నియంత్రణ, నిఘా పాత్రల్ని ప్రభుత్వాలు నిర్వహించాలని స్వామినాథన్ తరచుగా చెప్పేవారు. అలాగే కొత్త సాంకేతికాల్ని పదే పదే పరిశీలించకుండా, బేరీజు వేసుకోకుండా వ్యవసాయంలో ప్రవేశపెట్టడం అనర్థమని చెప్పేవారు. వ్యవసాయాన్ని దేశ స్వావలంబనకు పునాదిగా (ఆహార రంగం) మార్చిన ముఖ్య శాస్త్రవేత్త స్వామినాథన్.

వ్యవసాయ రంగ ఉద్ధరణలో మత్స్య, కోడి, గొర్రెల పెంపకాల్ని విస్తరింపచేయాలి. వాటి ఉత్పత్తిదారులకు అనుకూల సహకారాన్ని అందించాలి. 2017-2021 భారతదేశ రైతు ఉద్యమాలు దేశ ఆహార భద్రతకు మేల్కొలుపుగా భావించి ఆహార ఉత్పత్తిదారుల, వినియోగదారుల మధ్య సమన్వయం కల్పించాలి. అప్పుడే "ఆహార హక్కు" చట్టానికి అర్థముంటుంది. ప్రొ.స్వామినాథన్ కృషికి సార్థకత, నిజమైన నివాళి అవుతుంది.

/ వ్యాసకర్త సెల్ : 9490098905 /

ఏకాభిప్రాయం లేకుండానే దేశం పేరు మార్చడమా!

విశ్లేషణ

ఏకాభిప్రాయం లేకుండానే దేశం పేరు మార్చడమా! భారతదేశం అధ్యక్షతన న్యూఢిల్లీలో జరుగుతున్న జి-20 శిఖరాగ్ర సమావేశాల సందర్భాన్ని పురస్కరించుకొని, రాష్ట్రపతి భవన్, 'ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా'కు బదులుగా 'ప్రెసిడెంట్ ఆఫ్ భారత్' పేరుతో అధికారికంగా పంపిన ఆహ్వానం వివాదాస్పదం అయ్యింది.

ఈ ఆకస్మిక మార్పుకు సంబంధించి, ఇంతవరకు ప్రభుత్వ అధికార ప్రతినిధి నుండి ఎలాంటి వివరణ ఇవ్వలేదు. రాష్ట్రపతి పేరుతో అత్యంత లాంఛనప్రాయమైన అధికారిక సమాచారంలోని ఆకస్మిక మార్పును దేశం ఊహించలేదు. మన రాజ్యాంగంలోని ఆర్టికల్1 లో పేర్కొన్న విధంగా దేశం పేరును భారత్‌గా కూడా మార్చవచ్చు, అందువల్లే భారత్ అనే పదాన్ని ఉపయోగించారని అధికార పార్టీ సమర్థకులు మాట్లాడుతున్నారు. ఈ సందర్భంలో, దేశం పేరును భారత్ అని మార్పు చేయడానికి పార్లమెంటులో తీర్మానం చేయాల్సిన అవసరం ఉంటుందని ఇంకెవరో అన్నారు. వాస్తవానికి, మొన్న జరిగిన ప్రత్యేక పార్లమెంట్ సమావేశాల్లోనే అది చెయ్యాలని సూచనలు కూడా వచ్చాయి. భారత సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాదులు కొంతమంది కూడా ఈ అభిప్రాయానికి తమ అంగీకారాన్ని తెలియజేయడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది.





పి.డి.టి. ఆచారి

దేశం పేరు మార్పు సమస్య, అది నిర్వహించబడుతున్న తీరును పరిగణలోకి తీసుకోవడానికి ముందు, రాజ్యాంగాన్ని సవరించడం ద్వారా ఏ సమయంలోనైనా దేశం పేరును మార్చే అధికారం పార్లమెంటుకు ఉంటుందనే విషయం స్పష్టం చేయాల్సిన అవసరం ఉంది. రాజ్యాంగంలోని ఏ నిబంధననైనా (ఆర్టికల్1లో పేర్కొన్న విధంగా దేశం పేరుతో సహా) సవరించే అధికారాన్ని రాజ్యాంగం లోని ఆర్టికల్ 368 పార్లమెంట్‌కు కల్పిస్తుంది. అయితే ఈ విషయంలో ఎలాంటి అవగాహనకూ ఉపకరించని విధంగా మూకుమ్మడి గగ్గోలు చెలరేగి ప్రజలను నిర్ఘాంతపరచింది.

రాజ్యాంగం ప్రకారం...

కాబట్టి, రాజ్యాంగం ప్రకారమే దేశం పేరు మార్పుకు సంబంధించిన సమస్యను నిష్పక్షపాతంగా పరిశీలించి చూద్దాం. మొదటిది, రాష్ట్రపతి భవన్ నుండి బయటకు వచ్చిన ఆహ్వానం. ఆ ఆహ్వానంలో "ప్రెసిడెంట్ ఆఫ్ భారత్" అనే పేరును ఉపయోగించారు. వాస్తవానికి, రాజ్యాంగబద్ధంగా మాట్లాడితే, ప్రస్తుత పరిస్థితుల్లో మన దేశంలో ప్రెసిడెంట్ ఆఫ్ భారత్ అనేది లేదు. ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా ఉండాల్సిందేనని ఆర్టికల్ 52 చెప్తుంది. రాష్ట్రపతికి అధికారికంగా ఉపయోగించే పేరు, "ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా". ఆర్టికల్ 52ను తగిన రీతిలో సవరించకుండా ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా పేరును ఎట్టి పరిస్థితుల్లోనూ మార్చకూడదు. కాబట్టి, "ప్రెసిడెంట్ ఆఫ్ భారత్" అనే పదాలు రాజ్యాంగంలోని ఆర్టికల్ 52కు అనుగుణంగా లేవనేది చాలా స్పష్టం.

"ఇండియా అనే భారత్, రాష్ట్రాల సమాఖ్య" అని ఆర్టికల్ 1 చెప్తుంది. ఈ పదాలు ఏవిధంగానూ, 'ఇండియా', 'భారత్' అనే పదాల పరస్పర మార్పును సూచించడం లేదు. 'భారత్' అనే పదాన్ని 'ఇండియా' అనే పదం స్థానంలో దేశ అధికారిక పేరుగా ఉపయోగించవచ్చనే అర్థాన్ని కూడా సూచించడంలేదు. వాస్తవానికి, ఆర్టికల్ 394(ఎ) కింద...రాష్ట్రపతి అధికారం కింద ప్రచురించబడిన హిందీ భాష లోని రాజ్యాంగంలో తప్ప, 'భారత్' అనే పదాన్ని, రాజ్యాంగంలోని ఏ ఆర్టికల్ లోనూ ఉపయోగించలేదు.

ఒకవేళ, 'భారత్' అనే పదాన్ని పరస్పరం మార్పు చేసుకోడానికి ఉపయోగించుకునే ఉద్దేశ్యం రాజ్యాంగ నిర్మాతలకే ఉండి ఉంటే, ఆర్టికల్ 393 ప్రకారం ఏర్పడిన అధికారిక భారత రాజ్యాంగంలోని కొన్ని భాగాలలో ఆ పదాన్ని ఉపయోగించి ఉండేవారు. ఈ సందర్భంలో, ఆర్టికల్ 1లో ఉపయోగించబడిన "ఇండియా, అనే భారత్" (ఇండియా దటీజ్ భారత్) అనే పదాల నిజమైన అర్థాన్ని అవగాహన చేసుకునే ప్రయత్నం చేద్దాం. 'దట్ ఈజ్' అనే పదాలు, వాటికి ముందున్న 'ఇండియా' అనే పదాన్ని వివరిస్తాయి. అందువలన, ఇండియా అనే భారత్ రాష్ట్రాల సమాఖ్య అని ఆర్టికల్ 1 చెపుతుంది. హిందీ అనువాద భారత రాజ్యాంగం "భారత్ అంటే ఇండియా" అని చెప్తుంది. దీనిని బట్టి, ఇండియాకు అనువాదమే భారత్ అని తెలుస్తోంది.

ఇంకో విధంగా చెప్పాలంటే, భారత రాజ్యాంగంలోని మూల గ్రంథంలో 'భారత్' అనే పదం స్వతంత్ర పదంగా ఉండదు. దీనిని కేవలం హిందీ అనువాద రాజ్యాంగంలో మాత్రమే ఉపయోగించాల్సి ఉంటుంది. "ఈ అనువాద రాజ్యాంగం ఖచ్చితంగా మూల రాజ్యాంగంలోని అర్థాన్నే వివరించాలని" ఆర్టికల్ 394ఏ (2) చెప్తుంది. ఈ నిబంధన, భారత్ అనే పదం, మూల రాజ్యాంగంలో ఉపయోగించబడిన 'ఇండియా' అనే పదానికి అనువాదమనీ, చట్టబద్ధంగా దానిని మార్చేంతవరకు, దేశానికి 'ఇండియా'నే అధికారిక పేరని నొక్కి చెప్తుంది.

గందరగోళం...

అధికారిక సమాచారంలో "ఇండియా"కు బదులుగా "భారత్"ను ఉపయోగించడంతో పెద్ద గందరగోళం సృష్టించబడింది. మన దేశానికి అధికారికంగా రిపబ్లిక్ ఆఫ్ ఇండియా అనే పేరు ఉంది. విదేశాలకు, అంతర్జాతీయ సంస్థలకు అధికారికంగా పంపించే సమాచారంలో 'ఇండియా' అనే పేరునే ఉపయోగిస్తారు. విదేశాలతో కుదుర్చుకునే ఒప్పందాలు, ఒడంబడికలు రిపబ్లిక్ ఆఫ్ ఇండియా పేరుతోనే జరుగుతాయి కానీ, రిపబ్లిక్ ఆఫ్ భారత్ పేరుతో జరగవు. ఒకవేళ భారత్ అనే పేరును పరస్పర మార్పుకు ఉపయోగిస్తే, విదేశీ ప్రభుత్వాలు మొత్తం గందరగోళంలో పడిపోతాయి. విదేశీ ప్రభుత్వాలు, అంతర్జాతీయ సంస్థలు, కంపెనీలతో కుదుర్చుకునే ఒప్పందాల్లో ఇండియాను రిపబ్లిక్ ఆఫ్ ఇండియాగా చూపిస్తారు, కొన్నింట్లో రిపబ్లిక్ ఆఫ్ భారత్ గా చూపిస్తారు. ఒక దేశం, ఒకే అధికారిక పేరును కలిగి ఉండొచ్చు. అది ఉంటే, ఇండియా లేదా భారత్ గా ఉండాలి కానీ, రెండూ ఉండకూడదు.

> "ఇండియా అనే భారత్, రాష్ట్రాల సమాఖ్య" అని ఆర్టికల్ 1 చెప్తుంది. ఈ పదాలు ఏ విధంగానూ, 'ఇండియా', 'భారత్' అనే పదాల పరస్పర మార్పును సూచించడం లేదు. 'భారత్' అనే పదాన్ని 'ఇండియా' అనే పదం స్థానంలో దేశ అధికారిక పేరుగా పయోగించవచ్చనే అర్థాన్ని కూడా సూచించడంలేదు. వాస్తవానికి, ఆర్టికల్ 394 (ఎ) కింద ...రాష్ట్రపతి అధికారం కింద ప్రచురించబడిన హిందీ భాష లోని రాజ్యాంగంలో తప్ప, 'భారత్' అనే పదాన్ని, రాజ్యాంగంలోని ఏ ఆర్టికల్ లోనూ ఉపయోగించలేదు.

"రాష్ట్రాల సమాఖ్యగా ఇండియా" ఉంటుందనే ఆర్టికల్1 లోని మాటలు, రాజ్యాంగ ముసాయిదాలో ఉన్నట్లు రాజ్యాంగ పరిషత్ చర్చల అధ్యయనం తెలియజేస్తుంది. ఇండియాకు బదులుగా భారత్‌ను ఉపయోగించాలని అనేకమంది సభ్యుల అధిక ఒత్తిడి కారణంగా చర్చలు జరుగుతున్న సందర్భంలో భారత్ అనే పదాన్ని చేర్చారు. హెచ్.వి.కామత్, కె.టి.షా, సేఠ్ గోవింద్ దాస్, శిబ్బన్ లాల్ సక్సేనా లాంటి సభ్యులు అనేక సూత్రీకరణలను సూచించారు. కానీ, రాజీ మార్గంగా బి.ఆర్.అంబేద్కర్ "దట్ ఈజ్ భారత్" అనే పదాలను చేర్చారు. పరస్పర మార్పులో భాగంగా "భారత్"ను ఉపయోగించవచ్చని మూల రాజ్యాంగంలో ఆయన ఒక్కసారి కూడా చెప్పలేదు.

ఒక దేశం పేరు మార్పు ఒక రాజకీయ పార్టీ ఎజెండాగా ఉండకూడదు. వైవిధ్యం గల భారత్ లాంటి దేశంలో, పేరు మార్పుపై ఏకాభిప్రాయాన్ని సాధించాల్సిన అవసరం ఉంది. దేశంలో ఏ మూలనున్న ప్రజలైనా దేశం పేరుతో మానసిక ఉద్వేగ సంబంధాలు కలిగి ఉంటారు. లేకుంటే అది కొన్ని వర్గాలలో పరాయీకరణ భావనను సృష్టిస్తుంది. భారతదేశ గత వలస భావన నుండి విముక్తి కావాలన్న వింత ఆలోచన.... రాష్ట్రపతి భవన్, పార్లమెంట్, అసెంబ్లీ భవనం లాంటి వలసవాద చిహ్నాలను ధ్వంసం చేయడానికి దారి తీసి, మొత్తం పరిపాలనా నిర్మాణాన్నే మార్చే పరిస్థితి ఏర్పడుతుంది. అలాగనుకుంటే...భారతదేశంలో ఉన్న మొత్తం రైల్వే వ్యవస్థ కూడా గత వలస పాలకుల చిహ్నమే.

మరి హఠాత్తుగా పుట్టుకొచ్చిన ఈ సరికొత్త వలసవాద వ్యతిరేక ప్రతాపం...ఇటీవలే ముగిసిన అంతర్జాతీయ సమ్మేళనంలో వినిపించిన 'వసుధైక కుటుంబకం' జపంతో ఏమైనా పొసిగేలా వుందా మరి?

("ద హిందూ సౌజన్యంతో")

(వ్యాసకర్త లోక్‌సభ మాజీ సెక్రటరీ జనరల్)

కవిత్వం

శీర్షికేల...

సమాజమా!
అగ్నికణమై అత్యాచారంపై
దిగ్గున లేవాల్సిన చోట
బొగ్గు సుద్దలా పడి ఉన్నందుకు
ఎక్కడా సిగ్గనిపించడం లేదా?
ఒళ్ళంతా ఛిద్రమై కాళ్ళ నిండా రక్తంతో
సాయమో అన్నలారా అని అర్థిస్తుంటే ...
ఓ గుడ్డపాత ఒంటికి చుట్టలేని
అశక్తతను నింపుకున్న
మీ పుర్రెలు ఎందుకు భళ్ళున
ఫోటోల వాంతి చేసుకున్నాయో?
సంస్కారం దారి తప్పి
సిగ్గుమాలిన సంచారం చేస్తున్నాయో?
ప్రశ్నల శరాలు మీ ఒంటిని గుచ్చలేదా?
మీ రక్తమెట్ల ఉడకలేదు? శౌర్యమెట్ల లేవలేదు?
కుళ్ళిన ఈ సమాజాన్ని ఏ నాడూ యాచించకమ్మ
జీవచ్ఛవమైన చైతన్యం వైపు జాలిగా చూడకమ్మ
వీలైతే ఓ ఛర్నాకోల ధరించి దాన్ని చరిచి లేపు
చీము పట్టిన సమాజాన్ని ఎదిరించి కుదుపు
మీ తల్లి చెల్లి తలపుకు రాలేదా అని నిగ్గదియ్
చలనంలేని చట్టాలు చేయడం
గొట్టాలు చాచడమే కాదు
ఒక్క చేతికి వంద చేతులు కలిపి నిలిపే
చైతన్యం నింపే ప్రవాహానికి మళ్ళించేదెపుడు
మనుషులుగా ఈ సమాజాన్ని నడిపే పాలనేదిని
నిగ్గదీయ దిగ్గున లేచిన చైతన్యమై చరించు
నా నీ మన గొంతులుగా
ఏకమై లెగుస్తాయేమో చూద్దాం
మనుషుల మనుషులుగా లేపే ప్రయత్నం చేద్దాం.

- ఉన్నం వెంకటేశ్వర్లు

(మధ్యప్రదేశ్ - ఉజ్జయినిలో 12 ఏళ్ల మైనర్ బాలికపై అత్యాచారం చేసి బట్టలూడదీసి వదిలేస్తే, ఆ బాలిక రక్తంతో తడిసి బట్టలు లేకుండా గంటల తరబడి తిరుగుతూనే ఉంది. మీడియా వీడియోలు, ఫోటోలు తీసుకుంటూనే ఉంది కానీ ఎవరూ సాయం చేయలేదు,)

మీ వ్యాసాలు 5000 క్యారెక్టర్లు లేదా 700 పదాలు వుండాలి.
పంపాల్సిన మెయిల్ :
editpageps@ gmail.com

ప్రాజెక్టులో నీరున్నా ఎద్దడే

- మొరాయించిన ఎత్తిపోతల పథకం
- ఎండుతున్న వరి నాట్లు
- జంఝావతి ఆయకట్టు దుస్థితి

అడుగంటిన జంఝావతి కుడి కాలువ

ప్రజాశక్తి - విజయనగరం ప్రతినిధి

జలాశయం నిండా నీరు... రబ్బరు డ్యాం గరిష్టంగా ఎత్తివేసినా నిరంతరాయంగా ఉప్పొంగుతున్న గంగ. అయినా, పాలకుల నిర్లక్ష్యం వల్ల ఈ నీరంతా నాగావళి నదిలోకిపోతోంది. ఇదీ పార్వతీపురం మన్యం జిల్లాలోని జంఝావతి ప్రాజెక్టు పరిధిలోని పరిస్థితి. ఈ ప్రాజెక్టుకు 1986లో శంకుస్థాపన జరిగింది. ఈ ప్రాజెక్టు ద్వారా ఐదు (కొమరాడ, పార్వతీపురం, సీతానగరం, గరుగుబిల్లి, మక్కువ) మండలాల్లోని 24,640 ఎకరాలకు సాగునీరు అందించాలన్నది లక్ష్యం. ముంపు సమస్య కారణంగా అప్పటి ఒడిశా ప్రభుత్వం అభ్యంతరం తెలపడంతో సుమారు 20 ఏళ్లు ముందుకు సాగలేదు. 2006లో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి ఆయకట్టు స్థాయిని 12 వేల ఎకరాలకు తగ్గించి రబ్బరు డ్యాం నిర్మాణం చేపట్టారు. అప్పట్లో ఇది ఆసియా ఖండంలోనే తొలి రబ్బరు డ్యామ్‌గా ప్రసిద్ధికెక్కింది. అందుకు తగ్గట్టే ఒడిశా కొండకోనల్లో కురుస్తున్న వర్షపునీరు జలాశయంలోకి పరవళ్లు తొక్కుతూ వస్తోంది. ఇటీవల కురిసిన వర్షాలకు రబ్బరు డ్యాం సామర్ధ్యానికి తగ్గట్టు 249 క్యూసెక్కులకు మించి నీరు జలాశయంలోకి వస్తోంది. కాలువల నిర్మాణంలో నెలకొన్న లోపాలు, నిర్వహణ సరిగా లేకపోవడం వంటి కారణాల వల్ల ఆయకట్టు భూములకు తగినంతగా సాగునీరు అందడం లేదు. ముఖ్యంగా ఎత్తిపోతల పథకం (కుడికాలువ) ద్వారా ఈ ఏడాది చుక్కనీరు కూడా విడుదల చేయలేదు. మోటార్లకు విద్యుత్ సరఫరా చేసే ట్రాన్స్‌ఫార్మర్ పనిచేయకపోవడమే ఇందుకు కారణమని అధికారులు చెప్తున్నారు. ఖరీఫ్ సీజన్‌కు ముందు నుంచే ఈ ట్రాన్స్‌ఫార్మర్ పనిచేయకపోయినా మరమ్మతులు చేయలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సుమారు ఆరు వేల ఎకరాలకు సాగు నీరందించాల్సిన ఈ కాలువ ద్వారా చుక్కనీరు కూడా రావడం లేదు. తమ మండలంలో 250 ఎకరాలకు సాగునీరు అందాల్సి ఉండగా, చుక్క నీరు అందడం లేదని సీతానగరం మండలం ఇప్పలవలసకు చెందిన అలమండ శ్రీను ఆవేదన వ్యక్తం చేశారు. వర్షాధారంగా వరి నాట్లు వేశామని, ఇటీవల వర్షాలు లేకపోవడంతో నాట్లు ఎండిపోతున్నాయని తెలిపారు. పార్వతీపురం, గరుగుబిల్లి మండలాల్లోనూ ఇదే పరిస్థితి ఉంది. ఎడమ కాలువ ద్వారా అందించాల్సిన ఆరు వేల ఎకరాల్లో రెండు వేల ఎకరాలకు మించి సాగునీరు అందడం లేదు. కొమరాడ మండలంలోని కొన్ని గ్రామాలకు మాత్రమే నీరందుతోంది, మిగిలిన గ్రామాలకు అందడం లేదని పలువురు రైతులు ఆవేదన చెందారు. సాగునీటి విడుదల విషయంలో అధికారుల లెక్కలు, క్షేత్ర స్థాయి పరిస్థితి తులకు పొంతన లేకుండా ఉందని చెప్తున్నారు.

ట్రాన్స్‌ఫార్మర్‌ను బాగుచేసే పనిలోనే ఉన్నాం

ఖరీఫ్ సీజన్ ప్రారంభం నుంచి ఎత్తిపోతల పథకానికి సంబంధించిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను బాగుచేసే పనిలో ఉన్నాం. సమస్యను కలెక్టర్ దృష్టికి కూడా తెచ్చాం. ప్రస్తుతం ట్రాన్స్‌ఫార్మర్ కొంచెం ఆటుబాటుగా కదపడానికి ప్రొక్లెయినర్ అవసరం. ఊబిలో కూరుకుపోయే పరిస్థితి ఉండడంతో ఆలస్యమవుతోంది. వీలైనంత త్వరలో బాగుచేస్తాం.

- అప్పారావు, జంఝావతి ప్రాజెక్టు ఇఇ

చుక్క నీరు కూడా రాలేదు

ప్రాజెక్టుకు కూతవేటు దూరంలోనే ఉన్నాం. అయినా, ఈ సంవత్సరం చుక్క నీరు కూడా అందలేదు. కాలువలు సరిగాలేవు. ఈ ఏడాది మోటర్లు ద్వారా నీరు పంపలేదు. ఆయకట్టంతా వర్షాధారంగానే సాగు చేయాల్సి వస్తోంది.

- రాయల వెంకటరమణ, దంగభద్ర, కొమరాడ మండలం

రికార్డుల్లోనే ఆయకట్టు

అధికారులు, నాయకులు రికార్డుల్లో చెప్పుకోవడం తప్ప ఆచరణలో మా ఊరికిగాని, మండలానికిగాని ఎప్పుడూ జంఝావతి నీరు అందలేదు. వర్షపు నీటితో అతికష్టమ్మీద వరి నాట్లు వేసుకున్నాం. వారం రోజులుగా వర్షాలు లేకపోవడంతో నాట్లు ఎండిపోతున్నాయి.

- గొల్ల తిరుపతిరావు, ఇప్పలవలస, సీతానగరం మండలం

లక్ష్యం కొండంత... అమలు గోరంత

జల్‌జీవన్ పథకాన్ని నీరుగారుస్తున్న ప్రభుత్వాలు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

గ్రామీణ ప్రజల రక్షిత మంచినీరు అందించే ఉద్దేశంతో 2019లో ప్రారంభించిన జల్‌జీవన్ మిషన్ నిరుపయోగంగా మారింది. ఈ పథకం కింద ఇప్పటి వరకూ రూ.26 వేలకోట్లు ఖర్చు చేయాలని నిర్దేశించుకున్నా కేంద్రం రూ.4,019.19కోట్లు, రాష్ట్రం రూ.1,600 కోట్లు మాత్రమే ఇచ్చి చేతులు దులుపుకున్నాయి. 2024తో నిర్దేశిత గడువు పూర్తవుతుంది. అప్పటిలోగా మిగిలిన నిధులు ఖర్చు చేస్తారా లేదా అనేది ప్రశ్నార్ధకంగా మారింది. ఈ పథకం కింద కేంద్రం 50 శాతం, రాష్ట్రం 50 శాతం వాటా నిధులు ఇవ్వాల్సి ఉంది. 2019 నాటి నుండి ఇప్పటి వరకు రూ.1,600 కోట్ల నిధులు కేటాయించింది. నాలుగేళ్లకు పైబడిన నిర్మాణం దానిలో 10 శాతం నిధులు కూడా విడుదల చేయలేదు. దీంతో పథకం నత్తనడకన మొక్కుబడిగా సాగుతోంది. గ్రామీణ రక్షిత మంచినీటితో పాటు పురపాలక సంఘాలు, నూతనంగా నిర్మించే జగనన్న కాలనీల్లో జల్‌జీవన్ మిషన్ కింద రూ.77,923 పనులకు రూ.26,719.71 కోట్లు ఖర్చు చేయాల్సి ఉంది. తూర్పుగోదావరి జిల్లా రాజానగరం నియోజకవర్గంలో సిపిడబ్ల్యుఎస్ పథకానికి రూ.215 కోట్లు, మాడుగుల నియోజకవర్గంలో తాగునీటి కోసం రూ.36 కోట్లు కేటాయించారు. 14,992 నూతన గృహ నిర్మాణ కాలనీల్లో నీటి సరఫరాకు రూ.3,361 కోట్లు కేటాయించారు. ప్రస్తుతం కొనసాగుతున్న మూడు తాగునీటి సరఫరా ప్రాజెక్టుల కోసం రూ.1,477 కోట్లు, మరో ఆరు నూతన తాగు నీటి సరఫరా ప్రాజెక్టుల కోసం రూ.8,660 కోట్లు వెచ్చించాలని నిర్ణయించారు. ఈ పనుల కోసం కేంద్రం వాటాతో పాటు రాష్ట్రం కూడా తన వాటాను విడుదల చేయాలి. ఇప్పటి వరకు కేంద్ర ప్రభుత్వం రూ.2,398.90 కోట్లు విడుదల చేయగా, రాష్ట్ర ప్రభుత్వం తన వాటా కింద రూ.1,620.29 కోట్లు విడుదల చేసింది. అంటే రెండుప్రభుత్వాలు కలిపి రూ.4,019.19 కోట్లు మాత్రమే విడుదల చేశాయి. ఈ నిధులతో శుభ్రమైన తాగునీటి అందించడం అంత తేలికయ్యే పనికాదని విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

ప్రకాశం, తూర్పుగోదావరి జిల్లాల్లో ఎసిబి దాడులు

- సర్వేయర్, వీఆర్‌ఓ అరెస్టు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఎసిబి అందుబాటులో వుంచిన 14400కు వచ్చిన ఫిర్యాదులతో ప్రకాశం, తూర్పుగోదావరి జిల్లాల్లో భూ సమస్యలకు సంబంధించి ఇద్దరు రెవెన్యూ అధికారులు శుక్రవారం రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు. ప్రకాశం జిల్లా కనిగిరి మండల సర్వేయరు అల్లం రంగస్వామి భూమి సబ్‌డివిజన్ చేసేందుకు బాధితుడు కాకర్ల శ్రీనివాసులును రూ.50 వేలు లంచం డిమాండ్ చేశారు. శ్రీనివాసులు నుంచి రూ.30 వేలు తీసుకుంటుండగా ఎసిబి అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. అలాగే తూర్పుగోదావరి జిల్లా నల్లజర్ల మండలం దూబచర్ల గ్రామ సచివాలయంలో అల్లు రాంబాబు భూమిని మ్యుటేషన్ చేసేందుకు సర్వేయరు రూ.30 వేలు డిమాండ్ చేసి రూ.10 వేలు లంచంగా తీసుకుంటుండగా ఎసిబి అధికారులు పట్టుకున్నారు. అధికారులు ఎవరైనా లంచం అడిగితే టోల్‌ఫ్రీ నెంబరు 14400కు ఫిర్యాదు చేసి న్యాయం పొందాలని డిజిపి రాజేంద్రనాథ్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

జగన్, అదానీ రహస్య భేటీ వివరాలను బహిర్గత పర్చాలి

- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, అదానీ గ్రూప్ అధినేత గౌతం అదానీ భేటీ ఎందుకు జరిగిందో ప్రజలకు బహిర్గతం చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ డిమాండ్ చేశారు. వారి భేటీ వ్యక్తిగతమా? లేక వ్యవస్థీకృత భేటీనా? అని ప్రశ్నించారు. ఈ మేరకు శుక్రవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. గతంలో కూడా ఆహ్వాన పత్రిక ఇచ్చే పేరుతో అదానీ జగన్‌తో నాలుగు గంటలపాటు భేటీ అయ్యారని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఇప్పటికే గంగవరం, కృష్ణపట్నం పోర్టులను, సోలార్ విద్యుత్ ప్రాజెక్టులను అదానీ కంపెనీలకే కట్టబెట్టారని తెలిపారు. స్మార్ట్ మీటర్ల ఏర్పాట్లు కూడా ఎక్కువ ధరకు అదానీకే కట్టబెట్టారన్నారు. ముఖ్యమంత్రితో జరిగే ప్రముఖల భేటీని సిఎంఓ రహస్యంగా ఎందుకు వుంచిందో చెప్పాలన్నారు. భేటీ వివరాలను మీడియాకు వెల్లడించకుండా రహస్యంగా వుంచడంతో పలు అనుమానాలు చోటుచేసుకుంటున్నాయని తెలిపారు.

దక్షిణాదిలో ఉజ్జీవన్ ఎస్‌ఎఫ్‌బి 200 శాఖలకు విస్తరణ

కలబురగి : ఉజ్జీవన్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ దక్షిణాదిలో 200 శాఖలకు విస్తరించినట్లు ప్రకటించింది. కర్నాటకలోని కలబురగిలో కొత్త శాఖను ఏర్పాటు చేయడం ద్వారా ఈ మైలురాయికి చేరినట్లు పేర్కొంది. డిజిటల్ బ్యాంకింగ్, విభిన్న ఆదాయ మార్గాలకు ప్రాధాన్యతనిస్తూ ఖాతాదారులను పెంచుకుంటున్నట్లు తెలిపింది. దేశ వ్యాప్తంగా 686 శాఖలతో 22 లక్షల మంది ఖాతాదారులను కలిగి ఉన్నట్లు వెల్లడించింది.

వచ్చే ఏడాది ఎగరనున్న జెట్ ఎయిర్‌వేస్

న్యూఢిల్లీ : వచ్చే ఏడాది నుంచి జెట్ ఎయిర్‌వేస్ విమాన సేవలు తిరిగి ప్రారంభం కానున్నాయని జలాన్ కర్లాక్ కన్సార్షియం వెల్లడించింది. దివాలా ప్రక్రియకు మరో రూ.100 కోట్లు నగదు జమ చేసినట్లు పేర్కొంది. ఆ సంస్థ రూ.350 కోట్లు పెట్టుబడి పెట్టినట్లయ్యింది. ఆర్థిక సంక్షోభంతో 2019లో ఈ సంస్థ మూత పడగా.. దివాలా పరిష్కార ప్రక్రియలో జలాన్ కర్లాక్ బిడ్డింగ్‌లో దక్కించుకుంది.

OFFICE OF THE RECOVERY OFFICER - II
DEBTS RECOVERY TRIBUNAL
(Department of Financial Services, Ministry of Finance, Government of India)
31-31-21, Sai Baba Street, Narayan Bhawan, Dabagardens, Visakhapatnam -530020

DEMAND NOTICE
(NOTICE UNDER SECTIONS 25 TO 28 OF THE RECOVERY OF DEBTS & BANKRUPTCY ACT, 1993 AND RULE 2 OF SECOND SCHEDULE TO THE INCOME-TAX ACT, 1961)
R.P.No. 60 of 2020 in OA No. 690 of 2014
Union Bank of India (e-Andhra bank), Gudiwada Branch, Krishna District
Versus
Sri Nimmagadda Venugopal & Another
To
(CD 1) Sri. Nimmagadda Venugopal, S/o. Dakshina Murthy, D.No. 23-7-7A, Vyayamasala Road, Satyanarayanapuram, Vijayawada, Krishna District.
(CD 2) Sri. B. Pamula Reddy, S/o. Koti Reddy, Kuchenapalli, Pedapalli Mandal, Guntur District
This is to notify that as per the Recovery Certificate issued in pursuance of orders passed by the Hon'ble Presiding Officer, **DEBTS RECOVERY TRIBUNAL VISAKHAPATNAM in OA/690/2014** an amount of **Rs. 42,07,032.80 Ps (Rupees Forty Two Lakhs Seven Thousand Thirty Two and Eighty Paise only)** along with pendentellite and future **interest @ 15.50% p.a. with compounded Quarterly rests w.e.f. 01/12/2014** till realization and costs has become due against you (Jointly and severally/ Fully/ Limited).
2. You are hereby directed to pay the above sum within 15 days of the receipts of the notice, failing which the recovery shall be made in accordance with the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 and Rules there under.
3. You are hereby ordered to declare on an affidavit the particulars of yours assets on or before the next date of hearing.
4. You are hereby ordered to appear before the undersigned **on 17/10/2023 at 10.30 a.m.** for further proceedings.
5. In addition to the sum aforesaid you will be liable to pay :
a) Such interest as is payable for the period commencing immediately after this notice of the execution proceedings.
b) All costs, charges and expenses incurred in respect of the service of this notice and other process that may be taken place for recovering the certificate amount due.
Given under my hand and the seal of the Tribunal, on this date : 29-08-2023
(B.N.S.V.S.K. BANGARRAJU)
Recovery Officer

OFFICE OF THE RECOVERY OFFICER - II
DEBTS RECOVERY TRIBUNAL
(Department of Financial Services, Ministry of Finance, Government of India)
31-31-21, Sai Baba Street, Narayan Bhawan, Dabagardens, Visakhapatnam -530020

DEMAND NOTICE
(NOTICE UNDER SECTIONS 25 TO 28 OF THE RECOVERY OF DEBTS & BANKRUPTCY ACT, 1993 AND RULE 2 OF SECOND SCHEDULE TO THE INCOME-TAX ACT, 1961)
R.P.No. 122 of 2018 in OA No. 691 of 2014
Union Bank of India (e-Andhra bank), Gudiwada Branch, Krishna District
Versus
Sri Vegesna Gopala Krishnam Raju & Another
To
(CD 1) Sri Vegesna Gopala Krishnam Raju, S/o. Neeladri Raju, Chinaamiram Village, Beside House of Atchuta Ramaraju, Indira Nagar, Bhimavaram, W.G. District.
(CD 2) Smt. Penmetsha Subbalakshmi, W/o. Sri P. Srinivasa Raju, F-3, Sarvani Apartments, Moghalrajpuram, Vijayawada - 10
This is to notify that as per the Recovery Certificate issued in pursuance of orders passed by the Hon'ble Presiding Officer, **DEBTS RECOVERY TRIBUNAL VISAKHAPATNAM in OA/691/2014** an amount of **Rs. 69,17,360.80/- (Rupees Sixty Nine Lakhs Seventeen Thousand Three Hundred Sixty and Eighty paise only)** along with pendentellite and future **interest @ 13% p.a. with Quarterly rests w.e.f. 01/12/2014** till realization and costs has become due against you (Jointly and severally/ Fully/ Limited).
2. You are hereby directed to pay the above sum within 15 days of the receipts of the notice, failing which the recovery shall be made in accordance with the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 and Rules there under.
3. You are hereby ordered to declare on an affidavit the particulars of yours assets on or before the next date of hearing.
4. You are hereby ordered to appear before the undersigned **on 17/10/2023 at 10.30 a.m.** for further proceedings.
5. In addition to the sum aforesaid you will be liable to pay :
a) Such interest as is payable for the period commencing immediately after this notice of the execution proceedings.
b) All costs, charges and expenses incurred in respect of the service of this notice and other process that may be taken place for recovering the certificate amount due.
Given under my hand and the seal of the Tribunal, on this date : 29-08-2023
(B.N.S.V.S.K. BANGARRAJU)
Recovery Officer

OFFICE OF THE RECOVERY OFFICER - II
DEBTS RECOVERY TRIBUNAL
(Department of Financial Services, Ministry of Finance, Government of India)
31-31-21, Sai Baba Street, Narayan Bhawan, Dabagardens, Visakhapatnam -530020

DEMAND NOTICE
(NOTICE UNDER SECTIONS 25 TO 28 OF THE RECOVERY OF DEBTS & BANKRUPTCY ACT, 1993 AND RULE 2 OF SECOND SCHEDULE TO THE INCOME-TAX ACT, 1961)
R.P.No. 816 of 2017 in OA No. 724 of 2016
Union Bank of India (e-Andhra bank), Gudiwada Branch, Krishna District
Versus
Smt. Malliboyina Manjula & Another

To
(CD 1) Smt. Malliboyina Manjula, W/o. Narasimha Rao, D.No. 43-3/1-46, Koduru Raju Street, Ramakrishnapuram, Vijayawada
(CD 2) Sri Nimmagadda Nalini, W/o. Ramakrishna, D.No. 23-7-27A, Giri Street, S.N. Puram, Vijayawada

This is to notify that as per the Recovery Certificate issued in pursuance of orders passed by the Hon'ble Presiding Officer, **DEBTS RECOVERY TRIBUNAL VISAKHAPATNAM in OA/724/2016** an amount of **Rs. 90,29,992/- (Rupees Ninety Lakhs Twenty Nine Thousand Nine Hundred Ninty Two only)** along with pendentellite and future **interest @ 13.50% p.a. with Quarterly rests w.e.f. 28/06/2016** till realization and costs has become due against you (Jointly and severally/ Fully/ Limited).
2. You are hereby directed to pay the above sum within 15 days of the receipts of the notice, failing which the recovery shall be made in accordance with the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 and Rules there under.
3. You are hereby ordered to declare on an affidavit the particulars of yours assets on or before the next date of hearing.
4. You are hereby ordered to appear before the undersigned **on 17/10/2023 at 10.30 a.m.** for further proceedings.
5. In addition to the sum aforesaid you will be liable to pay :
a) Such interest as is payable for the period commencing immediately after this notice of the execution proceedings.
b) All costs, charges and expenses incurred in respect of the service of this notice and other process that may be taken place for recovering the certificate amount due.
Given under my hand and the seal of the Tribunal, on this date : 29-08-2023
(B.N.S.V.S.K. BANGARRAJU)
Recovery Officer

OFFICE OF THE RECOVERY OFFICER - II
DEBTS RECOVERY TRIBUNAL
(Department of Financial Services, Ministry of Finance, Government of India)
31-31-21, Sai Baba Street, Narayan Bhawan, Dabagardens, Visakhapatnam -530020

DEMAND NOTICE
(NOTICE UNDER SECTIONS 25 TO 28 OF THE RECOVERY OF DEBTS & BANKRUPTCY ACT, 1993 AND RULE 2 OF SECOND SCHEDULE TO THE INCOME-TAX ACT, 1961)
R.P.No. 80 of 2020 in OA No. 73 of 2015
Union Bank of India (e-Andhra bank), Gudiwada Branch, Krishna Dist
Versus
Sri Nimmagadda Ramakrishna & Another

To
(CD 1) Mr. Nimmagadda Ramakrishna, S/o. Dakshina Murthy, D.No. 23-7-27A, Giri Street, Satyanarayanapuram, Vijayawada-520011
(CD 2) Sri P. Srinivasa Raju, S/o. P. Bhaskararaju, Flat No. 14A, Rammohan Enclave, Near RTC Workshop, Bhavanipuram, Vijayawada, Krishna District.

This is to notify that as per the Recovery Certificate issued in pursuance of orders passed by the Hon'ble Presiding Officer, **DEBTS RECOVERY TRIBUNAL VISAKHAPATNAM in OA/73/2015** an amount of **Rs. 83,84,542.80P/- (Rupees Eighty Three Lakhs Eighty Four Thousand Five Hundred Forty Two and Eighty paise only)** along with pendentellite and future **interest @ 13.50% p.a. with compounded Quarterly rests w.e.f. 27/01/2015** till realization and costs has become due against you (Jointly and severally/ Fully/ Limited).
2. You are hereby directed to pay the above sum within 15 days of the receipts of the notice, failing which the recovery shall be made in accordance with the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 and Rules there under.
3. You are hereby ordered to declare on an affidavit the particulars of yours assets on or before the next date of hearing.
4. You are hereby ordered to appear before the undersigned **on 17/10/2023 at 10.30 a.m.** for further proceedings.
5. In addition to the sum aforesaid you will be liable to pay :
a) Such interest as is payable for the period commencing immediately after this notice of the execution proceedings.
b) All costs, charges and expenses incurred in respect of the service of this notice and other process that may be taken place for recovering the certificate amount due.
Given under my hand and the seal of the Tribunal, on this date : 29-08-2023
(B.N.S.V.S.K. BANGARRAJU)
Recovery Officer

OFFICE OF THE RECOVERY OFFICER - II
DEBTS RECOVERY TRIBUNAL
(Department of Financial Services, Ministry of Finance, Government of India)
31-31-21, Sai Baba Street, Narayan Bhawan, Dabagardens, Visakhapatnam -530020

DEMAND NOTICE
(NOTICE UNDER SECTIONS 25 TO 28 OF THE RECOVERY OF DEBTS & BANKRUPTCY ACT, 1993 AND RULE 2 OF SECOND SCHEDULE TO THE INCOME-TAX ACT, 1961)
R.P.No. 82 of 2020 in OA No. 67 of 2015
Union Bank of India (e-Andhra bank), Gudiwada Branch, Krishna Dist
Versus
Mr. Md. Sharifuddin & Another

To
(CD 1) Mr. Md Sharifuddin, S/o. Alla Saheb, D.No. SF-3, B Block, Sarvani Towers, Moghalrajpuram, Vijayawada.
(CD 2) Sri Peesipati Naga Anjaneya Srinivas, S/o. P. Kasi Viswanath, 23-24-9, Sai Towers, B.S. Street, S.Puram, Vijayawada

This is to notify that as per the Recovery Certificate issued in pursuance of orders passed by the Hon'ble Presiding Officer, **DEBTS RECOVERY TRIBUNAL VISAKHAPATNAM in OA/67/2015** an amount of **Rs. 82,34,039/- (Rupees Eighty Two Lakhs Thirty Four Thousand Thirty Nine only)** along with pendentellite and future **interest @ 13.50% p.a. with compounded Quarterly rests w.e.f. 23/01/2015** till realization and costs has become due against you (Jointly and severally/ Fully/ Limited).
2. You are hereby directed to pay the above sum within 15 days of the receipts of the notice, failing which the recovery shall be made in accordance with the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 and Rules there under.
3. You are hereby ordered to declare on an affidavit the particulars of yours assets on or before the next date of hearing.
4. You are hereby ordered to appear before the undersigned **on 17/10/2023 at 10.30 a.m.** for further proceedings.
5. In addition to the sum aforesaid you will be liable to pay :
a) Such interest as is payable for the period commencing immediately after this notice of the execution proceedings.
b) All costs, charges and expenses incurred in respect of the service of this notice and other process that may be taken place for recovering the certificate amount due.
Given under my hand and the seal of the Tribunal, on this date : 29-08-2023
(B.N.S.V.S.K. BANGARRAJU)
Recovery Officer

నేడు స్వామినాథన్ అంత్యక్రియలు

చెన్నై : ప్రముఖ వ్యవసాయ శాస్త్రవేత్త ఎంఎస్ స్వామినాథన్ అంత్యక్రియలను శనివారం మధ్యహ్నాం నిర్వహించనున్నారు. బీసెంట్ నగర్ శశ్మానంలో మధ్యహ్నాం 12 గంటలకు నిర్వహిస్తామని కుటుంబ సభ్యులు తెలిపారు. స్వామినాథన్ అంత్యక్రియలను ప్రభుత్వ అధికారిక లాంచనాలతో నిర్వహిస్తామని తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ ఇప్పటికే ప్రకటించారు. వ్యవసాయ, పర్యావరణ రంగాల్లో ఎనలేని సేవలు చేసిన స్వామినాథన్‌ను గౌరవిస్తూ పోలీసు లాంచనాలతో అంతిమ నివాళు లర్పించనున్నట్లు తెలిపారు. ఆయన సేవలు ఎప్పటికీ గుర్తుండిపోతాయని స్టాలిన్ తెలిపారు. 98 ఏళ్ల స్వామినాథన్ వయస్సు రీత్యా సమస్యలతో గురువారం మృతి చెందిన సంగతి తెలిసిందే. స్వామినాథన్ మృతదేహాన్ని ప్రజల సందర్శనార్థం చెన్నైలోని ఎంఎస్ స్వామినాథన్ రీసెర్చ్ ఫౌండేషన్ (ఎంఎస్-ఎస్ఆర్ఎఫ్)లో ఉంచారు. ప్రజలు చివరి సారిగా ఆయనకు వీడ్కోలు పలుకుతున్నారు.

కేరళలో భారీ వర్షాలు

తిరువనంతపురం : కేరళలో గత రెండు రోజుల్లో భారీ వర్షాలు కురిసాయి. వచ్చే రెండు రోజుల్లోనూ రాష్ట్రంలో పలు ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది. శుక్రవారం కురిసిన వర్షాల కారణంగా ప్రజలు ఇబ్బందులు పడ్డారు. పతనంతిట్ట, ఇడుక్కి, ఎర్నాకులం, త్రిసూర్, మలప్పురం, కోజికోడ్, అలప్పుజా, కొట్టాయం, కన్నూర్, కాసరగోడ్ సహా 10 జిల్లాలకి భారత వాతావరణ శాఖ ఎల్లో అలర్ట్‌లు జారీ చేసింది. ఈ నెల 28, 29 తేదీల్లో కేరళలో భారీ నుండి అతి భారీ వర్షాలు కురిశాయి. చేర్యాల 15 సెం.మీ, వడక్కన్‌చేరి 12 సెం.మీ, తైకాట్టుస్సేరి 12 సెం.మీ, అలప్పుజా 11 సెం.మీ, వైకోమ్ లో 11 సెం.మీ. వర్షపాతం" నమోదైనట్లు పేర్కొంది. లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.

యుపి ఆసుపత్రిలో ఘోరం

- తప్పుడు ఇంజిక్షన్‌తో బాలిక మృతి

లక్నో : డాక్టర్ల నిర్లక్ష్యం ఒక బాలిక జీవితాన్ని బలితీసుకుంది. ఈ విషాద ఘటన ఉత్తర ప్రదేశ్‌లోని మెయిన్ పురిలో శుక్రవారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. స్థానికంగా నివసిస్తున్న భారతికి జ్వరం రావడంతో ఘిరోర్ ప్రాంతంలోని కర్హాల్ రోడ్ లో ఉన్న రాధా స్వామి ఆసుపత్రికి తీసుకువెళ్లారు. పేషెంట్ ని చెక్ చేసిన డాక్టర్ ఆమెకు ఇంజక్షన్ ఇచ్చారు.

దీంతో బాలిక మరింత అస్వస్థతకు గురైంది. పరిస్థితి విషమించడంతో ఆమెను వేరే ఆసుపత్రికి తీసుకెళ్లాలని డాక్టర్ సూచించారు. దీనికి బాలిక బంధువులు సిద్ధపడుతుండగా అప్పటికే బాలిక మృతి చెందింది. దీంతో మృతదేహాన్ని వైద్య సిబ్బంది బంధువుల బైక్ పై కూర్చోబెట్టి పరార్ అయ్యారు. డాక్టర్ నిర్లక్ష్యం కారణంగానే భారతి మృతి చెందందని, ఆమెకు తప్పుడు ఇంజక్షన్ ఇచ్చారని అది విషపూరితమయ్యి ప్రాణాలు తీసిందని బంధువులు ఆరోపించారు. విషయం తెలుసుకున్న చీఫ్ మెడికల్ ఆఫీసర్ ఆర్ సీ గుప్తా ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. అప్పటికే ఆసుపత్రిలో ఎవరూ లేరని.. దారుణానికి కారణమైన వైద్యుడి లైసెన్స్ రద్దు చేసినట్లు వెల్లడించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

పాక్ నుంచి డ్రోన్లు

- కూల్చివేసిన భారత్ సైన్యం

చండీగఢ్: పాకిస్థాన్ నుంచి రెండు డ్రోన్లు భారత భూభాగంలోకి ప్రవేశించగా భద్రతా సిబ్బంది వాటిని కూల్చివేశారు. పంజాబ్‌లోని అమృత్‌సర్ సెక్టార్‌లోకి ప్రవేశించిన ఒక డ్రోన్‌ను సరిహద్దు భద్రతా దళం (బిఎస్ఎఫ్) కూల్చివేసింది. ఆ డ్రోన్‌తో పాక్ వైపు నుంచి మాదక ద్రవ్యాలను భారత్ భూభాగంలోకి విడిచిపెట్టేందుకు ప్రయత్నించినట్లు భద్రతా బలగాలు తెలిపాయి. శుక్రవారం మధ్యాహ్నాం పాకిస్థాన్ వైపు నుంచి వస్తున్న ఈ డ్రోన్‌ను గమనించిన బిఎస్ఎఫ్ సిబ్బంది.. వెంటనే అప్రమత్తమై దానిపై కాల్పులు జరిపారు. దీంతో ఆ డ్రోన్ నుంచి ఏదో వస్తువు కిందపడిపోయినట్లు గుర్తించారు. వెంటనే ఆ ప్రాంతంలో తనిఖీలు చేపట్టగా.. ఓ బాటిల్‌లో హెరాయిన్‌గా భావిస్తున్న మాదక ద్రవ్యాలు లభ్యమైనట్లు తెలిపాయి.

దీనికి ముందు పంజాబ్ పోలీసులతో కలిసి బిఎస్ఎఫ్ సరిహద్దు కంచె వెంబడి ప్రాంతంలో తనిఖీలు నిర్వహించాయి. ఈ తనిఖీల్లో కూలిన డ్రోన్‌తోపాటు కూల్‌డ్రింక్ బాటిల్‌లో మాదక ద్రవ్యాలు లభ్యమైనట్లు బిఎస్ఎఫ్ ఒక ప్రకటనలో వెల్లడించింది. ఈ రెండు ఘటనల్లో కిలో హెరాయిన్ స్వాధీనం చేసుకున్నట్లు తెలిపింది. సరిహద్దు వెంబడి మాదక ద్రవ్యాల సరఫరాను ఎప్పటికప్పుడు కట్టడి చేస్తున్నామని బిఎస్ఎఫ్ పేర్కొంది.

పరిశీలన అవసరమే

- గోప్యత కంటే పారదర్శకతే ముఖ్యం
- ఈవీఎంల పనితీరుపై నిపుణుల మనోగతం



న్యూఢిల్లీ : ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలను (ఈవీఎంలు) తనిఖీ చేసేలా ఆదేశించాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌ను సుప్రీంకోర్టు ఇటీవల తోసిపుచ్చింది. ఈవీఎంల వనరుకు సంబంధించిన కోడ్‌ను వెల్లడిస్తే సంఘ విద్రోహ శక్తులు ఆ యంత్రాల భద్రతకు ముప్పు కలిగించే ప్రమాదం ఉన్నదని అంటూ సుప్రీంకోర్టు త్రిసభ్య ధర్మాసనం ఈ పిటిషన్‌ను విచారణకు అనుమతించలేదు. అయితే భద్రతను కారణంగా చూపి పిటిషన్‌ను విచారణకు స్వీకరించకపోవడం సబబు కాదని న్యాయ న్యూఢిల్లీకి చెందిన భద్రతా పరిశోధకుడు, సాంకేతిక నిపుణుడు కరణ్ సైనీ అభిప్రాయపడ్డారు.

వ్యవస్థ సరిగా పనిచేయకపోతే దానికి మరింత భద్రత కల్పించాల్సిన అవసరం ఉంది. ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత కంటే గోప్యతకే ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వడం సరి కాదు. ఈవీఎంల పనితీరును పరిశీలించడానికి ప్రస్తుతం అనుసరిస్తున్న విధానాన్ని పిటిషనర్ సునీల్ అహ్యా తప్పుపట్టారు. ఎన్నికల కమిషన్‌కు చెందిన సాంకేతిక మదింపు కమిటీ (టీఈసీ)కి మాత్రమే ఈవీఎంలను తనిఖీ చేసే అధికారం ఉంది. పిటిషన్‌ను విచారణకు స్వీకరించకపోవడానికి సుప్రీంకోర్టు రెండు కారణాలు చూపింది. మొదటిది...ఎన్నికల కమిషన్ తన విధి నిర్వహణకు అవసరమైన చర్యలు తీసుకోవడం లేదని చెప్పడానికి న్యాయస్థానానికి ఆధారాలేవీ చూపలేదు. రెండోది...కోడ్‌ను బహిర్గతం చేస్తే ఎన్నికల ప్రక్రియతో రాజీ పడినట్లు అవుతుంది. ఫలితంగా ఈవీఎంలలోని భద్రతా లోపాలు బయటపడి సంఘ విద్రోహ శక్తులు ప్రయోజనం పొందే ప్రమాదం ఉంటుంది. 'ఈవీఎంకు సంబంధించిన వనరు కోడ్‌ను పబ్లిక్ డొమైన్‌లో ఉంచితే దానిని ఎవరు హ్యాక్ చేస్తారో మీకు తెలుసు' అని న్యాయస్థానం వ్యాఖ్యానించింది. కోడ్‌ను బహిర్గతం చేస్తే సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉన్న మాట నిజమే అయినప్పటికీ ఎన్నికల ప్రక్రియ సమగ్రతను, విశ్వసనీయతను పరిరక్షించాల్సిన అవసరం కూడా ఉంది. ఈవీఎంల వనరు కోడ్‌ను ప్రచురిస్తే ప్రజాస్వామ్య వ్యవస్థపై ప్రజలలో నమ్మకం పెరుగుతుంది. ఈవీఎంల పనితీరును స్వతంత్ర నిపుణులు పరిశీలించే అవకాశం కలుగుతుంది.

ఈవీఎంల విషయంలో గోప్యతను పాటించడం వల్ల వాటిపై ఎంత వరకూ ఆధారపడవచ్చునన్న అనుమానాలు ప్రబలుతున్నాయి. ప్రజల తీర్పును తారుమారు చేసే అవకాశాలు ఉన్నాయన్న సందేహాలూ వ్యక్తమవుతున్నాయి. వీటిని నివృత్తి చేయాలంటే ఈవీఎంల అంతర్గత పనితీరును పరిశీలించేందుకు పారదర్శకమైన ప్రక్రియ అవసరమవుతుంది.

2010లోనే పరిశీలన

ఈవీఎంల పనితీరును గతంలోనే కొందరు నిపుణులు పరిశీలించారు. 2010లో భద్రతా పరిశోధకుడు హరి కె.ప్రసాద్ మరో ఇద్దరితో కలిసి రెండో తరం ఈవీఎంను పరిశీలించి, లోపాలను బయటపెట్టారు. అయితే ఈవీఎంను దొంగిలించి, ప్రదర్శించాడన్న ఆరోపణపై ప్రసాద్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. అప్పటి నుండీ ఆయన ఎన్నికల వ్యవస్థలో పారదర్శకత, భద్రత గురించి తరచూ మాట్లాడుతూనే ఉన్నారు. మూడో తరం ఈవీఎంలను సైతం హ్యాక్ చేయవచ్చునని ఆయన 2019లో ప్రకటించారు. అమెరికా వంటి దేశాలలో ఈవీఎంల భద్రతా తనిఖీలకు హ్యాకర్లను అనుమతిస్తారు. ప్రపంచంలో హ్యాకర్లు, భద్రతా సిబ్బందితో కూడిన అతి పెద్ద సంస్థ డెఫ్‌కాన్ ప్రతి సంవత్సరం నెవాడాలోని లాస్ వేగస్‌లో సామావేశాన్ని ఏర్పాటు చేస్తోంది. దీనిని 'ఓటింగ్ గ్రామం'గా పిలుస్తారు. ఈవీఎంలలో భద్రతా వైఫల్యాలను బయటపెట్టాల్సిందిగా ఆహుతులను కోరతారు.

ఈ ప్రయత్నాలు అనేక సందర్భాలలో విజయవంతం అయ్యాయి కూడా. 2018లో 11 సంవత్సరాల బాలుడు ఎమరెట్ బ్రేవర్ ఓ నమూనా ఈవీఎంను హ్యాక్ చేశాడు. కీలక సమాచారాన్ని కాపాడుతూనే ఈవీఎంలను తెరిచి, భద్రతాపరమైన అంశాలను పరిశీలించవచ్చునని అమెరికా చెబుతోంది.

ఇదిలావుంటే వలసవాదులు ఓటు హక్కు వినియోగించుకునేందుకు వీలుగా రిమోట్ ఓటింగ్ యంత్రాలను (ఆర్‌వీఎంలు) ప్రవేశపెట్టాలని ఎన్నికల కమిషన్ భావిస్తోంది. దీనిని అనేక పార్టీలు వ్యతిరేకించాయి. వలసవాదులకు ఇది ప్రయోజనకరమే అయినప్పటికీ ఈ విధానం వల్ల అనేక సమస్యలు ఉత్పన్నమవుతాయని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

'ఇండియా'లోనే కొనసాగుతాం

- పొత్తు ధర్మానికి కట్టుబడి ఉంటాం
- ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్

న్యూఢిల్లీ : ఇండియా కూటమి విషయంలో పూర్తి నిబద్ధతతో ఉన్నామనీ, పొత్తుకు ధర్మానికి కట్టుబడి ఉన్నామని ఆమ్ ఆద్మీ పార్టీ చీఫ్, ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ స్పష్టం చేశారు. ఇటీవల పంజాబ్‌లో కాంగ్రెస్ ఎమ్మెల్యే సుఖ్‌పాల్ సింగ్ ఖైరా డ్రగ్స్ కేసులో అరెస్టు కావడంతో కాంగ్రెస్, ఆప్ మధ్య విభేదాలు ఏర్పాడ్డాయి. ఈ క్రమంలో శుక్రవారం నాడిక్కడ ఢిల్లీ సచివాలయంలోని మీడియా సెంటర్‌లో విలేకరుల సమావేశంలో కేజ్రీవాల్ మాట్లాడారు. 'ఇండియా' కూటమితో పొత్తు విషయంలో స్పష్టత ఇచ్చారు. 'ఇండియా కుటమికి పూర్తిగా కట్టుబడి ఉన్నాం. ఎట్టి పరిస్థితుల్లోనూ కూటమికి దూరంగా ఉండేది లేదు. పంజాబ్ పోలీసులు కొందరు కాంగ్రెస్ నేతలను అరెస్టు చేసిన విషయం నా దృష్టికి వచ్చింది. అందుకు సంబంధించిన వివరాలు నా దగ్గర లేవు. పంజాబ్ పోలీసులే చెప్పాలి. వారినే మీరు అడగండి. మాదకద్రవ్యాలపై భగవంత్ సింగ్ మాన్ ప్రభుత్వం యుద్ధం ప్రకటించింది. వ్యక్తిగత కేసులు లేదా వ్యక్తుల గురించి నేను మాట్లాడదలచుకోలేదు. కానీ మాదక ద్రవ్యాల బెడదను నివారించేందుకు మాత్రం మేం కట్టుబడి ఉన్నాం. డ్రగ్స్‌కు వ్యతిరేకంగా యుద్ధం ప్రకటించాం. ఇందుకు పాల్పడే వ్యక్తులు ఎంతటి పెద్దవాళ్లయినా విడిచిపెట్టే ప్రసక్తి లేదు' అని కేజ్రీవాల్ తెలిపారు.

పంజాబ్ పోలీసులు 2015లో నార్కోటిక్ డ్రగ్స్ అండ్ సైకోట్రోపిక్ సబ్‌స్టాన్సెస్ (ఎన్‌డీపీఎస్) చట్టం కింద నమోదు చేసిన కేసుకు సంబంధించి ఖైరాను చండీగఢ్‌లోని ఆయన నివాసంలో శుక్రవారం ఉదయం అరెస్టు చేశారు. ఈ అరెస్టును రాజకీయ ప్రతీకార చర్యగా కాంగ్రెస్ పంజాబ్ నాయకులు ఆరోపించారు. భగవంత్ సింగ్ మాన్ ప్రభుత్వంపై విమర్శలుచేశారు. ఇది రాజకీయ ప్రతీకార చర్యేనని పంజాబ్ కాంగ్రెస్ అధ్యక్షుడు అమరీంద్ సింగ్ రాజా వారింగ్ ఆరోపించారు. కాగా, కాంగ్రెస్ విమర్శలను పంజాబ్ ఆప్ సీనియర్ ప్రతినిధి జగ్తార్ సింగ్ ద్యాల్‌పుర తోసిపుచ్చారు. డ్రగ్స్ స్మగ్లర్లపై ఎలాంటి రాజీలేని వైఖరిని భగవత్ సింగ్ మాన్ ప్రభుత్వం అనుసరిస్తోందని, కాంగ్రెస్ నేతపై తగిన సాక్ష్యాలు ఉన్నాయని చెప్పారు.

బంద్ సందర్భంగా నిర్మానుష్యంగా మారిన బెంగళూరు

కర్ణాటక బంద్ ప్రశాంతం

బెంగళూరు: కావేరీ జలాలను తమిళనాడుకు విడుదల చేయడాన్ని వ్యతిరేకిస్తూ కర్ణాటకలో శుక్రవారం జరిగిన బంద్ ప్రశాంతంగా ముగిసింది. కన్నడ, రైతు, సినిమాలకు చెందిన సుమారు 100 సంఘాలు పిలుపు మేరకు ఈ రాష్ట్ర బంద్ జరిగింది. ఈ బంద్‌కు మద్దతుగా హోటళ్లు, విద్యా, వ్యాపార సంస్థలు మూతబడ్డాయి. ట్యాక్సీలు, ఆటోలు కూడా ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. యాప్ ఆధారిత ట్యాక్సీ సేవలు కూడా పనిచేయట్లేదు. దీంతో కర్ణాటక ప్రజల సాధారణ జీవనం స్థంభించింది. ఈ బంద్ సందర్భంగా బెంగళూరులోని చాంబర్ ఆఫ్ కామర్స్ భవనం ముందు జరిగిన కార్యక్రమంలో కర్ణాటకకు చెందిన ప్రముఖ సినీ నటులు పాల్గొన్నారు. రాష్ట్రానికి జరుగుతున్న అన్యాయాన్ని ఖండించారు. కర్ణాటక రక్షణ వేదికె, జయ కర్ణాటక సంఘం, హసిరుసేన, చెరకు సాగుదారుల సంఘం, ట్యాక్సీ- ఆటోరిక్షా సంఘాలు, కర్ణాటక చలనచిత్ర వాణిజ్య మండలి, సినిమా కళాకారుల సంఘం తదితర వందకు పైగా సంస్థలు ఈ బంద్‌కు పిలుపునిచ్చాయి. ఉదయం ఆరు గంటల నుంచే బంద్ మొదలైంది. బస్సుల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది.

బంద్ దృష్ట్యా శుక్రవారం అర్ధరాత్రి వరకు రాష్ట్రవ్యాప్తంగా 144 సెక్షన్ విధించారు. అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పలు చోట్ల సీఆర్‌పీఎఫ్ బలగాలను మోహరించారు. ప్రభుత్వ కార్యాలయాలు, కేఆర్‌ఎస్ ఆనకట్ట, పర్యాటక, చారిత్రక కట్టడాల వద్ద ప్రభుత్వం భద్రతను పెంచింది.

అటు తమిళనాడు సరిహద్దు ప్రాంతాల్లో భద్రతను కట్టుదిట్టం చేశారు. బంద్ ప్రభావం విమాన రాకపోకలపైనా పడింది. బెంగళూరు విమానాశ్రయంలో శుక్రవారం 44 విమాన సర్వీసులు రద్దయ్యాయి. బంద్ నేపథ్యంలో చాలా మంది ప్రయాణికులు తమ టికెట్లను క్యాన్సిల్ చేసుకోవడంతో ఈ విమాన సర్వీసులను రద్దు చేసినట్లు తెలుస్తోంది.

'మధ్యప్రదేశ్ బాలిక'ను గుర్తించిన తండ్రి

భోపాల్: మధ్యప్రదేశ్‌లో ఉజ్జయిని సమీపంలో మైనర్ బాలికపై అత్యాచార ఘటన దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. సహాయం కోసం ఈ బాలిక వీధుల్లో నడుచుకుంటూ వెళుతున్న వీడియోలు అందరిన్నీ విషాదానికి గురి చేస్తున్నాయి. అయితే ఈ వీడియోల ద్వారానే బాలికను తండ్రి గుర్తించారు. జాతీయ మీడియా సంస్థతో మాట్లాడుతూ ఈ విషయాన్ని వెల్లడించారు. ఉజ్జయిని వీధుల్లో బాలిక నడుస్తున్న వీడియోను తన బంధువు చూపించిన తర్వాతే తనకు ఈ విషయం తెలిసిందని వాపోయారు. బాలికను తండ్రి గుర్తించడంతో పలు విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఆమె పాఠశాలకు వెళ్లేందుకు ఇంటినుంచి బయటకువెళ్లిన సమయంలో ఈ దారుణం చోటుచేసుకుందని తాజాగా బయటకు వచ్చింది. బాధితురాలి తండ్రి ఇచ్చిన సమాచారం ప్రకారం వీరిది సత్నా జిల్లా. ఆమె ఎప్పటిలాగే ఈ నెల 24న కూడా నడుచుకుంటూ పాఠశాలకు వెళ్లిందని, ఆ రోజునే ఆమె కనిపించకుండా పోయిందని ఆమె తండ్రి వెల్లడించారు.

కాగా, స్థానికులు ఆమెను ఆసుపత్రికి తరలించడానికి బదులు, డబ్బు సాయం చేశారని పోలీసు అధికారి ఒకరు వెల్లడించడం కలచివేస్తోంది.

మేనకా గాంధీకి ఇస్కాన్ పరువు నష్టం నోటీసులు

న్యూఢిల్లీ : తమపై చేసిన ఆరోపణలకు గాను బిజెపి ఎంపి మేనకా గాంధీకి ఇస్కాన్ సంస్థ రూ.100 కోట్ల పరువు నష్టం నోటీసులు పంపించింది.గోశాలలోని గోవులను ఇస్కాన్ కబేళాలకు విక్రయిస్తోందని మేనకా గాంధీ చేసిన ఆరోపణలు తీవ్ర దుమారం రేపాయి. ఈ ఆరోపణలను ఇస్కాన్ ఇప్పటికే ఖండించింది. మేనకాగాంధీ ఆరోపణలపై కోల్‌కతాలోని ఇస్కాన్ వైస్ ప్రెసిడెంట్ రాధారామన్ దాస్ మాట్లాడుతూ..'మేనకా గాంధీ చేసిన ఆరోపణలు ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఇస్కాన్ భక్తులు, మద్దతుదారులు, శ్రేయాభిలాషుల మనసును నొప్పించాయి. ఇస్కాన్‌కు వ్యతిరేకంగా తప్పుడు ప్రచారం చేస్తున్న ఎవరినీ వదిలి పెట్టం. న్యాయం కోసం పోరాడతాం. మేనకాగాంధీకి ఈ రోజు రూ.వంద కోట్ల పరువు నష్టం నోటీసు పంపాం. ఆమె ఎటువంటి ఆధారాలు లేకుండా మా సంస్థపై ఆరోపణలు చేశారని' అన్నారు.

'ఇస్కాన్ గోవులను గోశాలల నుంచి కబేళాలకు విక్రయిస్తోంది. దేశంలోనే ఇది అతి పెద్ద మోసం. ప్రభుత్వం నుంచి భారీగా భూములను సేకరించిన ఇస్కాన్ గోశాలలను ఏర్పాటు చేసింది. భారీ ప్రయోజనాలను పొందిన ఆ సంస్థ చివరకు గోవులను వధకు తరలిస్తోంది. ఇటువంటి పని ఎవరూ చేయరు' అని మేనకా గాంధీ పేర్కొంటున్న వీడియో ఒకటి వైరల్‌గా మారిన విషయం తెలిసిందే.

ఈ ఆరోపణలను ఇస్కాన్ తీవ్రంగా ఖండించింది. ప్రపంచంలోని చాలా దేశాల్లో తాము గోవులను రక్షిస్తున్నామని, గో మాంసం విక్రయించే దేశాల్లోనూ వాటికి రక్షణ కల్పిస్తున్నామని పేర్కొంది. 'భారత్‌లో 60 గోశాలలను నిర్వహిస్తున్నాం. వందల ఆవులు, ఎద్దులను రక్షిస్తున్నాం. శ్రద్ధగా వాటి పోషణ చూస్తున్నాం. ప్రజలు వదిలేసిన, గాయపడిన గోవులు కబేళాలకు తరలకుండా తీసుకొచ్చి సపర్యలు చేస్తున్నాం' అని ఇస్కాన్ ఒక ప్రకటన విడుదల చేసింది.

సముద్రంపై పరుగులు తీసిన తొలి బుల్లెట్ రైలు

- చైనాలో మరో అద్భుత ఆవిష్కరణ

బీజింగ్ : సముద్రంపై గంటకు 350 కిలోమీటర్ల వేగంతో ప్రయాణించగల తొలి హై స్పీడ్ రైల్వే మార్గాన్ని చైనా ప్రారంభించింది. ఫుజియాన్ ప్రావిన్స్‌లో రెండు ప్రధాన నగరాలు ఫుజౌ- జియామెన్ మధ్య కనెక్టివిటీని మెరుగుపరిచే ప్రయత్నంలో భాగంగా చైనా ఈ లైన్‌ను ప్రారంభించింది. ఈ మార్గంతో రెండు నగరాల మధ్య ప్రయాణ సమయం సుమారు గంట సమయం తగ్గనుంది. మొత్తంగా 277 కిలో మీటర్ల పొడవైన ఈ మార్గం ఫుజౌలో ప్రారంభమై జియామెన్ మీదుగా వెళ్లి జాంగ్‌జౌలో ముగుస్తుంది. ఇంటెలిజెండ్ రోబోట్‌లు, పర్యావరణ అనుకూల పదార్థాలతో ఈ క్రాస్-సి బ్రిడ్జ్‌ను నిర్మించారు.

భారత్‌తో సన్నిహిత సంబంధాలకు కట్టుబడి ఉన్నాం : కెనడా ప్రధాని

మాంట్రియల్: భారత్‌తో సన్నిహిత సంబంధాలకు కట్టుబడి ఉన్నామని కెనడా ప్రధానమంత్రి జస్టిస్ ట్రూడో తెలిపారు. ఖలిస్తానీ నాయకుడు హర్దీప్ సింగ్ నిజ్జర్ హత్య వ్యవహారంలో ఇటీవల భారత్‌పై తీవ్ర ఆరోపణలు చేసిన జస్టిన్ ట్రూడో..తాజాగా ఈ విధంగా వ్యాఖ్యలు చేయడం విశేషం. భారత్‌తో సత్సంబంధాల విషయంలో కెనడా కట్టుబడి ఉందని ఈ విషయంలో వెనక్కి తగ్గబోమని చెప్పారు.

గురువారం మాంట్రియల్‌లో నిర్వహించిన ఒక సమావేశంలో ట్రూడో మాట్లాడుతూ "గ్లోబల్ స్థాయిలో భారత్‌కు పెరుగుతున్న ప్రాధాన్యత చూస్తున్నాం. ఇలాంటి సమయంలో కెనడా, దాని మిత్రపక్షాలు భారత్‌తో సంబంధాలు మరింత మెరుగుపర్చుకోవాలనే తీవ్రంగా ప్రయత్నిస్తాయి" అని అన్నారు. గత ఏడాది భారత్‌కు ఇండో-పసిఫిక్ వ్యూహాన్ని అందించాం. తమ దేశం ఇప్పటికీ భారత్‌తో సన్నిహిత సంబంధాలను ఏర్పర్చుకోవడానికి కట్టుబడి ఉంది అని తెలిపారు.

అయితే ఈ సమావేశంలో ఆయన కాసేపటికి మళ్లీ పాతపాటే పాడారు. నిజ్జర్ హత్యోదంతాన్ని మళ్లీ హైలైట్ చేశారు. అలాగే నిజ్జర్ హత్యపై అమెరికన్లు తమతోనే ఉన్నారని ప్రకటించారు. నిజ్జర్ హత్యను ప్రజాస్వామ్య దేశాలు సీరియస్‌గా తీసుకోవాలని ట్రూడో పిలుపు ఇచ్చారు.

"కెనడా, దాని మిత్రదేశాలు భారత్‌తో కలిసి నిర్మాణాత్మకంగా పనిచేయాల్సిన అవసరం ఉంది. కానీ, అదే సమయంలో చట్టాలను అనుసరించే దేశంగా.. నిజ్జర్ హత్య విషయంలో మాతో కలిసి భారత్ పనిచేసి వాస్తవాలను వెలికితీయాలి. కెనడియన్‌కు మా గడ్డపై హత్య చేయడంలో భారత ఏజెంట్ల పాత్ర నిర్ధారించే విషయంలో అమెరికా మాతోనే ఉంది" అని పేర్కొన్నారు.

పాక్‌లో పేలుళ్లు

- 55 మంది మృతి

కెట్టా ఆసుపత్రిలో చికిత్సపొందుతున్న క్షతగాత్రులు

కరాచీ: పాకిస్తాన్‌లో శుక్రవారం సంభవించిన రెండు ఆత్మహుతి బాంబు పేలుళ్లలో 55 మంది మరణించారు. 70 మంది గాయపడ్డారు. బలూచిస్థాన్ ప్రావిన్స్ ఒక మసీదులో శక్తిమంతమైన బాంబు పేలుడు సంభవించింది. మృతుల్లో ఓ పోలీసు ఉన్నతాధికారి కూడా ఉన్నారు. ఈ ఘటన ఆత్మాహుతి దాడిగా అధికారులు అనుమానిస్తున్నారు. మిలాద్ ఉన్ నబీని పురస్కరించుకుని బలూచిస్థాన్‌లోని మస్తుంగ్ జిల్లాలోని మసీదు వద్ద శుక్రవారం మధ్యాహ్నం ర్యాలీ నిర్వహించారు. ఇందులో పెద్ద ఎత్తున స్థానికులు పాల్గొని ప్రార్థనలు చేశారు. ఆ సమయంలో ఒక్కసారిగా పేలుడు సంభవించింది. ఈ ఘటనలో 52 మంది మృతి చెందగా, మరో 50 మందికి పైగా గాయపడినట్లు పాక్ మీడియా వెల్లడించింది. క్షతగాత్రుల్లో కొంతమంది పరిస్థితి విషమంగా ఉంది. మరణాల సంఖ్య పెరిగే అవకాశం ఉందని తెలుస్తుంది. ఈ ర్యాలీ పర్యవేక్షణ విధుల్లో ఉన్న డిఎస్‌పి నవాజ్ గాష్కోరి కూడా ఈ ఘటనలో ప్రాణాలు కోల్పోయినట్లు పోలీసులు వెల్లడించారు. డిఎస్‌పి కారు వద్దే పేలుడు సంభవించినట్లు తెలిపారు. ఆత్మాహుతి దాడిగా ప్రాథమికంగా నిర్ధారించినట్లు పేర్కొన్నారు. సూసైడ్ బాంబర్ డిఎస్‌పి కారు పక్కనే నిలబడి తనను తాను పేల్చేసుకున్నట్లు పోలీసులు వెల్లడించారు. శుక్రవారం ఖైబర్ పఖ్తుంఖ్వా రాష్ట్రంలోని హంగు నగరంలోని ఒక మసీదులోనూ పేలుడు సంభవించింది. ఈ పేలుడులో ముగ్గురు మరణించగా, ఐదుగురు తీవ్రంగా గాయపడ్డారు.

అణచివేస్తున్నారు

- ఎఫ్ఏటీఎఫ్ సిఫార్సులను దుర్వినియోగం చేస్తున్నారు
- మోడీ ప్రభుత్వంపై అమ్నెస్టీ ఆగ్రహం

న్యూఢిల్లీ : కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం పౌర సమాజ బృందాలను, కార్యకర్తలను అణచివేస్తోందని అమ్నెస్టీ ఇంటర్నేషనల్ విమర్శించింది. ఇందుకోసం ఫైనాన్షియల్ యాక్షన్ టాస్క్‌ఫోర్స్ (ఎఫ్ఏటీఎఫ్) చేసిన సిఫార్సులను దుర్వినియోగం చేస్తోందని ఆగ్రహం వ్యక్తంచేసింది. ఎఫ్ఏటీఎఫ్ సిఫార్సులను ఆధారంగా చేసుకొని క్రూరమైన చట్టాలను అమలు చేసేందుకు అధికారులు పూనుకుంటున్నారని, ప్రభుత్వేతర స్వచ్ఛంద సంస్థల కార్యకలాపాలను అడ్డుకుంటూ వాటిపై ఉగ్రవాద సంబంధమైన ఆరోపణలు మోపుతున్నారని తెలిపింది.

'ఉగ్రవాదంపై పోరాటం సాగించే పేరుతో మోడీ ప్రభుత్వం ఎఫ్ఏటీఎఫ్ సిఫార్సులను వాడుకుంటోంది. ఆర్థిక, ఉగ్రవాద నిరోధక చట్టాలను దుర్వినియోగం చేస్తూ విమర్శకుల నోళ్లు మూయించే ప్రయత్నం చేస్తోంది. తన సిఫార్సుల దుర్వినియోగంపై ప్రభుత్వాధికారులను ఎఫ్ఏటీఎఫ్ బాధ్యులను చేయాలి' అని అమ్నెస్టీ ఇంటర్నేషనల్ బోర్డు అధ్యక్షుడు ఆకార్ పటేల్ పత్రికా ప్రకటనలో కోరారు. చట్టాలను దుర్వినియోగం చేయడం ద్వారా ఎఫ్ఏటీఎఫ్ ప్రమాణాలకు, అంతర్జాతీయ మానవ హక్కుల చట్టానికి అనుగుణంగా వ్యవహరించడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. ఎఫ్ఏటీఎఫ్ 37 సభ్య దేశాలతో ఏర్పడిన అంతర్ ప్రభుత్వ సంస్థ. అంతర్జాతీయ మనీ లాండరింగ్, ఉగ్రవాదులకు ఆర్థిక సాయం వంటి అంశాలపై సభ్య దేశాలకు సిఫార్సులు చేస్తుంది. మన దేశం 2010 నుండీ ఈ సంస్థలో సభ్యురాలిగా ఉంటోంది. అట్టడుగు వర్గాల ప్రజలు, మైనారిటీలు, వాతావరణ మార్పులు వంటి వాటిపై పనిచేస్తున్న 16 స్వచ్ఛంద సంస్థలలో 11 సంస్థల లైసెన్సులను ప్రభుత్వం ఏకపక్షంగా రద్దు చేసింది. విదేశీ నిధులు పొందాలంటే స్వచ్ఛంద సంస్థలకు ఈ లైసెన్సు తప్పనిసరి. గత దశాబ్ద కాలంలో దేశంలోని 20,600 ఎన్‌జీఓల లైసెన్సులు రద్దు చేశారు. 2022 నుండే ఆరు వేల సంస్థల లైసెన్సులు రద్దయ్యాయి. లైసెన్సుల రద్దుకు అధికారులు కుంటిసాకులు చెబుతున్నారు. ప్రభుత్వ సంస్థల ప్రతిష్టను దిగజారుస్తున్నాయని, ప్రజలు లేదా దేశ ప్రయోజనాలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నాయని ఆరోపణలు చేస్తున్నారు. ప్రభుత్వ నిర్బంధాల కారణంగా అనేక ఎన్‌జీఓలు తమ సిబ్బంది సంఖ్యను 50-80% మేర తగ్గించుకుంటున్నాయని అమ్నెస్టీ తెలిపింది. 'మా కార్యకలాపాలన్నీ దాదాపుగా నిలిచిపోయాయి. మాకు వ్యతిరేకంగా పెట్టిన కేసుల విషయంలో న్యాయస్థానాలలో పోరాడడానికే పరిమితమయ్యాము' అని ఓ ఎన్‌జీఓ నిర్వాహకుడు చెప్పారు.

ఉపా, పీఎంఎల్‌ఏ, ఎఫ్‌సీఆర్‌ఏ చట్టాలను రద్దు చేయాలని లేదా వాటిని అంతర్జాతీయ మానవ హక్కుల ప్రమాణాలకు అనుగుణంగా సవరించాలని అమ్నెస్టీ సిఫార్సు చేసింది. భీమా కోరెగావ్ కేసులో ముస్లిం విద్యార్థి ఉమర్ ఖలీద్, కాశ్మీర్‌కు చెందిన మానవ హక్కుల కార్యకర్త ఖుర్రమ్ పర్వేజ్, పాత్రికేయుడు ఇర్ఫాన్ మెహ్రాజ్, మరో 16 మంది 2018 నుంచి ఎలాంటి విచారణ లేకుండా జైలులో మగ్గుతున్నారని, ఉగ్రవాదులకు ఆర్థిక సాయం చేశారంటూ వారిపై ఆరోపణలు మోపారని తెలిపింది. అమ్నెస్టీ ఇంటర్నేషనల్‌ను లక్ష్యంగా చేసుకునేందుకు మోడీ ప్రభుత్వం పీఎంఎల్‌ఏను ఉపయోగించింది. దీంతో ఆ సంస్థ భారత్‌లో 2020 సెప్టెంబర్ నుంచి కార్యకలాపాలను నిలిపివేసింది. ఇలాంటి చర్యల వెనుక ఉన్నది రాజకీయ ఉద్దేశాలేనని, అంతర్జాతీయ సంస్థల పట్ల వ్యతిరేక వాతావరణాన్ని సృష్టించేందుకే ఇలా చేస్తున్నారని పటేల్ చెప్పారు.

మరోసారి అణువ్యర్థాలు విడుదల : జపాన్

టోక్యో : వచ్చే వారంలో రెండోవిడత అణు జలాలను పసిఫిక్ మహా సముద్రంలోకి విడుదల చేస్తామని జపాన్ ప్రకటించింది. ఆగస్టులో కొన్ని టన్నుల వ్యర్థాలను జపాన్ సముద్రంలోకి విడిచిపెట్టిన సంగతి తెలిసిందే. దీనిపై చైనాతో సహా అనేక దేశాలకు ఆగ్రహం వ్యక్తం చేశాయి. 2011లో జపాన్‌లో సునామీ సంభవించిన సమయంలో ఫుకుషిమా న్యూక్లియర్ ప్లాంట్‌లో అణు వ్యర్థాలను నిల్వచేసే రియాక్టర్ మరమ్మతులకు గురైంది. అప్పటి నుంచి వ్యర్థ జలాలను ట్యాంకుల్లో భద్రపరుస్తున్నారు. ప్రస్తుతం అవన్నీ నిండిపోవడం శుద్ధి చేసి ఆ జలాలను పసిఫిక్ సముద్రంలో కలిపేస్తున్నారు. ఆగస్టులో జపాన్ తొలి విడత కింద కొంత నీటిని పసిఫిక్ సముద్రంలోకి పంపించింది. 'తొలి విడతపై తనిఖీలు పూర్తయ్యాయి. అక్టోబరు 5న రెండో విడత అణు జలాల విడుదల ప్రారంభమవుతుందని' టోక్యో ఎలక్ట్రిక్ పవర్ కంపెనీ (టెప్కో) తాజాగా తెలిపింది.

జపాన్ నిర్ణయంపై అనేక దేశాలు దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నాయి. జపాన్ సీ ఫుడ్‌పై నిషేధం విధించాయి. రష్యా వంటి దేశం కూడా ఈ నిషేధం అంశాన్ని పరిశీలిస్తోంది.

ఫుకుషిమా న్యూక్లియర్ ప్లాంట్‌లో మొత్తం 1.34 మిలియన్ టన్నుల వ్యర్థ జలాలున్నాయి. వీటితో 500 ఒలింపిక్ స్విమ్మింగ్ పూల్స్ నింపేయచ్చు. వీటిలో ఇప్పటిదాకా 7,800 టన్నుల నీరు మాత్రమే సముద్రంలో కలిసింది. దశల వారీగా ఈ ప్రక్రియ పూర్తి కావడానికి కొన్ని దశాబ్దాలు పడుతుంది. ఆ తరువాత శిథిలమైన రియాక్టర్ నుంచి అత్యంత ప్రమాదకర రేడియోధార్మిక ఇంధనం, ఇతర వ్యర్థాలను తొలగిస్తే ప్లాంటులో మరింత స్థలం అందుబాటులోకి వస్తుందని జపాన్ భావిస్తోంది. రేడియో ధార్మిక పదార్థాలను వడపోసిన తరువాతే నీటిని సముద్రంలోకి వదిలిపెడుతున్నామని టెప్కో చెబుతోంది. ఆ నీటిలో ట్రీటియం సురక్షిత స్థాయిలో ఉందని, దానికి యూఎన్ అటామిక్ ఏజెన్సీ సైతం మద్దతిచ్చిందని ఆ సంస్థ చెబుతోంది. అయితే పసిఫిక్ మహా సముద్రాన్ని జపాన్ ఒక మురుగు కాలువలా వినియోగిస్తోందని కొన్ని దేశాలు మండిపడుతున్నాయి.

మీకోసం

మెత్తబడిన టమాటాలను ఉప్పు వేసిన నీటిలో రాత్రంతా ఉంచితే అవి గట్టిపడతాయి.

జీవన సౌరభం

చేసిన దానిని చెప్పడం తేలిక. చెప్పిన దానిని చేయడం చాలా కష్టం.

పోకిరి చిలుకలు



ఒక అడవిలో పక్కపక్కన రెండు చెట్లు ఉన్నాయి. ఒక చెట్టు మీద కాకులు, మరొక చెట్టు మీద చిలుకలు నివసిస్తున్నాయి. అవి రోజూ ఆహారానికి వెళ్లి తిరిగి రాత్రికి తమ గూటికి చేరుకునేవి.

ఒకరోజు నాలుగు కుర్ర రామచిలుకలు కాకులు నివసించే చెట్టు దగ్గరకు షికారుకు వచ్చాయి. వాటిని చూసిన కాకులు వాటితో పిచ్చాపాటి మాట్లాడుతూ 'మీరెప్పుడూ ఈ చెట్ల మధ్యనే తిరుగుతూ, దొరికిన పండ్లను తింటూ కాలం వెళ్ళబుచ్చుతున్నారు. మేమైతే పట్నాల్లోకి వెళతాం. అక్కడ బజారులో రకరకాల పండ్లు, తినుబండారాలు అమ్ముతారు. అవన్నీ మేం తింటాం. ఎంత రుచిగా ఉంటాయో.. మీరు కూడా మాతో రావచ్చు కదా!' అన్నాయి.

'అమ్మో మేము రాము. మా చిలుక జాతికి తెలిస్తే కోప్పడతాయి' అన్నది ఒక చిలుక. 'ఏం ఫర్వాలేదులే మనం వెళ్దాం' అన్నాయి మిగతా చిలుకలు. ఆ రోజు నుంచి ఈ నాలుగు చిలుకలు కాకులతో వెళ్లడం ప్రారంభించాయి.

ఈ విషయం మిగతా చిలుకలకు తెలిసి మందలించాయి. అయినా వాటి మాట పట్టించుకోకుండా చిలుకలు నగరానికి వెళ్తున్నాయి. కాకులతో పాటు తిరుగుతున్నాయి.

ఒక రోజు ఒక రైతు తను పండించిన పండ్లు అమ్మేందుకు పట్నం బయల్దేరాడు. అతని పండ్ల గంప జారిపడిపోయింది. అది చూసి కాకులు గుంపులు గుంపులుగా వాలి పండ్లను తినడం ఆరంభించాయి. చిలుకలు కూడా వాటితో పాటే పండ్ల దగ్గరకు వెళ్లాయి. అయితే తమతో పోటీగా వచ్చిన ఈ చిలుకలను చూసిన ఇతర కాకులు వాటిని బాగా పొడిచాయి. చిలుకలకు గాయాలయ్యాయి. అదేమీ పట్టించుకోకుండా కాకులన్నీ వెళ్లిపోయాయి.

అప్పుడే అడవిలో ఉండే ఒక చిలుక అటుగా వెళుతూ వీటిని చూసి తన బంధువులందరికీ చెప్పి తీసుకువచ్చింది. ఆ చిలుకలను ఇంటికి తీసుకువచ్చి, సపర్యలు చేసి గాయాలు మానిపించాయి. అప్పటినుంచి ఇతరుల మాటలు నమ్మి ప్రాణాల మీదకు తెచ్చుకోకూడదని చిలుకలు నిశ్చయించుకున్నాయి.

- ద్వారపురెడ్డి జయరాం నాయుడు,
94415 19570

గో .. గో ...

పిల్లలూ, ఇక్కడ కొన్ని తెలుగుపదాలు ఇచ్చాం. అవన్నీ ఒకే అక్షరంతో మొదలవుతాయి. ఉదాహరణకు ఒకటి ఇచ్చాం. మిగతావి మీరు రాయండి.

ఆవు	గోవు
ఓ నది	గో
మొర	గో
నఖం	గో
ఓ రాష్ట్రం	గో
కుడ్యము	గో

నేను గీసిన బొమ్మ

ఆర్.రేవణ్ కుమార్,
5వ తరగతి,
దిగువ సాంబయ్య పాలెం,
తొట్టంబేడు మండలం, తిరుపతి జిల్లా.

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

చోద్యం చూడకండి .. స్పందించండి ...

సాటి మనిషికి ఆపద వస్తే సాయం చేసే చేతులు ఎన్ని ఉన్నా.. దాడులు జరుగుతున్నప్పుడు మాత్రం ఆపటానికి ఎందుకు ముందుకు రావటం లేదు? అన్యాయం జరిగిందని, అత్యాచారం ఘోరమని ఆవేదన చెందే జనం – ఆ సంఘటన కళ్ల ముందు జరిగితే మాత్రం ఎందుకు స్పందించటం లేదు. ముఖ్యంగా పట్టణాల్లో, నగరాల్లో ఈ పరిస్థితి ఎందుకు కనిపిస్తోంది? వేగంగా సాగిపోయే జీవనం, సమయం మధ్య, వస్తువుల మధ్య, యంత్రాల మధ్య హడివిడిగా పరుగులు తీసే జీవనం ... మానవ సహజ ప్రవృత్తిని, మానవీయ స్పందనని ఎందుకు కోల్పోతోంది? ఆలోచించాల్సిన విషయం ఇది.

మనిషిలో మానవత్వం మంటగలిసిందా! లేదని, కాదని ఎన్నో ఉదాహరణలు మన కళ్ల ముందే ఉన్నాయి. మొన్న బాలాసోర్ రైలు ప్రమాదంలో అధికార యంత్రాంగం కంటే ముందే స్థానికులే కదలి ఆపన్నులను ఆదుకున్నారు. రోడ్డు మీద ప్రమాదాలు జరిగితే ఫొటోలు తీసేవారు కనిపిస్తున్నా, ఎవరో ఒకరు వారికి సాయం చేసేందుకు ముందుకు వస్తారు. జల ప్రవాహాల్లో కొట్టుకుపోతున్నా, వరదల్లో చిక్కుకున్నా, ఎక్కడ ప్రమాదం జరిగినా బాధితులకు అండగా ఎంతోమంది కదిలివస్తారు. అయితే అవి ప్రమాదాలు.. అదే అల్లర్లు, లూటీలు, హత్యలు, అత్యాచారాలు కళ్ల ముందు జరుగుతున్నప్పుడు మాత్రం బాధితులకు అండగా నిలబడిన సంఘటనలు సినిమాల్లో తప్ప నిజ జీవితంలో తక్కువ.

ఇటీవల మధ్యప్రదేశ్‌లో ఆధ్యాత్మిక ప్రాంతంగా పేరుగాంచిన ఉజ్జయిని నగరంలో అత్యాచారానికి గురైన 12 ఏళ్ల బాలిక కాళ్ల వెంట రక్తం కారుతూ అత్యంత దీనస్థితిలో రోడ్డు వెంట నడుస్తూ, 'నేను ఆపదలో ఉన్నాను. నా వెంట ఎవరో వస్తున్నారు. రక్షించండి' అని ఇంటింటికీ తిరిగి అర్థించింది. ఒంటిమీద సరైన ఆచ్ఛాదన లేని ఆ బాలిక గౌరవాన్ని కాపాడే ఒక్కటంటే ఒక్క గుడ్డ పీలిక కూడా ఇవ్వలేదు ఎవరూ. ఆ పాప భాష అర్థం కాకపోయినా ముఖంలోని బాధ అయితే అర్థమవుతుంది కదా! తన స్థితిని చూస్తే, ఆపదలో ఉన్నదని కచ్చితంగా అర్థమవుతుంది కదా! జనం కళ్లతో చూశారు కానీ, మనసుతో ఆలోచించలేదు! భయంభయంగా



తడబడుతూ అర్థిస్తూ నడుస్తున్న ఆ బాలికకు సాయంగా కొంతమంది రూ.50, రూ.100 ఇచ్చినట్లు పోలీసులు చెబుతున్నారు. 'ఆ స్థితిలో ఉన్న పాపకు డబ్బులు ఎంతవరకు అవసరం? ఆమెకు ఇవ్వాల్సిన తక్షణ సాయం

ఆ పాప దీనంగా ఇంటి ముందుకు వచ్చి సహాయం అర్థించినప్పుడు- చాలామంది ఇళ్లల్లో సీరియల్‌లోని చిన్నారి కష్టాలకు కన్నీళ్లు పెట్టుకుంటూ ఉండి ఉంటారు. ఆ పాపను రోడ్డు మీద చూస్తూ వెళ్లిపోయిన అనేకమంది మీడియాలో చూసిన ఇతరత్రా అన్యాయాలపై 'అయ్యో .. దారుణం' అని తల్లడిల్లిపోయి ఉంటారు. వర్చ్యువల్‌గా ఇంతింత కరుణ కురిపిస్తున్న జనం ... నిజంగానే అలాంటి ఘోరం కళ్లముందు జరిగినప్పుడు, జరుగుతున్నప్పుడు ఎందుకు స్పందించలేదు? ఎందుకు 'అయ్యో' అని అడ్డు పడలేదు? లైంగిక దాడికి గురై రక్తమోడుతూ ఉజ్జయిని వీధుల్లో ఇల్లిల్లూ తిరిగినా - బాధిత బాలికకు ఆదరణ దొరకని స్థితిని మనం ఎలా అర్థం చేసుకోవాలి?

ఏంటి?' అనే స్పృహ చూసిన వారిలో లేకపోయింది.

ఇలా మానవీయ స్పందన లేని సంఘటన ఇదొక్కటే కాదు. ఈ ఏడాదే మే నెలలో దేశ రాజధాని ఢిల్లీలో 16 ఏళ్ల బాలికపై అత్యంత పాశవికంగా కత్తితో దాడి చేశాడు ఓ దుర్మార్గుడు. పదే పదే ఆమె శరీరంపై కత్తి పోట్లు పొడిచాడు. ఇంతటి పాశవిక దాడి జరుగుతున్నప్పుడు ఆ పక్కనుంచే కొంతమంది అటూ ఇటూ నడుచుకుంటూ వెళ్లారు. ఆ దారుణాన్ని ఆపటానికి ప్రయత్నించలేదు. కనీసం గట్టిగా అరవలేదు. సిసిటివి కెమెరాలో ఈ దృశ్యాలు చూసిన వారంతా కనీస స్పందన లేని అక్కడి జనాన్ని చూసి నివ్వెరపోయారు.

ఈనెల 15వ తారీఖున ఉత్తరప్రదేశ్‌లో 11వ తరగతి చదువుతున్న బాలికను ఇద్దరు యువకులు వెంటాడి వేధించారు. మోటారు బైక్‌పై వచ్చి స్కూలు నుంచి ఇంటికి సైకిల్‌పై వెళ్తున్న ఆమె చున్నీని పట్టుకుని గట్టిగా లాగారు. ఆ పాప అదుపుతప్పి వెనుక నుంచి వచ్చిన మరో మోటారు సైకిలు కింద పడి మృతి చెందింది. అది స్కూలు విడిచిన సమయం. ఆ రహదారంతా జనసందోహంగా ఉంది. అయినా ఆ యువకులను నిలువరించే సాహసం ఎవ్వరూ చేయలేదు.

.... ఇలా బస్సుల్లో, రైళ్లల్లో, నడిరోడ్డు మీద మహిళలు, పిల్లలపై ఎన్నో దారుణాలు కళ్ల ముందే జరుగుతున్నాయి. వేరే కులం వాడ్ని పెళ్లి చేసుకుందని, కూతురు ముందే, జనం మధ్యే ఆమె భర్తను నరికేసిన ఘటనలు జరుగుతున్నాయి. కళ్ల ముందు జరిగే నేరాన్ని ఆపేందుకు, నేరస్తులను నిలువరించేందుకు ఎవరూ కనీస ప్రయత్నం చేయటం లేదు. 'ఈ తరహా ఘటనలు జరిగినప్పుడు సామాజిక స్పృహ లేనివారు, తమకేం అవుతుందేమోనని భయపడేవారు కనీస స్పందన లేకుండా ఉంటార'ని మానసిక విశ్లేషకులు చెబుతున్నారు.

దాడికి గురైన బాధితుల పట్ల కొండంత సానుభూతి చూపించక్కర్లేదు. కొవ్వొత్తుల ర్యాలీలు చేయక్కర్లేదు. కళ్లముందు దాడి జరుగుతున్నప్పుడు, ప్రమాదంలో ఒకరు చిక్కుకొని ఉన్నప్పుడు – ఆపటానికి ఒక్క ప్రయత్నం చేస్తే చాలు. ఇటీవల కేరళలో జరిగిన ఓ సంఘటన గురించి ఇప్పుడు తప్పక చెప్పుకోవాలి. తన ఇంటి ముందు నిర్మానుష్య ప్రాంతం నుంచి వస్తున్న ఓ బాలిక ఏడుపు విన్న ఆ ఇంటి యజమాని, క్షణం ఆలస్యం చేయకుండా అక్కడికి వెళ్లాడు. ఆ అలికిడికి అప్పుడే బాలికపై దాడికి తెగబడుతున్న ఇద్దరు యువకులు అక్కడి నుంచి పారిపోయారు. అతడు వారిని గుర్తించి, పోలీసులకు సమాచారం ఇచ్చాడు. ఆ బాలికకు ఆసరాగా నిలిచాడు. ఇటువంటి స్పృహ, సత్వర స్పందన ప్రతి ఒక్కరిలోనూ ఉండాలి. నేరం జరిగాక బాధపడేకంటే కళ్ల ముందు నేరం జరుగుతుంటే ఆపే కనీస ప్రయత్నం చేయాలి. ఒక్కరు ఒక్క అడుగు ముందుకు వేస్తే మరికొందరు వెంట నడుస్తారు. బాధితులకు అండగా నిలుస్తారు. అలాంటి మానవీయ స్పందనను మనమెప్పుడూ కోల్పోరాదు.

ఒక్కోసారి పెద్ద కేక గొప్ప రక్షణ సాధనం అవుతుంది.
ఒక్కోసారి చిన్న ఓదార్పు పెద్ద భరోసా అవుతుంది.
చోద్యం చూడడం మానేద్దాం. అవసరమైప్పుడు, అవకాశం ఉన్నంత మేర స్పందిద్దాం.

గర్భవతిగా షూటింగ్‌లో ఇబ్బంది పడ్డా : పూర్ణ

గర్భవతిగా ఉన్న సమయంలో దసరా సినిమా కోసం వర్షంలో రెండు రోజులు షూటింగ్‌లో పాల్గొనటంతో తాను ఎంతో ఇబ్బంది పడ్డానని నటి పూర్ణ (షమ్నా కాసిమ్) అన్నారు. ఇటీవల ఆమె మగబిడ్డకు జన్మనిచ్చారు. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడుతూ, 'దసరా సినిమాలో చాలా సన్నివేశాలు రాత్రివేళల్లోనే షూటింగ్ జరిగాయి. రెండు రాత్రులు వర్షంలోనే ఉండాల్సి వచ్చింది. ఆ సమయంలో రాత్రి చాలా చలిగా ఉండటంతో చాలా ఇబ్బంది పడ్డాను. చాలా చల్లగా ఉన్న నీళ్ల తీసుకోవడం మరింత సమస్యలు తెచ్చిపెట్టింది. ఆ సన్నివేశాల్లో నటించడం చాలా కష్టమైంది. అంత కష్టపడ్డా సినిమాలో నేను నటించిన కొన్ని సన్నివేశాలు తొలగించారు' అని పేర్కొంది. 'మరో సన్నివేశం కోసం రాత్రిపూట నిర్మానుష్యమైన రోడ్డులో పరుగెత్తాల్సి వచ్చింది. అప్పుడు వీధి కుక్కల అరుపులు విని భయపడ్డాను. అదృష్టవశాత్తూ అవి నన్ను కరువలేదు. ఆ సన్నివేశంలో కాళ్లకు చెప్పులు కూడా లేవు. చిత్రమేకర్స్ అన్ని విధాలుగా సహకరించారు. వారి సాయంతోనే గర్భవతిగా ఉన్న నేను సురక్షితంగా సినిమా పూర్తి చేశా'నని పూర్ణ వివరించారు.

ఎన్నో కష్టాలు ఎదుర్కొన్నాను

'చిన్నప్పటి నుంచే సినిమాల్లోకి రావాలని కలలు కన్నా. అందరి కష్టాలలాగే నావి కూడా. ఈ ప్రయాణంలో ఎన్నో ఎత్తుపల్లాలు చూశా. నటిగా ఎంపిక చేయడం, కారణం లేకుండా తిరస్కరించడం ఇలా ఎన్నో అవమానాలు ఎదురయ్యాయి. ఆడిషన్స్ కోసం క్యూ లైన్స్‌లో నిలబడటం, ఆఫర్స్ కోసం ఫోన్లు చేయడం.. ఇలాంటి ఎన్నో అనుభవాలు చూశా. ధైర్యం, నమ్మకంతో ప్రతి సమస్యను ఎదుర్కొన్నాను. కఠోర శ్రమతో లక్ష్యాన్ని సాధించాను. ఈ ప్రయాణంలో ప్రతీది ఒక అందమైన పాఠాన్ని నేర్పించింది. కుటుంబం తోడుగా ఉండటంతోనే ఈ స్థాయికి రాగలిగాను' అంటున్నారు రకుల్ ప్రీత్ సింగ్. బాలీవుడ్ నటి భూమీ ఫడ్నేకర్‌తో ఆమె 'థ్యాంక్యూ ఫర్ కమింగ్' చిత్రంలో నటిస్తున్నారు. తాజాగా భూమీ తన సినీ కెరీర్ గురించి సోషల్ మీడియాలో పోస్టు చేసి రకుల్‌ని ట్యాగ్ చేశారు. దీంతో రకుల్ తన సినీ ప్రయాణాన్ని సోషల్ మీడియాలో షేర్ చేశారు.

నీదొక అద్భుత ప్రయాణం

'జవాన్' సినిమాతో ఈ ఏడాది సూపర్ సక్సెస్ అందుకున్నారు దర్శకుడు అట్లీ. ఈ విజయంపై ఆయన సతీమణి ప్రియ ఆనందం వ్యక్తం చేశారు. 'రాజా రాణి' నుంచి 'జవాన్' వరకూ ఆయన కెరీర్‌ను తెలియజేస్తూ తాజాగా ఆమె ఓ పోస్ట్ పెట్టారు. '2013 నుంచి 2023 'రాజా రాణీ' టు 'జవాన్'. అట్లీ.. నేను నిన్ను ఒక ఫ్రెండ్, ప్రియుడు, భర్త, ఇక ఇప్పుడు ఒక తండ్రిగా చూస్తున్నా. సినీ పరిశ్రమలో నీదొక అద్భుతమైన ప్రయాణం. నీలా వృత్తిపట్ల అంకితభావం, కష్టపడి పనిచేసే వ్యక్తిని నేను ఇంతవరకూ చూడలేదు. హార్డ్‌వర్క్, పనిపట్ల గౌరవంతోనే నువ్వు ఈ స్థాయికి రాగలిగావు. ఈ ప్రయాణంలో భాగమై నీతో కలిసి నడుస్తున్నందుకు ఎంతో గర్వపడుతున్నా. లవ్ యూ సో మచ్. నువ్వు ఎప్పుడూ సంతోషంగా ఉండాలని కోరుకుంటున్నా' అని ఆమె పోస్ట్ పెట్టారు.

'గణపథ్' తెలుగు టీజర్

టైగర్ ష్రాఫ్, కృతి సనన్, అమితాబ్ బచ్చన్ ప్రధాన పాత్రలుగా తెరకెక్కిన 'గణపథ్' చిత్రం నుంచి తాజాగా టీజర్ విడుదలైంది. తెలుగు టీజర్‌ని చిరంజీవి విడుదలచేశారు. అక్టోబర్ 20న ఈ సినిమా విడుదల కానుంది. తెలుగుతో పాటు, హిందీ, తమిళం, కన్నడ, మలయాళ భాషల్లో ఈ సినిమా రిలీజ్ కానుంది.

హన్సిక కొత్త చిత్రం పాట విడుదల

హన్సిక నటిస్తున్న తాజా చిత్రం 'మై నేమ్ ఈజ్ శృతి'. లేడీ ఓరియెంటెడ్ చిత్రంగా వస్తున్న ఈ సినిమాని శ్రీనివాస్ ఓంకార్ తెరకెక్కిస్తున్నారు. వైష్ణవి ఆర్ట్స్ పతాకంపై బురుగు రమ్య ప్రభాకర్ నిర్మిస్తున్నారు. నిర్మాణానంతర పనులను జరుపుకుంటోన్న ఈ చిత్రం త్వరలోనే విడుదల కానుంది. తాజాగా ఈ చిత్రం నుంచి 'పోరాటం పోరాటం..' అనే లిరికల్ వీడియోను చిత్రబృందం విడుదల చేసింది. కృష్ణకాంత్ రచించిన ఈ పాటకు మార్క్ కె రోబిన్ సంగీతం అందించారు. రాహుల్ సిప్లిగంజ్, హారిక నారాయణన్, సత్య యామిని ఆలపించారు.

6న ది ఎక్సార్సిస్ట్ : బిలీవర్ విడుదల



డేవిడ్ గోర్డాన్ గ్రీన్ దర్శకత్వం వహించిన అమెరికన్ చిత్రం 'ది ఎక్సార్సిస్ట్: బిలీవర్' అక్టోబర్ 6న విడుదల కానుందని సినిమా ప్రతినిధులు ప్రకటించారు. విలియం పీటర్ రాసిన ది సమె నేమ్–నవల ఆధారంగా బ్లాటీ, ది ఎక్సార్సిస్ట్ (1973) చిత్రం వచ్చిందని పేర్కొన్నారు. తాజాగా ది ఎక్సార్సిస్ట్ : బిలీవర్ – అక్టోబర్ 6న ఇంగ్లీష్, తమిళం, తెలుగు, హిందీ భాషల్లో విడుదల కాబోతుందని వివరించారు.

వరుణ్ తేజ్ కొత్త చిత్రానికి భారీ ఆఫర్

వరుణ్ తేజ్ నటిస్తోన్న తెలుగు–హిందీ ద్విభాషా చిత్రం 'ఆపరేషన్ వాలెంటైన్' సినిమా నాన్- థియేట్రికల్ హక్కులైన శాటిలైట్, డిజిటల్/స్ట్రీమింగ్, ఆడియో అన్ని భాషలకు సంబంధిం చిన ఇతర హక్కులతో సహా రూ. 50 కోట్లకి పైగా అమ్ముడైనట్లు తాజాగా చిత్రబృందం ప్రకటించింది. ప్రస్తుతం ఈ సినిమా పోస్ట్ ప్రొడక్షన్ దశలో ఉంది. ఈ చిత్రంలో వరుణ్ తేజ్ బ్రేవ్ ఎయిర్ ఫోర్స్ పైలట్‌గా నటిస్తున్నారు. రాడార్ ఆఫీసర్ పాత్రను పోషించిన హిందీ నటుడు మానుషి చిల్లర్ ఈ చిత్రంతో తెలుగు అరంగేట్రం చేస్తున్నారు. సోనీ పిక్చర్స్ ఇంటర్నేషనల్ ప్రొడక్షన్స్ నిర్మిస్తున్న ఈ చిత్రం హిందీ, తెలుగు భాషలలో ఏకకాలంలో చిత్రీకరిస్తున్నారు.

50మీటర్ల ఎయిర్ రైఫిల్-3లో

భారత షూటర్లు ప్రపంచ రికార్డు

- 10మీ ఎయిర్ పిస్టల్, 50మీ. ఎయిర్ రైఫిల్‌లో స్వర్ణాలు
- ఒక్కో రజత, కాంస్యాలు కూడా..
- టెన్నిస్ డబుల్స్‌లో రజతం

హాంగ్జౌ: ఆసియా క్రీడల్లో భారత షూటర్లు దుమ్మురేపుతున్నారు. శుక్రవారం మహిళల వ్యక్తిగత 10మీటర్ల ఎయిర్ పిస్టల్, పురుషుల 50మీటర్ల ఎయిర్ రైఫిల్ విభాగాల్లో భారత్‌కు రెండు స్వర్ణ పతకాలు దక్కాయి. వ్యక్తిగత 10మీ. ఎయిర్ పిస్టల్‌లో పాలక్ 232.6 పాయింట్లతో స్వర్ణ పతకాన్ని సాధించగా.. ఇషా సింగ్ 229.2 స్కోరుతో రెండో స్థానంలో నిలిచి రజతానికే పరిమితమైంది.

50మీ. ఎయిర్ రైఫిల్-3లో ప్రపంచ రికార్డు..

పురుషుల 50మీటర్ల ఎయిర్ రైఫిల్–3 విభాగంలో భారత షూటర్లు ప్రపంచ రికార్డు నమోదు చేశారు. శుక్రవారం జరిగిన ఫైనల్లో ఐశ్వరీ ప్రతాప్‌సింగ్ థోమర్, స్వప్నిల్ కుశాలే, అఖిల్ షోరెన్‌లతో కూడిన భారతజట్టు అగ్రస్థానంలో నిలిచి స్వర్ణ పతకాన్ని సాధించింది. అలాగే 1796 పాయింట్లతో ప్రపంచ రికార్డును బద్దలుకొట్టింది.

ప్రతాప్‌సింగ్, స్వప్నిల్, అఖిల్ షోరెన్ రికార్డు స్వర్ణం



షాట్‌పుట్‌లో కిరణ్ బలియాన్‌కు కాంస్యం

ఇప్పటి ఈ రికార్డు ఇప్పటివరకు అమెరికా పేరిట ఉంది. 2022లో జరిగిన క్యాట్ చాంపియన్‌షిప్ పోటీల్లో అమెరికా 1761 పాయింట్లు ఈ రికార్డును నెలకొల్పింది. ఇక 1763 పాయింట్లతో దక్షిణ కొరియా రెండు జట్లు రజత, కాంస్య పతకాలను సొంతం చేసుకున్నాయి.

టెన్నిస్‌లో పురుషుల డబుల్స్‌లో భారత్‌కు రజత పతకం దక్కింది. ఫైనల్లో సాకేత్ మైనేని, రామ్‌కుమార్ రామనాథన్ ఓటమిపాలయ్యారు. రామ్‌కుమార్‌కు ఆసియా క్రీడల్లో ఇదే తొలి పతకం కాగా.. సాకేత్‌కి ఇది మూడోది కావడం విశేషం.

అలాగే మహిళల షాట్‌పుట్‌లో కిరణ్ బలియాన్ కాంస్యం సాధించింది. దీంతో భారత్ పతకాల పట్టికలో భారత్ 8 స్వర్ణాలు, 12 రజిత, 13 కాంస్య పతకాలతో సహా మొత్తం 33 పతకాలతో 4వ స్థానానికి ఎగబాకింది.

10మీ. ఎయిర్ పిస్టల్ టీమ్ విభాగంలో భారత జట్టు మరో కాంస్య పతకాన్ని సాధించింది. ఈశా సింగ్, పాలక్, దివ్యా సుబ్బారాజ్ తో కూడిన జట్టు మొత్తం 1731 పాయింట్లతో మూడోస్థానంలో నిలిచింది. ఈ విభాగంలో 1736 పాయింట్లతో చైనా బంగారు, 1723పాయింట్లతో చైనీ తైపీ రజతం కైవసం చేసుకున్నాయి.

మహిళల హాకీ జట్టు గ్రూప్–ఎ లీగ్ దశలో మరో మ్యాచ్‌లో ఘన విజయం సాధించింది. శుక్రవారం జరిగిన లీగ్ మ్యాచ్‌లో భారత మహిళల హాకీ జట్టు 6–0తో మలేషియాను చిత్తుచేసింది. తొలి క్వార్టర్ ముగిసే సరికే భారత్ 4–0గోల్స్‌తో ఆధిక్యతలో నిలిచింది. 1న కొరియాతో, 3న హాంకాంగ్‌తో తలపడనుంది.

స్క్వాష్ పురుషుల విభాగంలో భారతజట్టు సెమీస్‌కు చేరింది. శుక్రవారం జరిగిన క్వార్టర్ ఫైనల్లో భారత్ 2–0తో మలేషియాను చిత్తుచేసింది. టేబుల్ టెన్నిస్ పురుషుల విభాగం సింగిల్స్‌లో భారత్ పోరాటం ముగిసింది. ప్రి క్వార్టర్స్‌లో శరత్ కమల్, జి. సాథియాన్ ఓటమిపాలయ్యారు. సాథియాన్ 3–11, 3–11, 6–11, 3–11తో 2వ ర్యాంకర్ వాంగ్(చైనా) చేతిలో ఓడాడు.

బ్యాడ్మింటన్‌లో నిరాశే..

భారత మహిళల బ్యాడ్మింటన్ జట్టు నిరాశపరిచింది. పివి సింధు సారథ్యంలోని మహిళల జట్టు పేలవ ప్రదర్శన కనబరిచింది. క్వార్టర్ ఫైనల్లో థాయిలాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో భారత మహిళల జట్టు 0–3 తేడాతో ఓటమి పాలైంది. థాయ్ జట్టులో మాజీ ప్రపంచ చాంపియన్ రచనోక్ ఇంటనన్, 12వ ర్యాంకర్ ప్లేయర్ పోర్న్‌పావి చోచువాంగ్, 17వ ర్యాంకర్ సుపనిదా కటేతాంగ్‌లు ఉన్నారు. పివి సింధు.. 21–14, 15–21, 14–21 స్కోరుతో చోచువాంగ్ చేతిలో, త్రీసా జోలీ, గాయత్రి గోపిచంద్ జోడీ 19–21, 5–21 స్కోరుతో మహిళల డబుల్స్ ఈవెంట్‌లో పరాజయం పాలయ్యారు. ఇక అస్మితా చాలిహ 9–21, 16–21 స్కోరుతో బుసానన్ ఒంగ్బామ్‌రుంగ్‌పాన్ చేతిలో ఓడింది.

చైనాకు 100 స్వర్ణాలు

ఆసియా క్రీడల్లో ఎప్పటిలాగే చైనా తన హవాను కొనసాగిస్తోంది. 19వ ఆసియా క్రీడలకు ఆతిథ్యమిస్తోన్న చైనా తొలిరోజు నుంచే పతకాల వేటను ప్రారంభించింది. ఆటలు ప్రారంభమై నేటికి ఆరు రోజులు కాగా.. ఇప్పటికే 100 స్వర్ణాలతో మిగతా దేశాలకు అందనంత ఎత్తులో నిలిచింది. 6వ రోజు ఆటలు ముగిసే సరికి చైనా 105స్వర్ణ, 63రజత, 32కాంస్యాలతో సహా మొత్తం 200 పతకాలను సాధించిది. ఇక 2వ స్థానంలో ఉన్న జపాన్ 27స్వర్ణ, 35రజత, 37కాంస్యాలతో చైనాకంటే వెనుకబడి ఉంది.

పతకాల పట్టిక

వ.స.	దేశం	స్వ	ర	కా	మొ
1.	చైనా	105	63	32	200
2.	జపాన్	27	35	37	99
3.	కొరియా	26	28	48	102
4.	ఇండియా	8	12	13	33
5.	థాయ్‌లాండ్	8	3	9	20
6.	ఉజ్బెకిస్తాన్	7	10	15	32
7.	హాంకాంగ్	5	13	18	36
8.	చైనీస్ తైపీ	5	6	9	20
9.	ఇరాన్	3	10	10	23
10.	ద.కొరియా	3	6	4	13

స్వ:స్వర్ణాలు; ర:రజితం; కా:కాంస్యం మొ:మొత్తం

తొలి వార్మప్ మ్యాచ్‌లో పాకిస్తాన్ ఓటమి

ఐదు వికెట్ల తేడాతో న్యూజిలాండ్ గెలుపు

హైదరాబాద్: ఉప్పల్ స్టేడియంలో న్యూజిలాండ్‌తో జరిగిన తొలి వార్మప్ మ్యాచ్‌లో పాకిస్తాన్ జట్టు పరాజయం పాలైంది. పాకిస్తాన్ నిర్దేశించిన 346పరుగుల లక్ష్యాన్ని న్యూజిలాండ్ జట్టు 43.4ఓవర్లలో 5వికెట్లు కోల్పోయి ఛేదించింది. అంతకుముందు మహ్మద్ రిజ్వాన్ వికెట్ కీపర్ రిజ్వాన్(103), కెప్టెన్ బాబర్(80), షాద్ షకీల్(75) రాణించడంతో పాక్ జట్టు నిర్ణీత 50 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 345 పరుగుల భారీస్కోర్ చేసింది. ఛేదనలో న్యూజిలాండ్ ఓపెనర్ రవీంద్ర(97), విలియమ్సన్(54), మిఛెల్(59), ఛాప్మన్(65నాటౌట్), నీషమ్(33నాటౌట్) బ్యాటింగ్‌లో రాణించారు. ఓసామాకు రెండు, హసన్, అఫ్రా, మహ్మద్ వాసీం జూనియర్‌కు ఒక్కో వికెట్ దక్కాయి.

నేటి వార్మప్ మ్యాచ్‌లు
భారత్ × ఇంగ్లండ్ (గౌహతి)
ఆస్ట్రేలియా × నెదర్లాండ్స్ (తిరువనంతపురం)
మ.2.00గం॥ల నుంచి

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68